भारत सरकार
GOVERNMENT OF INDIA
राष्ट्रीय पुस्तकालय, कलकत्ता।
NATIONAL LIBRARY, CALCUTTA.

Te

वर्ग संख्या
Class No. 894.8132
पुस्तक संख्या
Book No. Bu 949
रा० पु०/ N. L. 38.

MGIPC—S4—59 LNL/64—1-11-65—100,000.

శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము

ఇది

పామర్తి బుచ్చిరాజుగారిచేత

రచియింపఁబడి

కే. యల్. యన్ సోమయాజులుగారిచేఁ

బ్రచురింపఁబడియె.

రెండవ కూర్పు 2000 ప్రతులు.

రాజమహేంద్రవరము

నిడమర్తి వెంకటకృష్ణమూర్తి అండ్ బ్రదరువారిచే

శ్రీకృష్ణా ముద్రాక్షరశాలలో

ముద్రింపబడియె.

1923.

రిజిష్టర్డు కాపీరైటు] THE ANDHRA BOOK HOUSE [[illegible] గాక 1 రూపాయి.

Sultan Bazar Hyderabad (A.P.)

NATIONAL LIBRARY
NO. 4516
DATE 13.11.61
CALCUTTA

ఈనాటకమున వచ్చు పాత్రముల పేర్లు.

పురుషులు.

జయంతుఁడు—పాంచాలనాథుఁడు; కథానాయకుఁడు.

సుబుద్ధి—పాంచాలనాథుని మంత్రి.

విక్రమసింహుఁడు—సింధుప్రభుఁడు.

ధనపాలుఁడు—శ్రీనగరపుర వైశ్యుఁడు.

ఇరువ్వురు రాకొమరులు—కాశ్మీర రాట్పుత్రులు.

సుధర్ముఁడు—నేపాళ భూపాలుని ప్రెగ్గడ

సుబ్బావధాని } పాంచాలపుర
వెంకావధాని } బాడబులు

జోగి—జయంతజగన్మోహినీల పాణిగ్రహణ సంధానకర్త

బల్లిగాఁడు— జగన్మోహినిని చిక్కులు పెట్టిన దోరుఁడు

స్వామిగాఁడు—ధనపాలుని సేవకుఁడు.

స్త్రీలు.

జగన్మోహిని—సింధురాజు కొమరిత; కథానాయకి.

చిత్రరేఖ } పాంచాలపుర యువతులు.
మంజువాణి } జగన్మోహిని చెలికత్తియలు.

గుణవతి—నేపాళపాలకుని పట్టి.

ఇంకను సందర్భానుసారముగ నిరువ్వురు ముప్ప్వురు పురుషులు సేవకులు వత్తురు. అయిన నీనాటకమాడ పన్నిద్దరు చాలుదురు.

శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము.

నాంది—ప్రస్తావన.

శ్రీ సౌందర్యముగాంచి నిన్నుసురలా♦సింపజ్జగన్మోహన
స్త్రీసత్స్వరూపముదాల్చి వారిపటం♦జిక్కించి శిక్షించివే
గాసింబడెడి నేమనోహరునియి♦క్కట్లం దొలంగించి బల్
వాసింగాంచిన నేన్భజింతునుసదా♦భావంబులో నెన్నదన్.

[నాంద్యానంతరమున సూత్రధారుఁడంజలి ఘటించి]

ఉ॥ చిన్నతనంబునందుఁదమ♦చిన్నికుమారులొనర్చుదోషముల్
మన్నన జేసివారిఁగను♦మంచితనంబునఁ బ్రోచునట్టియో
సన్నుతులార! నేఁడు మము♦సైతముసత్కృపఁ బ్రోవుఁడంచునే
విన్నపమాచరించితివి♦వేకులుమీరలు తెల్పనేటికన్॥

కాలహరణమునకు సభాసదులోర్వఁజాలనటు లుండిరి. జాలమేల? కార్యానువర్తనమునకు విదుషియగు నాప్రేయసి నిటు రప్పించెద. నృత్యగాన కళానిధీ! నటీ! నీవొక్కసారిటు లేతెంతువా?

నటి:—[లోపల] ప్రియా! ఇదె వచ్చుచుంటి [ప్రవేశించి] ఆర్యపుత్రా! (అని చెక్కిటఁ జెయిచేర్చి నివ్వెరపాటునఁ గొంతసేపాగి) ఇద యేమి?

సూత్ర:—ఏమట్లనెదవు?

కమాసురాగము—రూపకతాళము.

నటి:—చాలుచాలు నాథ నన్ను♦సభకుఁ బిలువన్యాయమే

సూత్ర:—ఆహా! ఇది యానీదీర్ఘాలోచన ?

చాలుచాలు మనమున నే♦నెంచియ మొందగ వలదుంచుము

నటి:—బళి! బళి!

మేలమాడుటకు నన్బిలచి♦మిన్నకుండు మనెదవేల

సూత్ర:—మేలమాడుటకనుగాదు♦మెలతనిన్నిటకుఁబిలచుటల్

నటి:—ఏల నన్నిటకుఁ బిలచితివ స్సైన

సూత్ర:—తాళితాను దెల్పెదనో చాన

నటి:—చాలమేలు తెల్పుఁడు వేగమె

సూత్ర—బాలబేల తెల్పెద నిదిగో

(అని మందస్మితమున నూరకుండును.)

నటి:—(భర్తృ మొగముఁ బరికించి) బాగుబాగు నగుచుంటి

వా నాకెఱుఁగింపక

మేలుమేలు తెలసెఁదొలుత నెనాకు♦మేలమాడుటకుఁబిలచితివని

(అని ముఖవికాసము తొలఁగిఁ బోవును.)

సూత్ర:—వెళి! త్వరపడకుము. (అని చెంగనొడిసి పట్టును.)

నటి:—ఊఁ చాలును నీసరసము నన్ను విడువుఁడు.

(అని దండను విదల్చుకొనఁబోవును.)

సూత్ర:—ప్రియసఖి! ఇంత తొందరపాటేల?

మేలినాటకము నాడఁదలఁచి♦మెలతనిన్నిటకుఁ బిలచితి

నటి:—(చిరునగవున) ఈవాక్యము తొలుతనే వచింపరాదా?

సూత్ర:—ప్రమదామణీ! మీయాఁడువారి యోర్పెంతయో

చూతమని యత్నొనరించితి.

నటి:—అవునవును ప్రత్యక్షప్రమాణమై కనఁబడు మీపురుషులతాళిని యెదుటమా స్త్రీజాతికిమ నెఱుంగనెంచితిరి కాఁబోలు?

సూత్ర:—నటీ! నీవింతకు నెఱజాణవు గదా? నీవచించిన తెఱంగున నీసభ్యులోర్పువహింపమియే నీసహాయమపేక్షించితి.

నటి:—ఓర్పుగల్గిన మగవారికి మా మగనాలి తోడేల?

సూత్ర—మాటలకేమిలే కర్తవ్యమాలోచింపుము.

నటి:—కర్తవ్యమేమి?

సూత్ర:—అప్పుడే మఱచితివా? కాదు కాదు. నాచే మఱల చెప్పింపఁదలఁచితివి కాఁబోలు. అయినఁ దప్పేమి మఱల తెల్పెద వీనులొగ్గి వినుము. నేఁడీరి మనంబు లానందాంబుధి నోలలాడ లలిత మృదుమధురవచోదాయకంబగు నాటకమేదేనిఁ బ్రదర్శింపవలయు. అట్టి సంతోషాకరంబగు నవీన నాటకము స్ఫురణకుఁ దెచ్చుటయే కర్తవ్యము.

నటి:—నాథా! నీపలుకు లాశ్చర్యజనకములగుచు నుండె.

జంజూటిరాగము—రూపకతాళము.

వేరె నాటకములకై యహా ♦ వెదకుచుంటివా
అరయుము నీకెగోచర ♦ మహాను ప్రియసఖా 1
పచ్చపట్టుపరఁగఁ గ్రొక్క- ♦ పచ్చికయనెడి
పచ్చచీర గట్టికనుల ♦ పండువుగాఁగన్ 2
భ్రమరాళియనెడి నీలకురుల ♦ భారముతోడన్
గమలంబులనెడి కన్నులతోఁ ♦ గనకనాసతోన్ 3
శుకపికశారిక రవముల ♦ సొంపుపల్కులతో

వికసితసుమతావి మేను ♦ బ్రిదులు తావితో 4

పలువన్నెలతోఁ జిన్నెలతో ♦ బాలప్రాయముతోఁ

బొలుపారు జయంతురామఁ ♦ జోలుసొంపుతో 5

జగాననున్న జారచోరులఁ ♦ జాలవేచుచున్

జగన్మోహిని నా భువి విలసిల ♦ సమ్మోదమ్మునన్ 6

సూత్ర:—వహ్వా! తరుణీ! బాగుగ జ్ఞప్తితెచ్చితివి. నీకుశాగ్రబుద్ధి నెంతయు మెచ్చవచ్చుఁగదా?

నటి:—ఆర్యా! నేనేమి తలఁపునకుఁ దెచ్చితి.

సూత్ర:—జగాన నున్న జారచోరులఁ♦జాలవేచుచున్

జగన్మోహిని నా భువి విలసిల♦సమ్మోదమ్మునన్

అని నుడివితివే దానినే మనమీ రేయి ప్రదర్శింతము.

నటి:—ఏమీ జగన్మోహినీ నాటకము నాఁబడు నొకటి రచియింపఁబడెనా? నాథా! ఆకవి నామధేయ మేమి?

సూత్ర:—కాంతామణీ! ఈకవియొక్క యాంత్రికతేఱిన పండితుండు కాఁడిదియే ప్రథమప్రయత్నము. అయినఁ దెల్పెదనాలింపుము.

సీ॥ గంగాధరుని కటా ♦ క్షములుపై బ్రసరింప
గిరిపుత్రిదయయును ♦ బరఁగు కతన
రెచ్చుఖలుల పాలి ♦ రిపుఁడు హరికృపనొం
ప్పకుసిరియొసఁగెడి ♦ లక్ష్మికరుణ
బ్రహ్మప్రసాదము ♦ ప్రాప్తిచేమరియు బ్ర
హ్మసతిజనని బర ♦ మ సుచరిత్రి
యాదిమాంబకును శౌ ♦ ర్య యుతుఁడౌనాగనా
ఖ్యునకునుద్భవ ♦ మొందినట్టి

ఆ॥ వె॥ కూర్మిబిడ్డ జనకు ♦ గోత్రోద్భవుఁడు మఱి
తుచ్ఛులయెడనుదన ♦ యిచ్ఛనింత
కొదువలేకయుంచి ♦ గుణులనొనర్చువాఁ
డు గురులఁగనిమ్రొక్కె ♦ డి గుణగణుఁడు
కుతుకమానసమున ♦ సతతమాశ్రితులఁగా
చు గంగిరెడ్డి ♦ వంశవిధుఁడు

నటి:——మనోహరా ! గంగిరెడ్డి బ్రహ్మయాఖ్యుఁడా?

సూత్ర:——అవు నాతఁడే యాతని నెఱుఁగనివారెవ్వరు
మహిఁదనువుతోఁజఁగిన ♦ మానధనుండుకీ
ర్తినరుఁడనఘుఁడు

నటి:——కట్టా ! అది యెప్పుడు.

సూత్ర:——హూణశకము 1909 వ సంవత్సరము మేయి నెల ఒకటవతేదీకి సమమైన సౌమ్యసంవత్సర వైశాఖ శుద్ధ ఏకాదశీ స్థిరవారమున

మర ♦ ల వసుధ జల
బుద్బుదజననములు ♦ పొందకుంటకునుల
చ్చితముగనికె ఘనునకుఁ ♦ జిన్నయునకు
రామునకుఁ గృతినిడి ♦ సావిత్రి బుచ్చిరా
జు రచియించె రమణి ♦ సురుచిరముగ

నటి:——ఏమి? ఆతని దౌహిత్రుఁడా యీకృతికర్త?

సూత్ర:——ఔను.

ఉ॥ తాతను నెమ్మనంబున స♦తంబునుదాస్మరియించుచుంటకున్
నీతిఁదొలంగి సజ్జనుల♦నిందకుఁ జోటునొసంగకుంటకున్

ప్రాఁతలనేర్పఱచి * వ॥సు॥ రాయని శిష్యుఁడు బుచ్చిరాజె యీ
నీతులుగల్గు పాత్రమవి • నీతులు నీతులు నేర్పవ్రాసెఁజూ॥

నటి:——పాపము పుట్టిననాఁటనుండి పోషించి పెద్దఁజేసి విద్యాబుద్ధులు చెప్పిన మాతామహులు కీర్తిశేషు లగుటచేత నరవేర్చ నెంచెఁగాఁబోలు సిబుమతేఁడు.

సూత్ర:——అట్లనే ప్రాఁచు మంత్రి శేఖరుఁడగు సుబుద్ధియు డెందనను సంరక్షించి గద్దె పడినందునకు జయంతిమహారాజెట్టి గౌరవము గనంబరచుచున్నవాఁడో వినుము,

తే॥ గీ॥ ఎన్నుచున్నను మోందము • సున్నగారు
కందుమాగ నోలుచవ • యున్న దే?
నెన్నఁడరిగెను యేరికన్నె

అది యెటు చేకురునందువేమో యేదియైనట్లు సెలవిగాక చింతిలనే నాకు నాటకము రౌక లేఁ దలఁపు నిమామాది మొదలార్చవాఁ అట్లనే
నిన్న గోలి
నలచినలసంచు చెలి యుండు • నలఁ యుఁగాక

నటి:——అట్టి చెలి తేకు కాప్రఁ నరాజుం కల్పనఁ వెఁ నంతయే కాఁబోలు!

సూత్ర:——అయ్యో మఱచితి విచారమేల! నేఁడు పేరోలగంబున రత్నసువర్ణఖచిత సింహాసనంబున జనానందంబుగఁ గొలువుతీరి యుండును. ప్రసంగవశమున నటులఁ బోవుచున్న కాలము మఱచితి. నీవిఁక లోనికరుగుము నేనేగెద.

నటి:——చిత్తము. (ఇరువురు చెఱియొకవైపుఁ గరుఁగుదురు)

ఇది ప్రస్తావన.

---

* వ॥ సు [రాజమహేంద్రవరపుర రాజకీయ కళాశాలాంధ్రోపాధ్యాయుఁడును వేణీసంహారాది గ్రంథకర్తయు నగు వడ్డాది సుబ్బారాయఁడుగారు]

శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము.

ప్రథమాంకము.

ప్రథమరంగము.

[పాంచాలమున జయంతుని యాస్థానము.]

(ప్రవేశము—జయంతుఁడు; సుబుద్ధి;)

జయం:—మంత్రివరా!

సీ॥ తల్లిదండ్రులు పసి ♦ తనమునందుఁ జావఁ
బితమాతలై ఱలేక ♦ పెంచినావు
ప్రభుచింత లేకుండఁ ♦ బ్రజలనెల్లర నీవు
సిలుగులు బాపి ర ♦ క్షించినావు
రాజ్యంబునకుఁ గీడు ♦ రాకుండుటకుఁ గాను
శత్రువర్గమునెల్ల ♦ జఱచినావు
ప్రజలెల్ల సౌఖ్యంబుఁ ♦ బడయుఁగా బాటలు
వనములు పన్కృలే ♦ ర్పరచినావు
తే॥ గీ॥ కరుణవిద్యాసుబుద్ధులు ♦ కఱపినావు
పట్టణములెల్ల కడుబాగు ♦ పఱచినావు

నలువ చిలువలకైనను ♦ దలఁప నీవ
రగుణములు పొగడను లేద ♦ రసిన లావు॥

సుబు:——రాజకుమారా! నీవింతగాఁ బల్కుటకు నాయందే క్కుడేమియులేదు. మీవల్ల జీవించుటచే నేఁజేయవలసిన కృత్యము జేసితి.

జయం:——సచివాగ్రణీ! అట్లనకుము.

ఆ॥ వె॥ న్యాయవంతులైన ♦ నన్యాయమోఃరింత్రు
ధనము దక్కునంచుఁ ♦ దలఁతునేని

ఇంతయే గాక,

ధనము గలిగినవెనుక ♦ దక్కుఁడు లేనన్న
నింక నీధరిత్రి నేమిచెప్ప

ఇయ్యది యబద్ధమా! మనము మన కన్నులార నెందఃఁజూచుచు నుండలేమ.

సుబు:——సత్యమే. అయినను న్యాయాన్యాయంబుల విచారింపవలదా? ఒరులకుఁ గీడొనరించిన దైవము తమ్ముదండించు నను భీతియైన వలదా? కఠినహృదయులై ధనాపేక్షచే నితరులఁ బాధుచే యుఁదలంతులేని వారికి యమబాధలు దక్క మోక్షంబు సుంతయైనఁ గలదా?

జయం:——పాపంబునకు వెఱచు సత్యవంతులకుఁగాని దురాశాపాత్రులగు దుష్టుల కట్టి వివేకంబుండునా? ఇట్టి యన్యాయముల నేర్పరుపఁ గష్టమేగదా? మఱియు,

“రాజ్యాంతే నరకంధ్రువమ్మ” ని పెద్దలు శాసించిరి.

తే॥ గీ॥ రాజ్యసుఖముల మునుకొని ♦ రంజిలి తుద
నరకవహ్నిని బడుటక ♦ న్న వినుమంత్య
మున సుఖమె మేలని తలఁతు ♦ మనమునందు
కాఁదొలుతఁ గష్టంబులే ♦ కలుగనిమ్ము॥

సు — (చెవులు మూసికొని) హరిహరీ! రామరామా! ఏల యిట్టియమంగళవాక్యము లాడుచు నుంటివి? నీవలె నందఱుఁ గానసంబున నుండఁగోరఁ బ్రజలఁ బాలించు ప్రభువు లెవ్వరు. దైవ మెవ్వరి కెట్లు విధించె నట్లొనర్పక యితరమొనర్ప నరులతరమా? అదియునుంగాక,

తే॥ గీ॥ బాలుఁడవుగాన నెఱుఁగక ♦ పల్కుచుంటి
వెందరెందరు రాజ్యంబు ♦ లేలలేదు
వారలెల్లఁ ... సి ♦ వారిమునక
గాతురైరేమొ రాజ్యభూ ♦ పాలతనయ॥

జయం — సుబుద్ధీ! నేమంటిని? అన్యాయ మొనర్చుచు రాజ్యసౌఖ్యములకంటె నడవుల జడదారినై యిడుమలు పడుటయే యిహపరశ్రేయస్కరమని నుడివితి దానికింత వగపేల నీకు?

సేవ — (ప్రవేశించి) మహాప్రభూ! తమ కడకు రా నొకభిక్షుకుఁడు ద్వారమున వేచియున్నాఁడు. దేవర సెలవైనఁ బ్రవేశపెట్టెద.

జయం — (మంత్రితో) అమాత్యవరా! అతఁడేనిమిత్తమై యిటు వచ్చియుండెనో? కాకున్న తెలిసికొందము. తినఁబోవుచు రుచులడుగనేల? (సేవకునితో) సేవకా! వానిని సగౌరవముగ లోనఁ బ్రవేశపెట్టుము.

సేవ — చిత్తము. (నిష్క్రమించుచున్నాఁడు.)

జయం—మంత్రిపుంగవా! వాని కొట్టె యిక్కట్టులు పాప్తించెనో లేనిచో నాతఁడిట్లు వ్యాడకు గాఁబనియేమి? కావుననే

తే॥ గీ॥ పజలఁ బ్రజలనుభోలె కా ♦ వంగవలయు
వారివారి యిక్కటులెల్లఁ ♦ బాపవలయు
నట్లుగాక స్వలాభమే ♦ యరయుచుండు
రాజునకు బిరుదులేలను ♦ రాజ్యమేల॥

[ప్రవేశము:—భిక్షుకుఁడు పాడుచు]

హిందూస్థానీ సురిటరాగము—రూపకతాళము.

అహా! సేఁడరసితిని-జొహార్-జొహార్-జొహార్
మహా-రాజా-జొహార్ 1

కన్నులకు నానందము ♦ ఘటిల్లెనుగా
మన్ను-నేఁడ-మన్నింపుమా 2

కాంచితి మిము నా-కఱవుదీరఁగను-గనకాసనమునను
కాంచ-నాంగా-పంచ-శరరూప 3

మేదినీవరా! నాది యొక్క చిన్నమనవి గలదు శ్రద్ధతో నాలింపవేడెద. మీరాజనమాదిగఁ గొన్ని నాళ్ళవరకు మీదాసదాసీజనములు మిమ్ము నే పీడయుఁ బొందకుండునట్లుగాను గొన్ని నాణెములు ముడివైచి దిగఁదుడిచి సౌధమున కావలఁ బాఱవైచుచు నచ్చిరి. అది కని నేనా కాసుల గ్రహించుచు వచ్చుచు నుంటి. దాన నాదారిద్ర్య మొక్కింతి నన్నుఁ బాసె. అందునకుఁగా నో ధరాధిపా! నాశక్తి చాలినంతపర్యంత మొకసంగతి మీకెఱింగించి ప్రయత్నించి ఋణవిముక్తుఁడఁగా నుంటి.

ఉ॥ ఒక్కటి తెల్పవచ్చితిని • నో నరనాథ! ధరిత్రి నింక మీ
కొక్కటి లోటు గల్గె నది • యున్నను లోపము తీఱు నేదనన్
జక్కని చుక్క నొక్కతెను • జాయగఁ జేకొనుటే సుఁడీ

అట్లు చేయ నాకేమి లాభము! నా విచారము పెండగుటకా యనెదరేమో కాదు కాదు. ఆనారీరత్నము

సదా

చక్కరమాటలం దెలిపి • శ్రాంతినిఁ దోలెను సౌఖ్యమిచ్చెడున్

సుబు—(తనలో) బళిరా! ఈతనికి నాయూహయే స్ఫురించును.

జోగి—ఆపె యెక్కడ లభించునందురా తెల్పెద వినుఁడు.

క॥ కంటెని బలుమాఱును నే
నొంటరిగా నొక్కయువిద • నుర్వీనాథా!
తుంటవిలుకానిసైనక
బంటునుగాఁ జేయును బలు • పలుకులికేలా॥

సుబు—వహ్వా! అట్టి కలికియే లభించిన నింకఁ గొఱఁత యేమి?

జోగి—

ఉ॥ చూడఁగలేదు నేనిచట • సుందరిఁ బోలెడు ముద్దుగుమ్మలన్
జూడఁగలాఁడనంచు మద • నుంతయు నెంచను రాజశేఖరా!

జయం—

అలలితాంగి యెవ్వతెయొ • యాపెను గన్న జనంబు లేరొ యీ
వ్వాడల నుండెనో తెలుఁగఁ • బల్కుము నామమదేది యోత్వరన్॥

కన్నడ రాగము—రూపకతాళము.

జోగి—

దేవా! తెల్పెద వినుఁడ ♦ దేవి చరిత మెల్ల మీరు
జగతి క్షత్రియవంశమున ♦ జననమయ్యె నా ♦ సుగుణవను
జగన్మోహిని యందురు ♦ జగమునందలి ♦ జనులెల్లరు 1

జయం—బళిరే! పేరికిఁ దగియుండును గాఁబోలు?

జోగి—

జనన మయిన వెనుక జనని చనిపోయెను నాఁటనుండి
జనకుఁడా పెను♦సాఁకుచుండె♦మనయూర నె♦మసుచుండిరి 2

జయం—కట్టా! మాత కఱవయ్యెనా? ఐనను నాకొక్కటి తోఁచుచునున్నది వినుము.

చ॥ వనితను జూడకే ధర ♦ వివాహము చేసికొసంగ రామ చే
కొని యటుపిమ్మటం జెలిసి ♦ గుందఁగఁ జేయఁగ రాదు మోహమ
న్య నళినేత్రలందునసె ♦ నాటఁగఁ జేయుచు భార్యవీడి; కా
వునఁ జెలిఁజూచుమార్గమును♦బూనినయొనర్పఁ జెప్పుమెట్టులో!

సుబు—రాజపుత్రా! కథఁ జక్కఁగఁ బల్కితివి!

జోగి—ఏలికా! నాకొక్క యుపాయముమాత్రము తోఁచుచున్నది. కాని, దానిఁ జెప్పుటకు నాకే సిగ్గు వొడముచున్నది. ఐనను దేవరకార్యమే కావునఁ జెప్పెదను. అది యుక్తమైనచో నొనర్పుఁడు. లేనిచో నన్ను క్షమింపుఁడు.

జయం—అట్లే. దానిఁ దప్పేమి వినిపింపుము.

జోగి—ధరావల్లభా! ఈరేయి నావెంటను మీరుకూడ నావలెనే భిక్షుకునివేషము ధరించి వత్తురేని యాపె మీకొంటరిపాటునఁ గంటఁబడును

జయం——సరే! నీవీ సాయంకాల మిచ్చోటికి రమ్ము. నేఁ బ్రచ్ఛన్నవేషమున నీవెంట వత్తును.

జోగి——చిత్తము. (నిష్క్రమించుచున్నాఁడు.]

జయం——మంత్రిసత్తమా! ఇఁక మనము కొలువుచాలింతము.

(నిష్క్రమింతురు. తెరవ్రాలును.)

ప్రథమాంకము:—ద్వితీయరంగము.

స్థలము—ఉద్యానవనము.

[చిత్రరేఖ పాడుచు జగన్మోహినితోఁ బ్రవేశించును.]

రాగము జంఝూటి—తాళము రూపకము.

చిత్ర—

ఎంతో ♦ వింత ♦ కాంతి ♦ యౌవ ♦ నంత ♦ కాలము
అంతమగున ♦ జంతలీ వన ♦ మంతయుఁ గనినఁ 1
చాలఁ ♦ గా వ ♦ సంతు ♦ పెండ్లి ♦ లీలఁ ♦ జోలి వృ
క్షాల ♦ వ్రేలు ♦ సీ ల ♦ తల్ తో ♦ రణాలువోలె హా! 2
బాల ♦ మేలి ♦ పూలు ♦ చాల ♦ రాలి ♦ యుండెఁగా
తలఁ ♦ బ్రాలు వోయు ♦ వేఁరాల్ ము ♦ త్యాలఁ ♦ వోలె హా! 3

జగ——చెలీ! నీచెప్పిన చొప్పుననే యీవనము కడు మనోహరముగ నుండెఁ. [అని నడచుచు] ఆహా! ఇటు చూచితివా? ఈ లతామతల్లిక

ఉ॥ బాగుగఁబెంచి పాలకుఁడు ♦ ప్రాయము రాఁగనె యందమైన పు

న్నాగముఁ గోడఁ జేర్పఁ దను ♦ నాతిరో ! కాలకృతంబునన్వనిన్
బాగులు నోగులుం గలుగఁ ♦ బొల్పుకు నెంచదు నీడ

చిత్ర— మాలతీ

బాగుగఁ గొమ్మ లెల్ల నినుఁ ♦ బట్టి చరించిన వాఁడ వ్రతనల్

జగ—(ఒక సరోవరముపైఁ జూపు నిగిడించి) నెచ్చెలీ ! ఇటు రమ్మిటు ఇటు (అని యామె భుజముపై దన వామహస్తంబిడి కుడి చేతి వ్రేలితోఁ జూపుచు) ఆకొలఁకున నొక మలిఁ జంతువు

చ॥ పలు తెగవన్నియల్గలుగు ♦ పద్మముఁ గలతేనెఁ గ్రోలఁగాఁ
దలఁచుచు నవ్వులన్మునిఁగి ♦ తిల్లడమందెడిఁ జూడు మో చెలీ !

చిత్ర— తెలియక సాధ్య సాధ్యములు ♦ తీపగు దానిని గోరు దుష్ట జీ
వులు పసు పాట్లివే సుమి ప్ర ♦ ఫుల్ల నవాబ్జముఖీ! సఖీ! ధరన్

జగ—(మెల్లఁగ వేఱొక యెడకుఁబోయి) శృంగారవనోమణీ! ధీమణీ ! భామామణీ ! జుంజుమ్మని మారుటంకార ఝంకారమున

ఉ॥ కాంచితె మొల్ల తావులను ♦ గ్గ్లు పదార్థము తస్కరించుచున్
గాంచనగౌరవంబు సరి ♦ గాంచఁగఁ జాలని యీ మలిమ్లుచున్

చిత్ర—మించును

మించును మించు మేనుగల ♦ మెచ్చుక మెప్పులఁ బొందునట్టి యీ
కాంచనగౌరవంబు సరి ♦ గాంచఁగ నెంచిన చేటు మూడెనున్॥

జగ—(మఱియొక చోటునకుఁ దీసికొని యేగి పైనఁ జూచుచు) ఆహాహా ! ఆపలుగాకు లెట్లు కష్టవహించి పోరెడినో యుం దర సితివా ?

హిందూస్థాని బేహాగ్ రాగము—ఆదితాళము.

ఓ మీననేత్ర యుక్ ♦ మీనునకై తమ ♦ మేనులు తొఱగను
బూని యుండె ర ♦ క్తాననములఁ గను ♦ మానని పోరులున్

చిత్రి—బళి! బళి! కనుఁగొంటిని.

జగ—తుదకేమైనదో యెఱుంగుదువా యీ విసారము ?

తెలిపెదఁ జెలి కొలఁకునఁగల వేయులలను జలములు చలింపవే

చిత్ర—అవునవునఁసితి నతివా యదిగో నదిగో నచ్చో మగువా

జగ—ఆ వనముఁ జొచ్చెఁజూ వాలుగంటి యా పలుఁగాకుల పెను

బారి తొలఁగి వే బాములు పడిపడి ప్రాణములు వడంకఁగ

చిత్ర—ఔను విసారమగుపడమి నిప్పుడు చూడు మావలుఁగాకులు దీనాననములఁ బోరాటము మాని యాదారిని బోయెడిని.

జగ—తీవఁబోణీ! ఈవింత సరియుము. ఈలత తన చెంత నున్న యాలతామతల్లికను తనవంటి తీఁగ యని తెలియక యెట్లు పెనఁగొనుచున్నదో!

చిత్ర—లతాంగీ! ఐన దానికేమి వెఱ్ఱి యబ్బె. దానితోఁ దాను నా పున్నాగము నలముకొని శోభిల్లుచుండెను.

జగ—ఆఁగుమాఁగుము; ఆకడ నేదియో కంఠస్వరము విననయ్యెడిని.

చిత్ర—(చెవి యొగ్గి విని) జగన్మోహినీ! అది మన మంజువాణి కంఠము గాదా?

[మంజువాణి పాడుచుఁ బ్రవేశించుచున్నది.]

ఆహా! వనంబు మేల్ లతలతో మెండుగా సొగసుగనుండెఁగా
పొలతుల రంము గా ధా-నంద-మొంద-నింము-నని పిలచెడి
ధ్వని-బనుపుచు
కీరశారికలతోడఁ బూవుతావులతోడఁ తేనసోనల తోడఁ
వాతగీతములతోడఁ-సొంపు-పెంపు-నింపు చుండె

చిత్ర—[మంజువాణి కెదురేగి] చెలీ! ఏమింతియాలస్యము?

మంజు—ఇప్పటికి తీరుబడి యైనదే.

చిత్ర—అటులా! దాని కేమిగాని మంజువాణీ! నేఁడేమియో కాని మన సఖి జగన్మోహిని మునుపటివలెఁగాక చింతచేయుచున్నట్టులా మె ముఖము సూచించుచున్నది.

మంజు—ఏమికారణమై యుండునో దమ్ము. మనము త్వరలో దానిఁగనుగొందము. (అని నడిచి వచ్చుచునుందురు.)

జగ—(తనలో) అహో! అమారసుందరవిగ్రహుఁడు నాకు లభించునా? నాయట్టి యభాగ్యురాలిని గోరునా? ఇట్టి కలలోఁగన్న పురుషునకై యేను బరితపించుట యుచితమా? అట్టివాఁడీ భువి నిక్కంబుగా నుండునా? ఒకవేళ నుండినను అతండే కుంజుండై యుండునో? మనోహరమగు మేడికాయంగనియుఁ దానిలేని పూవుం గనియు భ్రమించుట వెఱ్ఱితనముగాదా? రూపంబునుంబోలి గుణంబు లుండునా? ఇది తెలియకయ నే నెట్లు వరింతును?

చిత్రి—మంజు—(జగన్మోహినిని సమీపింతురు)

జగ—నెచ్చెలులారా! మన మీఛాయాద్రిమము కడ నింత విశ్రమింతమా?

చిత్రి—మంజు—అ అట్లే యొనర్తము.

(అని ముప్పురు కూర్చుందురు)

చిత్రి—[కొంతయూగి] ప్రియసఖి! నామనంబు నొక సంశయము బాధించుచున్నది. అయ్యది నిన్నడిగి తీర్చుకొన వచ్చునా?

జగ—ఏమది?

చిత్ర—నేఁడేమియో కాని నీముఖంబున వెల్లందనంబు తో

చుచున్నది. వనవిహారంబొకింత యొనర్చినను నీమనంబున నలజడి యుపశమిల్లినట్టు తోఁచదు. కారణ మేమై యుండును ?

మంజు—ఔనౌను చిత్రరేఖా? బాగుగా గ్రహించితివి. నాకును నేఁ డీపె వదనంబారయ నట్లే కాన్పించెను.

జగ—అంగనలారా! నన్ను హాస్యమాడు తలంపున నిట్లు పల్కుచుంటిరే కాని నాకేమి చింత?

చిత్ర—చింతయే లేకున్న నీ విట్లుండుటకుఁ గారణమేమి? మఱియును బ్రతిదినము దేదీప్యమానమై వెలుంగు నీ ముఖచంద్రికలు నేఁడు దుఃఖజలముగ్జాలంబుల మాటునడియున్న ట్లేరికి తెల్లముగాదు?

జగ—[ఊరకుండును]

మంజు—కాంతామణీ! ఏకోదరల వలె మెలఁగు నీ యనుఁగు చెలుల యొద్దనా నీ దాఁపరికము? ఇష్టసఖులకొకానొకపట్టున నేదియైన విపత్తు సంభవించిన నయ్యది తోడిచెలులచేఁ దీఱునని యెఱుంగవా? వేరెవ్వరికైన నీగుట్టు బయల్పుత్తుమనియా నీ యుద్దేశము?

జగ—అట్లున్నటికినిఁ గాదు.

చిత్ర—కానిచో నిఁక నీ దాఁచుట లెందుకు?

జగ—ఇందు దాఁచుట కేమున్నది? మీకును నాకోరిక దీర్పుట దుర్ఘటమే.

చిత్ర—మమ్ముల నడిగి తెలిసికొనకయ మాకసాధ్యమని నీవెట్లెఱుఁదువు? మాచేతనైనంత వట్టు నీకోరిక నీడేర్పఁ బ్రయత్నింతుము. వేగిరము వాక్రువ్వుము.

జగ—నన్నింతగా బలవంత పెట్టుచుంటివి కావునఁ దెల్పెద వినుము

ఉ॥ నిక్కము దాఁపనేల నిఁక ♦ నీరజనేత్రిరో! నిన్నరాత్రి నేఁ
జక్కరవింటినాయకు వ ♦ సంతజయంతులఁ జందమామనుఁ
జక్కదనంబునందుఁ దన ♦ సాటికిఁ దేరఁగనీనివాని నా
చెక్కిలి నొక్కి మారసుఖ ♦ చేష్టలు సల్పినవానిఁ గంటినే.

చిత్ర—కాంతామణీ! ఇంత మాత్రమునకై నీకింత వగపేల? నీవు చూచిన మోహనాకారుని రూపంబు లిఖియింపఁగలవా?

జగ—అయ్యో! తియ్యఁబోణీ! నేనెట్లు వ్రాయఁగలను. ఎన్నఁడుఁ బరపురుషులఁ గన్నైన నెత్తి చూడని నన్నా నవమోహనుఁడు తమకంబునఁ దరిజేర్పఁబోవ ముచుపునఁ బరవశనై యొడలెఱుఁగక లజ్జాభయంబు లాక్రమింపఁ బూర్తిగఁ గన్నైనవిప్పి చూడనైతి.

మంజు—అట్లైనఁ గష్టమే కదా? చెలీ? నిక్కముగ నిన్నా మదనసుందరవిగ్రహుండు మారుపోరున ముంచెననియే యెంచి యుబ్బితివి కాఁబోలు [అని చిఱునగవునఁ గ్రేఁగంట నామెను జూచును]

జగ—కలికీ! నేఁ దొలుతనే మీరిట్లు హేళన చేయుదురని లజ్జించి చెప్పనైతి. అట్టియెడ నన్ను నిర్బంధించి యిట్లాడుచుండిరి [నిట్టూర్పువిడచి] అయ్యో! మిమ్మనఁజేల? నన్నే యనుకొనవలె లేకున్న

ఉ॥ అందని మ్రానిపండ్లకొఱ ♦ కఱ్ఱును జాచెను వెఱ్ఱివోలె నేఁ
బొందఁగ నెంతుఁగా యతనిఁ ♦ బొల్పుగ నింతటి ముగ్ధలుండ మరే
సుందరుఁడంగనాప్రితతి ♦ సూనశరుండయి నన్ను గోరునే
ముందటిభాముసందతని ♦ మోవికి పూజలొనర్పకుండినన్

ఓయువతులారా! వేయి యేల? ఆ నవయువతీభావజుఁడే క్షత్రియుఁడై నన్ను వరింపనివో ఖడ్గరజ్జువిషానలోదకంబులఁ బ్రాణంబులనైన వోనాడు దానఁ గాని యన్యునిఁ గోర [అని విచారించును]

చిత్ర—ఉ॥ చింతిలకమ్మ నీవిటులు ♦ చిత్తవికారము బొందకమ్మ
మంజు— సీ
వంతను వీనుమమ్మ బల ♦ వంతము ప్రాణము వీడకమ్మ
చిత్రి— అ
యింతటి మాత్రనే సమసె ♦ దే యిఁకజాలును జాలు దైవ మా
కాంతున కై సృజించ నినుఁ ♦ గాక మరొక్కరిఁ బెండ్లియాడునే!
కినికేమి కాని నే నొక్క యుపాయము దెల్పెద దానిని జేయుదమా?

జగ—అది యేది?

చిత్ర—నేనీ భూలోక రాజశేఖరుల చిత్రపటంబులు చూపెద. నీ యందగాఁడంను నుంనునేమో చూతుము.

మంజు—సుదతీ! ఇది మంచి యుక్తియే.

జగ—మేలు మేలట్లే యొనర్పుము [ఒక్కింత సంతోషమును జూపును]

చిత్ర—సరే యిటు చూతుము [చిత్రఫలకంబుల నొక్కొక్కటిఁ జూపుచు]

సీ॥ ఇతఁడు ఘూర్జరప్రభు ♦ వింతిరో యితనినా♦యావు గన్గొంటివి
జగ—[మూవి పెదవి విరిచి] ♦ ఇతఁడు కాఁడె
చిత్ర—ఇతఁడు మాళవనాథుఁ♦డింతి యితనినా♦యావుగన్గొంటివి
జగ—[అనిష్టమును సూచించుచు] ♦ ఇతఁడు కాఁడె
చిత్ర—ఇతఁడు విదర్భ రా♦జింతిరో యితనినా♦ యావుగన్గొంటివి
జగ—[అసూయతో] ♦ ఇతఁడు కాఁడె
చిత్ర—ఇతఁడు వంగప్రభు♦కింతిరో యితనినా♦యావు గన్గొంటివి
జగ—[పెడమొగమున] ♦ ఇతఁడు కాఁడె

చిత్ర—ఇతఁడయోధ్యకునాథుఁ ♦ డింతిరో యితనినా ♦ యీవుగన్గొంటివి

జగ—[ఆకసముం గనుంగొనుచు] ♦ ఇతఁడు కాఁడె

చిత్ర—ఇతఁడు నేపాళరా ♦ జింతిరో యితనినా ♦ యీవు గన్గొంటివి

జగ—[నేల జూచుచు] ♦ ఇతఁడు కాఁడె

చిత్ర—ఇతఁడు కాశ్మీరరా ♦ జింతిరో యితనినా ♦ యీవు గన్గొంటివి

జగ—[చేయి నూపుచు] ♦ ఇతఁడు కాఁడె

చిత్ర—[తనలో] ఆహా! వీరెవ్వరు కారని వచియించుచున్న దే యితఁడు మానవరాజో దేవరాజో కదా? ఐన నాయెఱింగిన వీఁ లఁగూడ చూపెద

చిత్ర—ఆ॥వె॥ ఇతఁడు సింధునాథుఁ డింతిరో యితనినా
యీవు గనుఁగొనినది

జగ—[నిట్టూర్పు విడచి చెక్కిటఁ జేయిజేర్చి] ♦ ఇతఁడు కాఁడె

మంజు—బాగు బాగు వీర లెవ్వరుఁ గాకున్నచో వేఱుగ నీ కొఱ కాతని సృజింపవలెనని తోఁచెడిని

చిత్ర—వారిరుహాక్షీ? వేఱెవ్వరు నాయెఱిఁగినంతవరకు లేరు. ఈకడ వానిం జూతుము

ఇతఁడు మన యధిపతి ♦ యింతిరో యితనినా
యీవు గనుఁగొనినది

జగ—[సంతోషాతిశయమున దేహముగగుర్పొడువ] ♦ ఇతఁడె యితఁడె

(వక్షమునఁ బటము జేర్చుకొని యదేపనిగఁ జూచుచు నానఁదబాష్పములనించును)

మంజు—అమ్మయ్య యిప్పటికైన మా యలజడి యుపశమించె నంతె చాలును. ఏదీ యొక్కసారి నీ చిత్తచోరుని ననుఁ జూ

డనిమ్ము. ఇదివరకాతని నేను చెప్ప వినుటయే కాని చూచి యెఱుఁగను.

జగ—[పటము నిచ్చును]

మంజు—(చూచి) మేలు మేలంగనా? నీపుణ్యవశమున నీతఁడు నీ కంటఁబడియె. ఇతనితో నీకుఁ గాలంబు గడపుచు మమ్ము నీ కెప్పుడైనఁ జూడవు కాఁబోలు! ఒడిని బుడుత నిడుకొని పుడమి నంతయు వెదకిన ట్లీతనికొఱ కెన్ని యవస్థలు పడితిమే? ఎంత కాంతి వంతుని వరించితివే!

చిత్ర—లేక సామాన్యపురుషుఁ గోరెననుకొంటివా యేమి? చూడుమీ సొగసీ చూపి యొయ్యారము

మ॥ తెలిజ్యోత్స్నల్లోలుకాడు మోముశశిస ♦ త్కీర్తిం బ్రశంసించుఁగా
చెలువల్లిమ్ము సుధాప్రవాదంబులఁ గటా ♦ తుంబుల్ ప్రశంసించుఁగా
చెలువున్ధైర్యముశౌర్యముల్ హృదిప్రశం ♦ సించున్ హలాయల్ మీరరా
జిలు వీనిం గెలువం గలారెవరు రా ♦ జీవాక్షియే సూ సఖ

చెలియా! నీవు జన్మసాఫల్యమును బొందితి విఁక నీకేమి కావలయు!

జగ—అయ్యో నెచ్చెలులారా? మీరు నన్నిట్లూపి చూచుచుంటిరే కాని యీవదనవిజితసోమునిం గలియు నంతటి భాగ్యవంతురాలనా? ఈ పురుషసింహుఁడు నన్ను వరించునా?

చిత్ర—ఇవి యేటి మాటలు

తే॥ గీ॥ అతివ నినుఁ జూడ మానుల ♦ కైన వలపు
జననమగుటలు నిక్కమీ ♦ యినుఁడ దెట్టు

వలవఁ డీరేడు జగములఁ ♦ బొలతి నీదు
కాలిగోటికి సరివారు ♦ గానరారు

జగ — ప్రియసఖి! ఇది నిశ్చయముగ నతిశయోక్తి సుమీ?

చిత్ర — నీవట్లనుకొనెదవుగాని యుండెంతమాత్ర మతిశయోక్తి లేదు. నీవెట్లా సుందరగుణరత్నాకరుని జూచి వలపునఁ బొక్కుచుంటివో యట్లే యాతఁడును నిన్నొక్కసారి క్రేఁగంట నరసెనేని మారాగ్నిదందహ్యమానమానసుండు గాకుండునా?

మంజ — నెచ్చెలి! అదియుఁ గాక నీగుణరత్నాకరుఁడు కొలది కాలంబు క్రిందటనే రాజ్యధురంధరుఁడయ్యె. వలపన్న నిదివర కెట్టిదియో యెఱుఁగని నవవయస్కుఁడు.

జగ — మీమాటల మూలమున నీతఁడు సుగుణుఁడనియుఁ దేటతెల్లమాయె. కాని నేనీ మానినీనవమన్మథు వరించినట్లు మాతండ్రి కెట్లు తెలియును. నేనెట్లు వినుపింతును.

చం॥ తనువున భూమిపై వరలు ♦ దర్పకుని న్ముఖహాససోమునిన్
ధనమున యక్షరాట్టునిఁ బ్ర ♦ తాపమునందున విష్ణుమీఱి భూ
జనములనెల్లఁ బ్రేమఁగను ♦ చారుమనోహరు మేరుధీరునిన్
జనకున కేను గోరుట యు ♦ సమ్మతిమో మఱిసమ్మతంబొహో.

ఇంత వరకేమి కతంబుననో నాకుద్వాహంబు గావింప కున్నవాఁడు నామూలంబుననే నాయనగారి రాజ్యంబు వోయెననియుఁ గడునిడుములబడి యడలుననియుఁ బుడమిజనులు పల్కువిందు. అది యెంత నిశ్చయమో కారణమేమియో యేనెఱుంగ. కాంతామణులారా! నాయందనుగ్రహమున మీరెఱింగిన నాకాయుదంతం బెఱింగింపఁ గోరెద.

మంజు—ఏది యేమో నిక్కము మేము నెఱుంగము. కాని నీజననకాలలగ్నములు నీకనుగుణములుగ లేవట. అందుననే నీజననమయిన యనతికాలమున నీజనని పరలోకప్రాప్తిఁజెందెనఁట. ఇంక నేమేమో విని యుంటిమి కాని చెప్పనోరాడకున్నది. రాఁబోవు దానికై వగవనేల? కాఁగలది కాక మానదు కదా?

చిత్ర—చెలీ! ఈమె వచించినట్లు ఆగతానాగతంబులకై చింతిల్లుట వెఱ్ఱితనము. వానికై వగవక ధైర్యమానసురాలవై యనాథలను సాకెడి రమామనోహరు సుందరపాదారవిందములు డెందంబునం బాదుకొల్పి యేయఘంబులు నినుం బొందకుండ నిరతంబు స్మరియింపుచుండుము.

జగ—ఎన్నెన్ని జన్మంబులఁజేసిన కర్మంబో యీపుట్టువున ఫలింపనున్నప్పు డెవ్వరు మాత్ర మేమి యొనరుపఁ గలరు. అయినను

ఉ॥ మానము గాచుకొంచు పలు ♦ మారు స్మరింపఁగఁగా దెపూర్వమా
జానకియు న్మదాలసయుఁ ♦ జంద్రమతీసతి యాజ్ఞసేనియున్
దానవవైరిసత్కృప స ♦ తంబును బ్రోవఁగఁ బడ్డ వారహో
యేను నదే విధిన్ హరిని ♦ నేమఱ కెప్పుడుఁ గొల్చెదన్ మదిన్

ఈసతీమణులెల్లరు నాఁటి కష్టకాననము గడువఁ బక్షివాహనుని పాద పద్మసేవయను దారిన్గటాక్షించుచుండ నీవెఱపేల? సుందరీమణులారా? సాయంసమయమయిన దిఁక మనము మన మందిరముల కరుగుదము రండు.

చిత్ర—మంజు—అట్లనే [మువ్వురు నిష్క్రమింతురు]

తెర వ్రాలును.

ప్రథమాంకము: తృతీయ రంగము.

[ప్రవేశము: భిక్షుకుఁడు ప్రచ్ఛన్నవేషమున జయంతుఁడును]

హిందూస్థాని ఖేహాగ్ రాగము: రూపక తాళము:

భిక్షు—బళి-యీనా-మసం-బొసంద♦వార్ధిలో-మునింగెఁగా ॥బళీ
ఇలా-పతిక-నాతో ని యింటి ♦ కేను గొని యేతేరఁగా ॥బళీ॥
ఓ, ♦విలాసవిమలప్రతీతనుతగాత్రిక ♦మిళిందవేణినుత్పల
మనోహరవిశాలనేత్రిక, ♦గలంచి చూడఁ బదునాలుగులో-క♦
ములందు నెందు
నెన లేని మా♦నినీరత్న♦మును వే తిల-కిం-పను బళీ బళీ॥

దేవా? అల్లదె యా గజగామిని నివాసస్థానము (చూపుచున్నాఁడు)

జయం—[తనలో] ఈవచనంబుననే లోఁగల సంతోషము వెల్లివిరిసి పైకి పొంగనారంభించినది. అన్నా? ఇఁక నాకన్నులమిన్నఁ గనుఁగొన్న నెటులుందునో?

జయం—— కల్యాణి రాగము: రూపక తాళము.

తొందరను♦జెందఁబోకు♦డెందమా-యిందు
ఇందుముఖి నా♦కందెనుగా♦పొందననుచును 1
కాంచనాంగిని♦గాంచఁగానె♦కొంచమైనను
జంచలించ వల దక్లైన♦వంచనను బొందెదవు 2
చంచలాక్షి♦సంచరించఁ♦బొంచి చూడుమీ
ఇంచు విలుకాఁడు♦వంచెడు♦పంచశరముల పాలుగాక 3

(ఇర్వురు నడచుచు జగన్మోహినీనివాసస్థానమును సమీపింతురు)

హిందుస్థానీతోడి రాగము: ఆదితాళము.

భిక్షు—ఓరె మొసంగుము మాతోమాతా-ఓరె

ఆయును బ్రాణము ♦ తారగింపను నేఁ ॥ఓరె॥

కూరిమి మీరఁగఁ ♦ గూరల తోడఁ నా

హారమొసంగ శ్రీ ♦ హారులోనుంగదు ॥ఓరె॥

తల్లి—[అని కేకవైవ జగన్మోహిని చేత నన్నముతోఁ బ్రవేశించి సంచిని బట్టిన భిక్షుకునకిడి పోవుచున్నది.]

జయం—[విస్మయమునఁ దనలో]

హిందుస్థానీ భైరవిరాగము: త్రిశ్రజాతి ఏకతాళము:

ఏరీరేను లోకములనారిఁ గేరుచారుసుకుమారాంగనల్ ॥ఏ॥

సన్నుతాంగి మోము ♦ పున్నమచంద్రుని ♦ వన్నెలు తగ్గించుఁగా-
హాయ్-హాయ్ 1

చేడెకన్నులు ♦ చేరలకు మించి తోఁగ ♦ లేఁడు రావని పించుఁగా-
బళిరా 2

కీరవాణి ♦ కెమ్మోవి ♦ కెంపుచక్కరల ♦ నీరసములఁ జేయుఁగా-
వహ్వా- 3

తొలకారు మెఱుఁగును ♦ గల్గిదేహము చాల ♦ చులకన చేయుచుండె-మేల్-మేల్ 4

జయం—(ప్రకాశముగా) ఓయీ! నేనీ నారీరత్నంబును బూర్తిగఁ జూడనైతి మరలరప్పించుట కేదైన నుపాయ మున్నదా?

భిక్షు—చిత్తము మహారాజా! లేకేమి. ఇదిగో రప్పించెదఁ గాఁక [ప్రకాశముగా] అమ్మా. నేను నాతోఁ జూడనొకయుపాయముఁ వచ్చియుండె. తల్లి

జయం—[లోలోన] మనమా! తొందరఁ జెందకుము. హస్తంబులారా! ఆతరుణీయనుగ్రహమునకుఁ జాగినంతనె మీకు హీనత కాదు సుఁడీ. దేహమా! జలదరిల్లక దృఢముగ నుండుము.

జగ—(తిరుగఁ బ్రవేశించి జయంతుని సంచినన్నమిడుచును)

జయం—(తనలో) వాహ్వా! ధన్యుఁడనైతి. నన్నుఁబోలు పుణ్యులెవరు

చం॥ బళి!బళి! పూర్వజన్మమున♦భాగ్యము లేమియొనర్చియుండెనో
మితకు తమిక్కులన్ మెఱయు♦తన్విని గాంచఁగనాదునేత్రముల్
ఇంకెవర కదృష్టవంతుఁడనే యిఁక సందేహ మేలన
చెలి యిఁక నీదు సొమ్మనుచుఁ♦జెప్పవినంగను నాదుశ్రోత్రముల్
కలికిని బ్రక్కఁజేర్చుటకు♦గాత్రముచేసెనొ లేదొ పుణ్యముల్

(ప్రకాశముగా) యోగివర్యా నీకుఁ బ్రత్యుపకారమ నేమి యొనర్తును.

భిక్షు—దేవా! మీపరిపూర్ణకటాక్షముండిన నంతే చాలును. నాకొఱఁతవాసెనే వీడ్కొనియెద.

జయం - మంచిదీ యన్నమును వస్త్రములను దీసికొని పొమ్ము [ఇచ్చును]

శంకరాభరణ రాగము: ఆది తాళము.

భిక్షు—ధన్యుఁడ-ధన్యుఁడ-ధన్యుఁడనో ♦ మాన్యచరిత మన్నింపు
మిఁకన్
గన్నుల కామోదము గూర్పన్ ♦ వన్నెమిటారిని జూపుటచేన్
కన్నెల-మిన్నను-గైకొననో ♦ మున్నుతేఁడ! మీకార్యమెగా
ఎన్నఁగ నాకొద వాసెఁగదా ♦ మన్నెలముంబున కే గెదఁగా
ధీవరా! సెలవు (అని భిక్షుకుఁడు నిష్క్రమించును)

4516 D/13-11-61

జయం—[కొంత దూరము నడచి]

చ॥ పడఁతుక హస్తపద్మముల • బంగరుపళ్ళెముఁ దాల్చి సూక్ష్మమా
నసమసయాడ ముస్తికరి • నాఁగను గజ్జెలు మ్రోడిపాంసక
మ్మలు గలు గల్లు గల్లు మని • మ్రోయఁ గనుల్గసలేని దేహచం
చల చెలియింప నన్ను మిడఁ • జక్కన వచ్చిన రమ్య మన్నదన్

ఓహో! అరుచిరాకారమునా యెడంద నెడఁబాయదు కదా?

బళిరా! ఆతోలుకారు మెఱుగును బోలి మెఱయు నాసురు చిరాంగి తన యంగసౌష్ఠవలావణ్యాతిశయంబు లోరులకంటఁ బడకుంటనై మేలివస్త్రింపుల మాటు నెప్ప మాటు మూలల సంచరించుచుండె గదా

కం॥ ఆ రమణీమణి చూరుని
యాజవ సాయక మటంచు • నాత్మఁ దలఁతుఁగా
మూర యటు శాక యుండిం
నా రమణీయత విలాస • మమరునె యెందుఁ

ఉ॥ ఆ యబలామణిం గదిసి • యంగజసంగరరంగమందునన్
హో యని మోదముం గనని • యాతని పూరుషజన్మమేలొకో
ప్రాయమదేలొకో యధిక • రాజ్యములేలొకో భాగ్యమేలొకో
తో యడగందు లేలొకో కు • తూహలమేలొకో కీర్తియేలొకో

వేయేల? కేవకడ నాప జనకు డగ్గి నా రాజ్య సర్వస్వంబు లొసంగియైన నేనా దివ్యసౌదామినీగాత్రిం బరిణయ మాడువాఁడ

[పోవుచున్నాఁడు. యవనిక దిగజారును]

ఇది ప్రథమాంకము.

DBA00000451 6TEL

శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము.

ద్వితీయాంకము—ప్రథమరంగము.

స్థలము—పాంచాలమునం దొక వీధి.

[ఒక ప్రక్కనుండి సుబ్బావధాని పాడుచుఁ బ్రవేశించును.]

ఆనందభైరవి రాగము. ఏకతాళము.

ఔరా! అప్పుర! పొగడ-నేరికి తరమగు నీధరఁపై హాయ్ హాయ్
ఆ గారెల-బూరెల-పొరు-హా! హాయ్!-హాయ్!- - - -గారెల 1
బళిర!-యప్పాల రుచి-ఆహా!-యప్పాల శుచి-తలఁపునకే వ
చ్చుఁగా-హాయ్!-హాయ్!-తలఁపునకే వచ్చుఁగా
మఱియు-వడల-నా మ-వడల-పెద్ద యట్లు-నో-బ్బట్లు-ప్రశంసింప
నింతయైన-వాణీకాంతునకై యలవిగాదు 2

ఔరా! విన్నవారినే నోరూరించు నా యన్నాద్యులు, తిన్నవా
ని నన్మాటనుంత నిచ్చునా?

ఉ॥ ఎక్కడి కూరగాయలో మఱెక్కడి పప్పులు నూర్గాయలో
ఎక్కడి వంటలక్కలో బళీ! బళి! శార్కరలఁ కైలు చల్లగాఁ
జక్కఁగ శుద్ధిజేసి భువిఁ సంతస మందఁగ విస్తరిన్ డాలిగా
జక్కని పాయసాన్నమిఁక చేతుల జుఱ్ఱఁగ నుంచి వారహా!

వెంకావధాని—[మఱియొకప్రక్కనుండి ప్రవేశించి] ఏమిరో! మధ్యాహ్నభోజనంబు లింకను మఱవునకు రాకుండెనా యేమి?

సుబ్బా—రాదటరా? మఱి, ఆపప్పు, ఆనెయ్యి, ఆకూరలు ఏవ్ [అని త్రేణిచి] ఆహా! ఏమి వంట! ఏమిరుచి! ఏమిదాతృత్వము!

వెం—మఱి యీసాయంకాల మైదుగంటలకే బంతియే ను ట్లు వినెదవు మఱల?

సుబ్బా—అయిదుగంటలకైన నేమిరా? ఆమామిడి, పనస, యరఁటి, నారింజ ఫలాదులతో నిండియుండు విస్తరికడఁ జేరుసరికి కడుపు నెలితి గా వచ్చె యుండునా?

వెం—ఆ-అదియుఁ గాక మరల మనము రమ్మన్న వచ్చునవి యా యేమిటి? అజయంతి జగన్మోహనులు కారడవుల నిడుములు పడ నడచు వారలు కారే

సుబ్బా—ఓహరా! అప్పుడే యిదేమి విపరీతమురా? ఇదెక్కడి న్యాయమురా? మనము పుట్టి పెరఁగి యీ యిలాతలమున నిట్టి యన్యాయము కని విని యెఱుఁగుదుమురా?

వెం—ఏమి?

సుబ్బా—

చం॥ పరుఁడెవఁడైనఁ జేయుటకు ♦ బాల్యముఁగాకది కానితండ్రి యీ
సరసిని గూఁతుఁ బొమ్మనిః ♦ సంగతి వింటిమె కంటిమే కటా!
వెం—ఎఱుఁగక పల్కెదేల యిటు ♦ శేమియుఁ గారణ ముండకుండునే
సరసిజజన్ముఁడిఁ విధము ♦ చానకు వ్రాసినఁ దప్పునే సఖా

సుబ్బా—[కోపముతో] ఛీ! నీవెన్ని యన్న నను ముష్టాత్ముల కిది బిడ్డ వీరు బంధువు లిది సత్య మిది యసత్యమిది న్యాయ

బుద్ధి యన్యాయ మను తలంపుండదుగదా! కీర్తి నపకీర్తి నైనం దలంపక విత్తమునకై యుకరిం దత్తర పట్టిన నాయనునిటారక పోవు నని శాంబోలు చిరి యీగాహా. ముందు మున్నెన్ని జన్మము లెత్తినను సరే యీపడంతి యే దృతిని మాత్రము కట్టి కుడుపకపోదుసుమా! పాపము!

తే॥ గీ॥ తల్లికి నయ్యకు సోదరి ♦ తలంచ నున్న
యన్నదమ్ములా యంతకు ♦ మున్నె పేరు
వెనుక చెప్పుచు లేచు నుమా ♦ దనకుంబోకం
యక్క కూకరుచే బాపముగను ♦ గట్టుకొనిని॥

వెం—ఇంతకు నీ యుద్దేశ మేమని?

సుబ్బా—ఏమంటావా? ఇంతవాడను గారాబముగ జూచుచుండెను గాని యిట్టి కృత్యము లెఱుంగడు. పోనీ సవతితల్లిచేత నేమా యనుకొన్ననైన గాదు. ఇది నేమని యనుకొనవలెను. నిశ్చయముగ సీతని కూగ్రహము లెంతయు ఘనమును తెలిసినది యిల్లు చేయించుచుండె నే గాని వేరుకాదు. ఇతడిడివఱకెంత సుగుణుండనిపించుకొనియెనో యిప్పుడంత దుర్గుణాలవాడనిపించుకొనుచుండె. తనపూర్వార్జిత కీర్తి నశింప నిట్టి యపకీర్తిని లోనగుచుండను గాని వేఱుకాదు.

వెం—ఔను. నీవు వచించెడిదియు నిజమే! ఎంను గీవనుంచు రహస్యమే నెఱింగింతు నాలంపుము. ఇవి యన్నియు నిమె పురాకృతకర్మములే గాని వేఱుగావు సుమీ! పచ్చివాండా! వారు చేసిరి మేము చేసితిమి యను వెఱ్ఱిబ్రమలొందుటయే కాని మంచి చెడ్డల నిమానును సులు చేయ నేర్తురటరా!

సుబ్బా—ఏమి? ఇది నిక్కముగ దైవప్రేరణమే యందు వేమి?

వెం—ముమ్మాటికి యింకను నందుకు సందేహమా?

సుబ్బా—అది నీవెట్లెఱుఁగుదువు?

వెం—నాకెట్లు తెలియునా తెలిపెద వినుము. నిన్నరేయి నే నాతనితో నొకసంగతిఁ బ్రసంగింప నరుగు నప్పుడు నాతఁ డొంటరిగ నింట నొకచోటఁ గూర్చుండి తనలోఁ దాను దలపోయుచుండెను. నే నా మా-...గు నుండి వింటిని.

సుబ్బా—ఏమని?

వెం—పాప మాతఁడా సుందరి పుట్టిన వెనుకఁ గాలజ్ఞులఁ బిలిపించి యాయు రాయురారోగ్యముల నడిగి వారిట్లు

చం॥ జనవర! యేమి చెప్పుదుము చందనగంధి మనోహరాంగి యె
న్న నెడమకన్ను వస్త్రముల నాతిన పుష్పము చిచ్చు సంతతిన్
ఘనమును రణకేళిఁ గాంచనము న్నిరసించునట్టి యీ
గుణమణి దుష్టలగ్నమునఁ గూర్ఖుని దా జనియించి యుండెఁగా॥

ఉ॥ దానను జేసి యీపె వసుధావరచంద్రమ! యెన్ని యేఁడులే
స్థానమునందు నున్ననట సౌఖ్యము గల్గదు మాతృపోషణ
మ్మొయ్య నిను శాత్రవుత్తెలిచి యీరెడఁ బాపు దురంత నాపసు
...ని బెండ్లియాడి ధవుఁడయ్యెడి వాఁడు విశేష బాధచేఁ
గానలయందుఁ గష్టములు గాంచును గాంతుఁ బిమ్మటన్॥

ఎట్టులైనను దండ్రి కాపురఁ బరితాపంబున నయ్యో! ముద్దుబిడ్డా! నే నుండఁగ నే నీ కిట్టి యాపదలు తటస్థించె మీఁద నెట్లగునో యని తలపోసి తలపోసి చింతిల్లుచుండెను. వేరువారి లేరయిన దుర్మార్గమవ లంబింతురు గాక కన్నతండ్రి కల్గుంచునా?

సుబ్బా—కటకటా!

ఉ॥ శోకము జేసి పిమ్మటను • శోకముతో ముదమందు తల్లినిం
గూడ గలంత జేసి యది • కుండము వాలదటంచు నాపెను
న్వేడుక లెల్ల బాపి యతి • వేదనలందున మున్గ వ్రాయఁగాఁ
బాడియె మాననంబున న • బాపమటంచుఁ దలంపవే విధీ॥

మిత్రమా! ఒకవేళ వరించు యుక్తి వ్రాసినను కొనుము. విసిక్తైన రివ్వంతికరుణ యుండఁగూడదా? ఆ ధనాఢ్యులను సైతము పుష్పహాస వీరి మన మెల్లొప్ప వి ఎంతనే మట్టి రాతిగుండెనైన నీటు చేయు నితలంపాతిస కేల జనించె? ఎంతకును మూలము ధనము.

మ॥ ఇదయన్యాయమె యుగ్దన్యాయమిది యే • మీకూ నాకూ గాడదా?
యిదవిన్న న్నగరేమి? బంధువులుగా • రేవిరలం చుక్కుప్రం
జదలొంద్దలపోయఁ జాలఁడు గదా • యింతేని హా! యింతకే
మిదనో! కారణమాధ ంబు సుము సి • నేలా పల్కెదనే నతిగతీ॥

ఆహా! దురాశ యుత్పవివేకనైన క్షణములో వివేకి నొనర్పఁగదా!

వెం—చెలికాడా! అది గాదు వినుము. ఈ తరుణీమణి క్లులైన నిక్కట్టులు దప్పవుగదా! అట్టియెడ నీ రాజ్యంబును వీరియొనుండెనేని యేమైన నపహరింతురేమో యను భీతిచే నిట్లడిగి వెడల నడిపించుచుండెనని నాయుడుందఁ దలంతు.

సుబ్బా—అంత దయగలవాఁడైన వారి నావల కంపుటేల? అంత యాశగల వాఁడైన నా రాజ్యము తానే గ్రహించి వారి నింట నుంచఁ గూడదా?

వెం—నేఁ జెప్పియుండలేదా యాపె కొన్నినాళ్ళచ్చట నుండిన నచ్చటనే చిక్కులని?

సుబ్బా—సఖా! ఇడుములు గుడుచుట నిశ్చయమని యెట్లు తెలియుట?

వెం—అయ్యో! ఆతని సతీమణి దిగికేగుటయు రాజ్యసంపదల కాతెఁడెడ్డమై యిడుములు పడుటయుఁ దార్కాణము కాదా?

సుబ్బా—ఔరా! ఇఁక నాతని నన్న నేమి ఫలము? ఓదయామయా! పరాత్పరా! రమామనోహరా!

మ॥ ఇదిన్యాయంబొకో? యూఱకుండెదవనీ వేవేళ నిన్గొల్వ నో
సదయాత్మా! మదిజాలి బొందవయొయా సాధ్వీమణి న్బ్రోవఁగా

వెం—ఓయీ! నీకుఁ జెప్పినదంతయుఁ జెవిటి ముందుఁ సంకూదినట్లాయె

పద యీపాటికిఁ గట్టిపెట్టి తగవా పల్కంగ నీరీతిగ
న్నుదుటన్ వ్రాసినవ్రాత దీయుదు మనే నున్నీవు చింతించియున్॥

(అని తీసికొని పోవును. యవనిక పడును.)

ద్వితీయాంకము: ద్వితీయరంగము.

(స్థలము: విక్రమసింహుని యంతఃపురము.)

[చిత్రరేఖ, మంజువాణి, జగన్మోహిని, తలపట్టి విచారించు విక్రమసింహుఁడు గాన వత్తురు.]

చిత్ర—(తోడి చెలితో మెల్లన) చెలియా! మన మెంత యనుకొంటిమో యంతయు నయ్యె.

మంజు—అయ్యో! దయ్యమా! ఇంతవర కభిలభించిన రాజాగ్రేసరుఁ బాణిగ్రహణమొనర్చి మా చెలి యిడుములు కడముట్టినా

యని వేయి విధంబులఁ దలపోసి సంతోష సాగరంబున నోలలాడు మమ్ము నిప్పట్టున నీ విచారపారావారమునఁ గూలఁ ద్రోసితివా?

చిత్ర—ఇంతకు దైవజ్ఞుల పల్కు లబద్ధమగునా? (నిట్టూర్పు విడిచి) ఆహా! సహస్రజన్మము లెత్తినను మన కిట్టి సుగుణసౌందర్య సతీమణి లభించుట సున్న. ఇది మహాపాపపరిపాకంబే.

(ఇరువురి సంభాషణ మంత్యమగును.)

జగ—తండ్రీ! ఏల యిట్లు విచారమగ్నుండవయ్యెదవు? చింతఁ గ్గయుంచుము.

విక్ర—శా॥ హా! నాముద్దులబిడ్డ స్త్రీజనమణీ◆హా! నాజగన్మోహినీ
యేనాఁడు న్నినువీడి యుండుటలయా◆యెంతేని యున్నేరఁగా
యీనాఁడా విధి నిన్ను బాపఁగను నే◆నీక్షించుచుండన్గటా!
యీ నాఫాలమునందు వ్రాసె నిఁకనే◆నెట్లుందు నాజీవమా

జగ—అయ్యో! జనకా! ఏమిట్లజ్ఞానివలె నాడుచుంటివి? ఒకరి సుఖదుఃఖములకు వేరొకరు కర్తలు కారు గదా? అదియుఁ గాక,

ఉ॥ వంతల మించి ఫాలమున◆వ్రాఁతల నెంతటివారినైనఁ గా
సంతయు వ్రాలు దాఁటఁ దర◆మానొకొ

విక్ర— అయ్యయొ రాజరాజశ్రీ
మంతుని జేతువొక్కక్షణ◆మాత్రన భిక్షుగ భిక్షునట్టె శ్రీ
మంతుని జేతువౌర! నిను◆మాటికి మెచ్చఁగ వచ్చుఁగా విధీ॥

తల్లీ! నీవెన్నియన్న నిన్నొడఁబాసి యుండుటెట్లు కొంతకాల ముద్యానవనమున నీవున్నఁ దోట్రుపడు నేను నీవు కానలఁగష్టజాలాస్పదమై కొన్ని యేఁడులు గడపెదవని తెలిసియు నెట్లు పరితపింప కుందును.

ఉ॥ అందముగా నొనర్చి సర◆సాన్నములన్ భుజియింపఁ బెట్టుచున్

సుందరమైన మాటలను ♦ శోకము మాన్పఁగఁ జేయుచు న్సదా
ముందున నిల్వ నీవు కడు ♦ ముచ్చటలొందెడు నిన్ను బాసి యె
ట్లుండునిఁ కేదిమార్గమయొ ♦ యోమెయిఁ బ్రాణము లెట్లు నిల్పుదున్॥

జగ—తండ్రీ! నీవిట్లు ప్రాణంబులు వోనాడెదనన్న నే నేమి యందు. నాకష్టసముదాయమునెల్ల భరించి నీశక్తి యున్నంతపర్యంతము నన్ను జేపట్టి రక్షించితివి. నేఁడో నీతరము దప్పియున్నది. ఈ వ్రాఁత నానుదుట వ్రాసియున్నది. పోనిమ్ము పూర్వము

ఉ॥ తిమ్మెడఁ బాయు సౌఖ్యములు ♦ దారుణకానన భూములందు క
ష్టమ్ముల నొందు ద్రౌపదిని జానకిని న్దమయంతిని న్సితా?
యుమ్మలికంబులం దొలఁప ♦ నోసిరె తండ్రులు కాన వీటికిన్
గ్రమ్మఱ వచ్చుదాఁక నెద ♦ ఱాయినిఁ జేసి స్మరింప మానుమా?

విక్ర—కట్టా! ఎన్ని యిడుములు భరియింపవలసె?

చ॥ ఘనమగు రాజ్యసౌఖ్యములు ♦ గాంచనరత్నలసత్కిరీటమున్
జనములు వాయనోర్చితిని ♦ జారుసుగాత్రిని న్యాయశీల నీ
జననిని బాయనోర్చితిని ♦ శత్రులు పాఱఁగఁదోల నోర్చితిన్
నినునెడఁ బాసిమాత్ర మిఁక ♦ నేనుసహింపఁగఁ జాలనే సుతా.

జగ—నాయనా? సర్వజనాహ్లాదమగు పురుషధైర్యంబు నెడఁ జేసి బేలవైననే నేమనఁగల? దైవము త్రిప్పుడుల కోర్వక తోసినే యుటకు మన వశమా?

విక్ర—నాయనుఁగు కూతురా? రాజ్యచ్యుతియైనను భీతిచేఁ జేయి సేత మీరాష్ట్రింబూడఁ బెఱుకుకొని మిము వెడల నడువనయ్యె. ఇంతకన్న నెక్కుడు దుష్కార్య మీభువలయంబునఁ గని విని యుందుమా?

జగ—తండ్రీ? అల్లదె! కనుంగొనుము! చండకర ప్రభాకరుండు తీక్ష్ణ వీక్షణంబులు ప్రసరింప మాని ప్రతీచీవనితాలలాటంబున సిందూరతిలకంబు చందంబున నున్నవాఁడు కాలాతీతంబగుచుండుటచే వేగిరింపవలసి వచ్చె. మున్నెన్నఁడు నిన్ను వీడి యెఱుంగనైన నిప్పట్టున [అను వర్ధిస్తుని]

విక్రి—(దుఃఖమాఁపఁ జాలక)

చ॥ కినుకను బొందకమ్మ ననుఁ ♦ గించునుగా మదినెంచకమ్మ వి
జనతఁ దలంపకమ్మ యిఁకను ♦ చచ్చెడినో యని దీర్ఘచింతలో
మునుఁగక యుండుమమ్మ కను ♦ మూసియ కాలము పుచ్చుమమ్మని
కొనరుతు రేని కష్టముల ♦ నుక్కుఫలాయెడ విష్ణుపాదముల్
మనమున నుంచుమమ్మ ధృతి ♦ మానముజ్జ్వస్తిని బెట్టుమమ్మ నా
యనకయి యోడ్వకమ్మ నిల ♦ యంబు రయంబునఁ జేరుమమ్మ మీ
దను ద్వర నీకుమారుఁడగు ♦ దక్షునిఁ గోడఁ దిలోదకంబుల
న్గొనకొని యిమ్మ

జగ—హా! పితా! అసమాన్యరూపతేజోధివిలాసపరాక్రమోపేతా! పురుషసింహమా! (స్మృతి తప్పెను.)

విక్రి— నాపయిని ♦ గోరికలక్ష విడనాడుమమ్మరో!

జగ—(లేచి) అనఘ! యిదేమి నన్ను ♦ భువినార్తను జేసి వెవీడిపోదువే

[చరణంబులపై వ్రాలుచున్నది.]

విక్రి—లెమ్మ లెమ్మ నాయమ్మా! నీకు మఱింత దుఃఖభాజనములగు పల్కులను బేలవుచు, నిదివఱకిట్టి యాపదల నెఱుఁగని దానవును గావునఁ జెప్పుచుంటి.

జగ—కనుమివి కష్టసౌఖ్యములు ♦ కావడి కుండలు గావె కాన నో

జనకి యిన్ని సౌఖ్యవల • సౌఖ్యము గాంతువు

విక్ర— ఇఁకేటి సౌఖ్యముల్

జగ—అయ్యో! నీవే యిట్లన్న

వెనుక నిఁకేరు మాకు

విక్ర— అరయ • జేలవు దైవమె సాయ మింకను౯

గానముల బ్రోగు సౌఖ్యములు • కూర్చెడి నీసుకుమారుఁడుండఁగా

వనటమునుంగనేల

జగ— పసి • వారల నోంటిని పీడి పోదువే

విక్ర—(తనలో) కట కటా! నాపుత్రికారత్న మింకను నాపై బాళి వీడకున్నది. నన్ను నిలువెల్ల దహించు ఈ నా లోని కష్టమె ఱుంగదు. నేనేమో ప్రాణపరిత్యాగము నిశ్చయించుకొంటి ననుకొనుచున్నది. హా! హతవిధీ! నానోటనే యీమెకు నూరడింపు పల్కులు జెప్పింప నుంటివి గదా! (ప్రకాశముగా) బిడ్డా! భూమిపై ఋణము చెల్లకయ యేరును జావనేరరుగదా? దైవ మొసంగిన యాయువెన్నాళ్లు యున్నాళ్ళిట్లుండవలసినదే. మూఢు లెఱుఁగియు బలుతెరఁగుల నోటికి వచ్చినట్లెల్ల బ్రేలుదురు. కొందఱెఱుఁగమి నాతఁ డిట్లు చేసెఁ జుమీ యందురు. కాని కల్లనిజములు లాభనష్టములు దెలియ నేరరు గదా?

జగ— నాయనా! ఎవ్వరేమనుటకు నీయందక్రమమేమి.

విక్ర—ఉ॥ ఆకరమేమి లేదనుచు • నాడుచునుందురుగా దెభూజనుల్

జగ—నిలుకడమీద నిజమంతయుఁ దేటపడును. మఱియు,

లోకులు కాకులో యనిరి • లోపము లేదటులన్న మాత్రనే

నీవు కలఁతవడక ధీరమానసుండవై యుండుము.

విక్రి — బిడ్డా!

వ్యాకుల మొందువాఁడనొకొ • యజ్ఞులెఱుంగమి నేఁడిసంతనే
యాకటిచేల్పుఁ బుణ్యమయు • నార్తిశరణ్యుని బుణ్యనెంచెదన్॥

జగ — (తనలో) ఎన్నఁడు లేని నామానసంబున నేఁడేమియో యాందోళన ముద్భవించుచున్నది. ఇఁక నాతండ్రిని జూచు భాగ్యము నాకున్నదో లేదో

చ॥ ఘనకులజుండు, మేదకుఁడు, • కల్లలనాడెడివాఁడుకాఁడు, పా
వనచరితుండు, పెద్దలను • భక్తిని గొల్చెడివాఁడు, బీదలన్
గనుఁగొనఁ బ్రీతి నాదరణఁ • గాంచెడివాఁడు, జితేంద్రియుండు, వీ
నిని బెనుబాములనుండి త్వర • నిర్జరులార! విముక్తుఁ జేయరే!

(ప్రకాశముగా) తండ్రి! మంత్రి భటవర్గంబుతోఁ దన ప్రయాణంబు దెల్పనేగిన మస్మనోహరుండరుదేరు సమయమయ్యె. వేయేండ్లు చింతించినను వారిజాసనుని వ్రాఁత తప్పింప వారి వీరి వశముగాదు. ఎట్టులో శోక మాపుకొనుము.

విక్రి — ఇట్టి క్రూరకర్మునకింకఁ జింతయా?

ఉ॥ పున్నమచందమామ సరి • పోలెడు నీ ముఖమందుఁ జూపి యా
వెన్నెలనవ్వు వే పరెఢ • విల్ల జలావృతమైనకన్నులన్
జెన్నగు కల్వపూల్వగపు • చీఁకటి పోఁ గృపఁ గేలుదోయి దోరి
హెన్నను గాఁగిలింపు మిదె • యే తుదికౌఁగిలి ముద్దుకూఁతురా॥

[ప్రవేశము — జయతుఁడు, సుబుద్ధి.]

జయం — అమాత్యశేఖరా?

ఉ॥ పిన్నటనాఁటనుండియును • బేర్మను బెంచిసువిద్యనిచ్చి నే
మొన్నను రాజ్యమివ్వఁగను • మోహినికన్నను జూపనయ్యయో!

క్రొన్ననవిల్తుకోల్తలనుఁ ♦ గోల్పడి మామకు సర్వమిచ్చి తా
నెన్నక నాదు వాక్యముల ♦ నేగెనటంచెదనెంచఁ బోకుమా?
సుబు—ఉ॥ ఏలతలంతునట్లు వసు ♦ ధేశ్వర! ఏఁదెలియంగఁ జాలనే
కేలను నిన్ను నెత్తి తిల ♦ కించుచు సాఁకిన దాదిగాఁగ నీ
మేలిగొనంబులన్ రవిని ♦ మించెను తేజముశక్తి యుక్తి నీ
వీలను గష్టపెట్టుము ని ♦ లింపుల చెయ్యములెంచుచుంటిఁగా !
జయం—ఇఁక నావచనంబులుగా బ్రాహ్మణోత్తముల కెల్లరకు
ఉ॥ ఇంతలు పుట్టి నేటి కయొ! ♦ యీతని తండ్రి జనాళి నెంతయున్
సొంతపువారిఁ బోలెఁగని ♦ చొచ్చుల స్వర్గముఁ గుజ్జచేతిలో
నంతయు నుంచ నీతఁడవి ♦ యన్నియుఁ బోవిడెనన్ దలంపు మీ
స్వాంతములందు పీడనయి ♦ సాగిలి మ్రొక్కి తిరించుఁ దెల్పుమా
అనంతరము
తే॥ గీ॥ నన్ను సర్వకాలంబెద ♦ నమ్మి కొల్చు
భృత్యకోటికి ముదమందు ♦ వీటివారి
కెల్లరకు రాజు తన కృత్య ♦ మింతయు నొన
రింపఁడని తెల్పి నన్ను క్ష ♦ మింపుఁ డనుము.

మఱియు నీకడసారి పల్కు లాలింపుము సచివాగ్రణీ! అత్యంతానురాగమున నా జనకు సేవించి యాతఁడు చనిన వెనుక సత్యవ్రతమునకుఁ గట్టువడి నను వృద్ధిపొందించి రాజ్యాభిషిక్తుఁ జేసిన యనురాగమునే యిఁక నీ నా మామగారి యెడఁజూప నామనవి.

సుబు—హా! విధీ నిన్నేమనవచ్చు (అను నర్ధోక్తిని)

విక్రి—నాయనా! మార సుకుమార శరీరా?

ఉ॥ నేమము వీడి భ్రాంతిమయి ♦ నీ ధనరాజ్యములన్ గ్రహించి ని

న్యాయములు బెట్టనెంచిన క్రూ ♦ పాపహీనుండను, శౌర్యశూన్యుఁడ
న్యాయమరుఁడన్, విపక్షుఁడను ♦ బాపుఁడ, హీనుఁడఁ, బల్కరింపఁగా
మోమోటు చెల్లు

జయం——(విస్మయమున) అయ్యయ్యో యివియేటి మాటలు!
మామ మము ♦ ముంతువె దుఃఖమునస్మరింతగన్

విక్రి——కట కటా! ఈశ్వరా!

ఉ॥ అల్లుని గూఁతుగీమునకు ♦ నర్మిలిఁ దోడ్కొనివచ్చి సొమ్ములన్
గొల్లలుగా సదా యొసఁగు ♦ కోవిదులుత్తములున్న వారలి
ట్లల్లునిరాజ్యసంపదల ♦ నన్నియుఁగైకొని కానలోనికిన్
బిల్లను గొంచుపొమ్మనిన ♦ వెంగలి మామను గంటిమే భువిన్.

జగ——జనకా? అయ్యది మాయందలి కరుణాతిరేకంబునం గాని ద్వేషంబునం గాదు కదా?

జయం——(తనలో) నెచ్చెలీ! నిజము పల్కితివి. (మామగారితో) మామా! మీకింత విచారమునకుఁ గారణము మే మరయకుంటిమి.

ముఖారి రాగము: రూపక తాళము.

విక్ర—హా! ననుఁబోలు క్రూరులే ♦ రైనను నిలఁగలుగువారె ॥హా!॥
మనెదనెట్లు భూతలమున ♦ వనితా ♦ మణితోఁ ♦ జని-ఘన-
వనముల ♦ వనట-మునుఁగ ♦ మనమునొసఁగి ♦ పనిచియు॥ హా!॥

జగ—హా! ననుఁగొంతకాలము-నీ- ♦ మానసమున మఱవఁదలఁతు॥హా॥
ఏ-మనుకొన్న నేమిఫలము ♦ జనకా-జని కా ♦ నన-మున-
వనటను ♦ మునుఁగు-మనుచు ♦ వనజ-భవుఁడు ♦ వ్రాయఁగ॥ హా!॥

చిత్ర——ఔరా! కన్నతండ్రి కడుపుమంట!

జగ—(చెలులకడ కేగి) ప్రియసఖులారా! ప్రాణంబు లొక్క
టిగ మెలఁగు మిమ్మోడఁ బాయనయ్యె. విధికృత మలంఘ్యమేగదా!
అయినను,

ఆ॥ వె॥ కాఁక లోన నున్నఁ ♦ గష్టంబులో నున్న
బట్టణముల నున్నఁ ♦ బల్లెనున్న
మీస నేస్త్రిలార! ♦ మిమ్ము నే మఱవను
గాన నాయెడఁ గృపఁ ♦ బూనరమ్మ.

హిందూస్థానీ భైరవిరాగము—రూపకతాళము.

చెలులు—ఓ సఖి! సఖి! సఖి! మము ♦ బాసి పోదువే-యెంత-వంత-
చిత్రి—దోసమేమి ♦ చేసియుంటె ♦ గాసిపెట్టఁగా ♦ శ్రీశా-ర-మేశా-
యీసునఁగ జెలిగ- 1
మంజు—ఫ్రాతచరిత ♦ నీతరసం ♦ ప్రీతిఁజూడవా ♦ ధాత-వీత-దయుఁడ
నైతివా- 2
జగ—కోరిమున్నొనర్చినయీ ♦ నేరములకు ♦ వారి-పిరి-దూఱు-మేర
నారనాక్షిరో- 3
చిత్ర—ఏరమాధవా ♦ ఏరమాధవా ♦ అరయవేమొ ♦ య్యారి-నారినిన్

జగ——ఆహాహా! సఖులారా! ఇది యేమి?

తే॥ గీ॥ ఓరిగాలిలోనను దీప ♦ మునుంచి స్వామి!
నీ మహాత్వము చూపు మ ♦ నిన విధంబు
ఫాలమునఁ బ్రహ్మ వ్రాసిన ♦ వ్రాఁత లెఱిఁగి
మీర లేరీతి నడలుట ♦ నారులార!

మరియు మంజువాణీ?

చ॥ అమవసపున్నమల్ భువి ర ♦ యంబున వచ్చుచుఁ బోవుచుండవే
కమలదళాక్షి! కష్టములు ♦ కాఁపురముంమునె లేక భూజనుల్

క్రమమును దప్పకుండకల ♦ కాలము సౌఖ్యమె కాంచుచుందురే
బ్రమయుచునుంటివో సకియ ♦ పైఁగల ప్రేమను బల్కుచుంటివో.

మంజు——చెలి! నీవింత గాదఁక నింత చెప్పుము.

జంజూటి రాగము—ఏకతాళము

ఏవిధమున సి ♦ వేగిర పమ్మాట ♦ జీవము నిల్పుదుమో
పావని!-దైవం ♦ బీ వసుధను మ ♦ మ్మేవిధి నుంచునో హా!

చిత్ర—నిను నెడఁబాసి ♦ నిమిసముయుగమా ♦ మనుటయె భారంబౌ
వనజసముఖి! ని ♦ న్నెయమునఁ ♦ గనుఁగొను ♦ కనులెటులుందునో హా

జగ——సుధీమణులారా? సర్వమెఱింగియు నింత యేన్నా!

చిత్ర—సీ॥ శ్రీలెడఁ బాసినట్టి ♦ చింత నే దింతి ని
న్నెడఁ బాయుటకు నింత యేడ్వనయ్యె

మంజు— సింహేంద్రమధ్య! నీ ♦ స్నేహంబు నెడఁ జేసెఁ
గరుణ దైవము నీడి ♦ కఠినుఁడగుచు

జగ— కల్యాణులార! యే ♦ కార్యంబు మీరిట్లు
కనులనీరు వగద ♦ గాగ నేడ్వ

చిత్ర— భూపాలపుత్రి! నీకు ♦ భూపుర కిచ్చి మి
మ్మేగుమను నటంచు ♦ నెఱుఁగ మకట!

మంజు—తే॥గీ॥ శ్యామ! నిను వీడకుంటకు ♦ నోమమయ్యె!

జగ— తోడిసకియల మిము నేఁడు ♦ వీడ నయ్యె

చిత్రి— మోహనాకార మరయక ♦ మోదమున్నె

జగ——అయ్యో! తడవగుచుండె నాకునై కాఁబోలు నా నా థుఁ డెదురు చూచుచుండె.

కీరవాణి! క్షమింపు నా ♦ నేరములను.

(అని పోఁబోవ మంజువాణి)

మంజు—జగన్మోహినీ! ఈ నా తుదివాక్యములు నా జ్ఞాపకార్థమై నీమనమునఁ బెట్టియుంచుము. సావధానవు గమ్ము.

ఉ॥ తానములన్ జపంబుల వ్రతంబుల నెన్ని యొనర్చియున్న న
ద్దాన ఫలంబు లేదు వసుధం బతిపాదములన్ మనంబునన్
మానక కొల్చుచుండి తన మానము గోవిడకున్న స్వర్గమా
మానిని చేతనుండు వినుమా కనుమా జనుమా సుమాంగినీ॥

చిత్రి—(అనంతరము చేఁబట్టి జగన్మోహినిని నిలిపి) మఱియు

ఉ॥ మానమె కల్పభూరుహము మానమె నారికి పెన్నిధానమున్
మానమె శోభనీడయును మానమె రత్నసువర్ణభూషలున్
మానమె నిత్యమానసఖ్యము మానమె యాపదనోర్చుదిట్టయున్
మానమె మోక్షదాయకము మానమె సర్వము మానినీమణీ!

జగ—ప్రియసఖులారా! మీ దివ్యోపదేశంబుల నా మానసకరండంబున నెల్లప్పుడును భద్రపరచెద. పోయి వత్తు.

జయం—మామా! ఆజ్ఞయిండు. మంత్రీ! పోవుచు నుంటి.

జగ—తండ్రీ! నెచ్చెలులారా! ఇదె మేమరుగుచుంటిమి.

(జయం—జగ—పోదురు.)

(అందరు వారివైపున దృష్టి నిగిడించి)

ముఖారి రాగము: రూపక తాళము.

పోవుచుంటిరే పుణ్యాత్ములార! కాన కీరు ॥పో॥
మా-జీవములనెల్ల-గొం॥పో॥
జీవచ్ఛవంబులుగను జేసి మమ్ము విడిముడిపడి ॥పో॥

విక్రి—హా! సతీపతులార! మా యాసలెల్ల నీఱు జేసి
గాసిపడి వికాసముడుగ హా! హా! హా! హా!(మూర్ఛ పోవును.)

ఇది ద్వితీయాంకము.

శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము.

ద్వితీయాంకము—ప్రథమరంగము.

[స్థలము:—శ్రీగిరపుర ప్రాంతమున నున్న సరస్సు.]

(ప్రవేశము—జయం, జగ.)

సంధుకమాచి రాగము—రూపకతాళము.

జయం—కానలోనన్ • గాసిపడక • గానను జేకొంటి • కాంత! ॥కా॥

జగ—ధనమును • దనమున్ సుఖమున్ • వేరు జేసి హా! ॥కా॥

అయ్యో! సైరించితివా • చయ్యన వెతఁ జిక్కితివా

జయం—మానినీమణీ! యదెల్ల

జగ—మానవతిలకా! అనుభవ

నానుదుటవి వ్రాఁత లిట్లు

జయం—నన్నెటు త్రిప్పనీను వ్రాఁత

జగ—నన్నుఁ గూడి యుంట చేత

జయం—చక్కెరబొమ్మరో! నమ్మను

జగ—నిక్కము పల్కితి నింకను • పెక్కులేటికే ॥కా॥

ఎన్నిబన్నముల నున్న నేమి? నిన్ను నాయండ నుండ నిచ్చె

నాయందఁ జవాహానుంతు నాకంతియే చాలు.

జయం—కలికీ! ఒక్కచోఁ గూర్చుండనీక కొండ బండలం దిప్పుచు నాహారమిడ నశక్తుండవగు నావలని ప్రయోజనమేమి నీకు? చెలియా? అలసినటులుంటివి యీచెట్టుకడ నించుక విశ్రమింతువు గాని రమ్ము (పోయి కాసారముదరినున్న చెట్టుక్రిందఁ గూర్చుందురు.)

జగ—మానవాధీశా! సమస్తమూలాగ్రి మెఱింగియు నీ విట్లన్న నే నేమి నుడివెద. అయ్యో! అడవినడయాడ నీవు సన్నొనర్చ లేదు కాని నేను సన్నొనర్చితి. దానికేమి? ఆహారములనడఁ జేత నేమియు లేదని విచారింపకుఁడు. నాతండ్రికడనుండి నేఁ గొనివచ్చిన వరహాలలో నింకను గొన్ని వరహాలు నాచే మిగిలియుండె. ఈనాణెములచే నన్నాళ్లు పొట్టఁ బోసికొందుమందురా యందునకే నొక్క యుపాయ మెంచెద నాలింపుఁడు. వీనిఁ గొని రేపకడ మీరీ పట్టణముఁ జొచ్చి మేలైన పట్టుగుడ్డను, సరిగను, ముత్యములను, జిత్రవర్ణంబులు నిర్మింప వలయునుపకరణములను, దెచ్చితిరా నేనొక శృంగార కంచుకిను నిర్మింతు. మీరది హెచ్చువెలకు దానినమ్మి మనము కాలము గడపుదము.

జయం—మానినీతిలకమా! వచనాతీతమగు గుణములకుప్ప నాయొద్ద నుండ నాకొక కొఱంతయుఁ గలుగదు. ఉదయమున సట్లు గెయునర్పవచ్చు. నీవొక్కింత నిదురబొమ్ము.

జగ—(భూమిపైఁ బరుండి) జీవితేశా! ఆయాసమున మేను వంచితినే గాని నాకు నిదురరాకుండె.

జయం—(తనలో) ఏమి? కడుబడలియున్న యీపడఁతికొడ లెఱుఁగని నిదురరావలయునే యెందునకు రాదయ్యె? (ఆలోచించి)

ఔను చిత్తము మిగుల తత్తరిల్ల మనోవ్యథాయత్తమైన యుత్తమాంగి కిట్లనే గదా! కాని మిన్నాపెకీ సరోవర సౌందర్యాదులనైన వర్ణించి చిత్తశాంతి గొనర్చెద. (ప్రకాశముగా) సుందరీ! జగన్మోహినీ!

ఉ॥ ఆరయుమందు నాఁడు కల • హంసల సొంపును విచ్చుచున్న క
హ్లారచయంబు సొంపును మ • దాళులు వోవుచునున్న చందము
న్నీరము మీఁది తళ్కులును • నిగ్గులు దేరెడు పద్మ పత్రముల్
నీరజనేత్ర! యేరికి జ • నింపదు మోదము దీనిఁ జూచినన్.

ఆహా! ఏమి యీసుధాశరశ్చంద్రుని తేజము!

శంకరాభరణరాగము—ఏకతాళము.

తుంగ • భంగ-చయ-ముంగలిగించిని • సింగము ఒక్కడి • సంగసయా
యంగ-జని-మామ-పొంగు • లంగనించఁగ నాతరమే!
నింగి • నింగల వాని కాంతులు • ముంగ • లంగనుపించునుగా ॥నా॥

జగ—(నిదురించును)

జయం—కాంతా! ఇంత సొబగున్న నేమి?

ఉ॥ జక్కవవైరి లోనలుపు • చాయ నశింపఁగరంబు లాశమై
మిక్కిలి జాఁపి నీ కళల • మిగ్రింగియు సంతతఁ దృప్తి జెంద కీ
ముక్కిరి రూపున న్గదిసి • మోవిసుధం గను గ్రోలుచుండెఁగా
ఇన్నిపాట్లు బడీసను
చిక్కెనె నీముఖంబు కళ • చిక్కెనె యాతని లోఁగళంకముల్.

ప్రియసీ! (అని పిలువఁ బలుకమి) ఈ మదవతికి నిదురపట్టినది. ఇఁక నేనుపరిమిష్టుండనై కాపుండెద (అని జగన్మోహినిని బాగుగఁ దిలకించి) మదిరాక్షీ! నీ కెంత దురవస్థ వాటిల్లెనే!

సీ॥ కుటిలత నీవగు ♦ కుంతలంబుల సరి
ళత బాహుదండఘుష్ఠ ♦ లంబులందుఁ
గను తెల్పు నీవు న ♦ ఖంబుల యందును
గాఢ నలుపు నీదు ♦ కచములందుఁ
చాంచల్యమును నీదు ♦ చక్షుర్యుగమునందు
మాంద్యము నీదు గ ♦ మనమునందు
శూన్యత నడుమున ♦ స్థూలత నీ యురో
జములను గటిప్రదే ♦ శముల యందుఁ
తే॥ గీ॥ కొంను పరిచుంచుపు నలు♦మోము సామి
నెన్నుదుట వ్రాసెఁ గాంబోలు♦నన్నుమిన్న
పెక్కులిక్కట్ల నిక్కాటఁ♦జిక్కి సొక్కి
సౌఖ్య మది లేక కుంగునే♦యక్కటకట!

మఱియు నెదుట వాణి నుంచుకొని నిను సృజింప మొదలిడిన మదోన్మత్తునకు యుక్తాయుక్తవివేచనజ్ఞాన మొంటుందునా! తన వికారము నడపించినట్లెల్ల నడచె. తొలిచెనగు లన్నియు నీయెడ మేళ్లై నీ సౌందర్యమునకు మఱింత వన్నెఁ దెచ్చె. ఈకట్టకడపటిది మాత్రము నిను పట్టి పల్లార్పుచుండె.

హా! నిర్భాగ్యజయంతి! నిన్ను పరిణయమాడి యీనవఫుల్లదంబురుహకోమలదళాంగి యనుభవించు సౌఖ్యము లివ్వియేనా! ఏమి! మనమా? హరిశ్చంద్రరామనలాదు లనుభవింపరా?

ఉ॥ నీతల నేఁడు క్రొత్తగఁ జ♦నింపఁగ లేదు జయంతి చూడుమీ
నీ తలఁ దన్ను భూవరుల♦నేకులు చెందిరి పెక్కుపాట్లు ము
న్నాతని చేతలన్

అని నన్నూరడించు చుంటివా? ఔ నదియు నిక్కమే !

(అని దైవము నుద్దేశించి)

విధి! య♦హా! బహుచిత్రవిచిత్రమ్మినా

తెరిముల్లాను నీదు పను♦త్రిప్పును లెవ్వరి కెప్పుడేదియో !

ఈ మేదిని నేవి నిలుకడయో నాకు గోచరము కాక యుండె. ఔరా! నిన్నటి యక్షాధీశతుల్యుని నేను భిక్షాధీశతుల్యు నొనర్చితివి. నా య భాగ్యమున కేమి నాయత్యంత సుగుణశీల, నాయంతఃపురోద్యానము న పఱంబట్టుశయ్య లందలరెడు బాల, యాలీల, నేల వ్రాల, జాలి మాలి, యెట్టు లీక్షింతు. హా! నూతనజాతరసాలకిసలయకోమలాంగి? చేయిడినంతనఁగందునదు నిన్నింగదూనందుఁ గానలందు నెన్నాళ్ళని త్రిప్పుచు నూరటఁ జెందుదు. అకటా ! దుర్భరము ! దుర్భరము !

(అని మూర్ఛపోవును.)

| తెర పడును. |

తృతీయాంకము: ద్వితీయ రంగము.

స్థలము: శ్రీనగరపుర రాజవీధి.

[ప్రవేశము: జయంతుఁడు చేత రవికలఁ బూనుచు]

బేహాగ్ రాగము: రూపక తాళము.

శ్రీనగరపుర♦శ్రీనిధులార!- నే నీ రవికను♦బూనితి నమ్మను ॥శ్రీ॥
వెలహెచ్చని మదిఁ ♦ దలఁపఁగ బోకుఁడి-యిల లేదిట్టి వ ♦ న్నెలు
గల రవిక ॥శ్రీ॥

ఆణిముత్యములతో ♦ నలరెడి దివ్య-మాణిక్యవాసముల ♦ రాణింపఁజే
యును ॥శ్రీ॥

అయ్యో! యిచ్చట దీనిఁగొని నిచ్చగించువారు కానరారు. ఒండు మార్గముపట్టెద. (అని పోవుచున్నాఁడు.)

[విపణివీధి—వైశ్యమందిరము— ధనపాలుని ప్రవేశము.]

ధన—బళిరా! జవసత్వంబు లుడుఁగక మున్నె ముప్పు గడియు ధనము కుప్పలుగ గడన సేయుమని కదా పెద్దల పల్కు. కావున నే దో యొక విధమ్మున (అని తలంచుచు నుండ జయంతుని ప్రవేశము)

జయం—శ్రీనగరపుర ♦ శ్రీనిధులార!-నేనీరవికను ♦ బూనితినమ్మను ॥శ్రీ॥
కలుములుగలిగిన ♦ కులకాంతలమది-పలువిధములరం ♦ జిలఁజేసెడినిది
దీనిపై చిత్ర్యముఁ ♦ బూనిహొగడచతు-రానన శేషుల ♦ కలవిగాదనుఁడీ

ధన—(జయంతుని స్వరము విని) అయ్యా! ఏమిటది?

జయం—ఆర్యోత్తమా! సరిగతివపూవులచే నలరెడి నీమేలిరవిక నే నమ్మదలంచితి.

ధన— అట్లనా? ఏది యిటులిమ్ము. (రవిక నివ్వఁబరీక్షించి కన్నులు నులుముకొనుచుఁ దనలో) అరరే! ఇది నిక్కముగ ముమ్మాటికి మానవమాత్రనిర్మితంబుకాదు కాదు కాదు. సురయక్షగరుడకిన్నరకింపురుషులకైన నిట్టి యసమానతేజోవిలాసరత్నకుసుమమణిభాశోభమాన వర్ణయుతానందదాయకంబగు కంచుకంబును నిర్మించుట కలవిగాదని నొక్కి వక్కాణింప వచ్చు. అహాహా! ఏమిది? చూడంజూడఁ గన్నులమిరుమిట్లుగొల్పు తేజఃపుంజము నలుగడలఁ ముంచుచు నాశ్చర్యాంబుధి నోలలాడించుచున్నదే! ఇది యెవ్వరిచే నిర్మితము? వీని కెట్లిది వచ్చె? (అని జయంతుని జూచి) ఈతని ముఖవర్చస్సును సామాన్య

పురుషుఁడు కాఁడని తెల్పుచున్నది. అడిగి చూచెదను. (ప్రకా) అయ్యా! ఇటు విశ్రమింపుఁడు. (రత్నకంబళము జూపును జయుంతుఁడాసీనుఁడగును.) మిమ్ము జూడ గొప్పకుటుంబములోనివారుగను రాచవారుగను నున్నారు. మీరిట్లు కాలి నడకనేల తిమ్మరుచుంటిరో నేనెఱుఁగవచ్చునా!

జయం—ఊరుజా! విను

తే॥ గీ॥ తారు దలఁచిన ట్లీధర ♦ ణీరమణుకు
మారుఁడను క్షత్రియుఁడను జూ

ధన—అట్లనా? మానవోత్తమా! మీ కేలు బడికి రాజ్యములు లేక పోయినా లేక శత్రుముఖంబునఁ బరాజితులై యేతెంచితిరా?

జయం—ఆర్యా! రాజ్యము లేక గాని యదిరిపోడి గాని కాదు
♦ మారుసన్న
యేరికటు లిఖియించెనో ♦ వారి నుదుటి
గిరలటు తిప్పుకొందునే ♦ యూరకున్న?

ధన—ధీవరా! అయ్యది సత్యమే. అయ్యా! మీరేకాకిగా యరుదెంచితిరా? కట్టా! విధివ్రాఁత లెట్టి వారికైన ననుల్లంఘ్యమే కదా! సుగుణసౌందర్యామృతవచోనిధులరగు మిమ్మెన్ని విచారముల పాలుచేసె నా మురారికుమారుఁడు!

జయం—వణిగ్వరా! ఎంత భ్రాంతి నొందుచుంటివి! పూర్వజన్మకృతపుణ్యపాపఫలంబులగు మేలుకీళ్ళకును సౌందర్యాలకును సంబంధమేమి?

ధన—లేదు. మానవశిరోభూషణా! మీరేల యడవి నిడుములు గుడుచుచు నడయాడ వలె. మా గృహమున నుండుఁడు మీకు—

జయశ్రీ—ఉ॥ ఒక్కటి తెల్పనే మఱచి • యుంటిని నొంటరినై వణిగ్వరా
యిక్కడి కేను రాను విను • మీపుట భేదనమీపమందునన్
జక్కని పారిజాకరిణి • జంబుల నీడలయందు నొంటి నా
చక్కెరబొమ్మ మాలవతి • సారసనేత్రిను డించి వచ్చితిన్.
కావున మీరు దీనిఁగొని మనసై యుంటిరో లేదో వేగ వినిపింపుఁడు,

ధం—పురుషోత్తమా! దీనినినే నిశ్చయముగఁ గొందు. అఱు మాత్రమును సంశయింపకుఁడు. వరశార్దూలమా! నాకింకొక్కటి విందలంపై యుండె. ఇది యానారీశిరోమణి బుద్ధికళాకౌశలమేనా? ఆసుశీల దివ్యనామాక్షరముల నొక్కింత నాచెవి నిడి నాకు బ్రావపరిహార మొనర్తురా?

జయం—ఆర్యా! నమ పేరేమి?

ధన—ధనపాలుఁడు.

జయం—ధనపాలా!

తే॥ గీ॥ ఆపెయుక్కనిర్మాణమే • యాపెనంద
ఱును జగన్మోహిని యనెద • రు

ధన—(తనలో) బళి! యాపె
నెట్టులో నీవి కన్నులఁ • గొట్టిమన్న
మేడకుం దెచ్చి మరుకేళిఁ • గూడ వలయు॥

అప్పుడుగదా మదీప్సితము నెరవేరు. ఔరా! అచేతనంబగు నీకంచుకంబ యాపె దగు కల్పనాచాతుర్యము వెలిపుచ్చుచు నింత మనోహరరూపంబున రాజిల్లుచుండెనే యిఁక నాపె యెట్లుండెనో. ఏమీ! ఇట్టి ధీమణీభామామణికొక కొంతయుఁ గల్గునా? మరియు జనము లెల్ల నావనితను జగన్మోహిని యనెదరఁట. ఆరమణి యెంత సుయా

పమున విరాజిల్లుచుఁ బరులహృదయముల మరులు వెట్టుచుండిన నాపె కట్టి పేరిడుమరు?

జయం—ఆర్యా! మీరేదియో యాలోచించుచున్నట్లుంటిరే?

ధన—ఆలోచన యేమియు లేదు. దీని వెల యెంత?

జయం—మూఁడువేల రూప్యములు.

ధన—అబ్బ! అంత ధరయా?

జయం—వణిగ్వరా! అంతకు నొక్క చిల్లిగవ్వయైనఁ దగ్గదు. మీకిష్టమో కష్టమో తెల్పుఁడు.

ధన—(తనలో) మూఁడుగాదు మున్నూరువేలైనను నాకు లెక్కయా! ఆటక్కులాడి నాచేఁ జిక్కుటె నాకోరిక. (ప్రకాశముగా) పుణ్యపురుషా! అట్లనే మీరు నుడివిన విలువకే నంగీకరించితిని. కాని—

జయం—ఏమట్లూరకుంటిరి?

ధన—మరేమియు లేదు క్షత్రియకులపావనా! మీకొక్కింత శ్రమను గల్పింపనుంటిని.

జయం—అది యేదియో వినఁ గోరెద.

ధన:—వినవే మున్నది. ఇతర మేదియుఁ గాదు. నేనిప్పుడు మీయొద్దని రెండువేల రూప్యములిడెద. పిమ్మట మీరొక్క గడియ తాళివత్తురేని మిగిలిన రూక లొసఁగెద.

జయం—ఊరుజా! మీరు న్యాయశీలురుగనే పొడకట్టుచుం డిరి. అట్లనేయిండు.

ధన—త్రుటికాల మిచ్చటనే యుండుఁడు. (అని లోనికరుగును)

జయం—(తనలో) ఈ ద్రవ్యమును గొంపోయి యేజేసి

యొక్క దివ్యభవనమున నివాసముండి యేరాజునను గ్రహమునకైన నొక్క కొల్వునఁ బ్రవేశింతునా మాకష్టములు గట్టెక్కినట్లే.

ధన—(రూకల సంచులతోడను స్వామి గానితోను బ్రవేశించి) పార్థివోత్తమా! నాయాలశ్యము మన్నింపుఁడు. ఇవిగో! మీ రూప్యములు లెక్కఁగొనుఁడు.

జయం—(వానిఁ గైకొని) వీని లెక్కింపనేల. నేఁ బోయెద.

ధన—చిత్తము. మీరొక్క జాముండి వత్తురా మీరావలసిన రూకలొసఁగెద.

జయం—అట్లనే. (అని నిష్క్రమించును.)

ధన—(కొంత యాఁగి జయంతుని పరీక్షించి) ఈతఁ డదృశ్యుఁడయ్యెఁగదా? ఓరీ స్వామిగా? నివు నేఁడు నాకొక్క కార్యము నెరవేర్పవలసి యున్నది.

స్వామి—చిత్తం సిత్తం సెప్పండి బాబూ అదేదో

ధన—మరేమియు లేదురా? ఇప్పుడువచ్చినవానిఁ జూచితివా?

స్వామి—అయ్యా! సూశానండి. యిప్పుడు రూపాయల్పంచులు తిస్కెల్లి నాయ్నే కాదండి బాబూ!

ధన—ఔ నతఁడే. ఓరీ! అతని సంగతి సీకుఁ గొంత తెల్పెద వినుము. అతఁడేదో దేశపు రాజఁట.

స్వామి—(వింతతో) ఆయ్యానండి మరిరాజైతే ఆలాగున్నాఁడేవండి బాబూ!

ధన—ఇప్పుడు రాజ్యము పోయినది. ధనహీనుఁడైనాఁడు.

స్వామి—(ఆలకించుచు) అయ్య.

ధన—రాజ్యనాశనమున దేశాటనముప్రారంభించినాఁడు కాని

తే॥ గీ॥ అతని కొక భార్య సుందరీ యౌవనవతి
కలదఁట మనయూరి కొలను కడనె గూప
యున్నది యఁట యొక్క రీతి యోచనాం!

స్వామి——(తం. లో) సరి సరి యీయమ్మ కోయమ్మమీద మనసు పోయింది కాబోలు అన్నా యేంయి కాలంరా భగవంతుఁడా! యింకిందఁనైన పెండ్లాలుంటే యిలాంటోళ్లు బతికనిత్తారా? నన్ను తెమ్మంటాఁడు కాబోలా నారయ్యా నాకిదేంయి సొద ఆయమ్మేంయి పతివ్రతో యేంయిటో? తీగా తీస్కొస్తే నన్నేంయి సెప్తాతో యేంయిటో యిప్పుడు చేయ్మంటే యీయన్న పొమ్మంటాఁడు పొమ్మంటే నాకింక బ్రతుకేది? చీ ఒకని దగ్గ నౌక్రీకుంటే యియ్యేవాళ్లుయియ్యో పొల్లు. పానాన్కి తెగించాలి అన్ని సెప్పే యెద్ధపనన్నా సెయ్యాలి. సోసి సూడెలాగ్సోతే మన్కెందుకు? యీయన్నదగ్గ డబ్బు బాగా లాగ వాన్కి దే సమయం. (ఊరకుండును.)

ధ——ఆలోచించవ దేమి ? యోచ

ను మన మేడకుఁ దేవలెను జామి నేఁను
కకు వలసినంత ధన మొసంగెద నెట్టులో శ్రమపడుము.

స్వామి——అయ్యో! మరాయ్మంటాఁడు గాఁబోలు నే నెలాగ తెస్తాం?

ధన——దానికి నేనే యాలోచన చేసి యుంటిని. మనమూరా జనకుఁ గొంత సొమ్మివ్వలసి యున్నది. అధనము కాతఁడు వచ్చినప్పుడు నేనేదో యొక వస్తువాయనది గైకొని నీకిచ్చెద. అద్దాని నీవి పరటిదారిం గొంపోయి యా చంద్రానన కానవాలుగఁ జూపి యామెను దీసికొని రమ్ము.

స్వామి——(చంక లెగరవైచుచు) అమ్మా! యిది మాబలే యు గాయమండి.

ధన——కావున నీవు వేవేగ లోని కరిగి మన పల్లకిని బోయల ను సిద్ధ మొనర్పుము.

స్వామి——సిత్తం. (అని లోని కరుగును)

ధన—కం॥ ఇయ్యది నెరవేరిన నా
కెయ్యది యిఁకఁ గోరఁ దగిన దిద్ధర మేల్ మే
లయ్యతివఁ గూడి నే మరు
కయ్యంబున నింద్రపదవిఁ గాంతు నిచట నే॥

[ప్రవేశము: జయంతుఁడు.]

భూవల్లభా! వచ్చితిరా? ఇట విశ్రమింపుఁడు. (జయం—విశ్రమించును)

ధన——ఇదే మీరావలసిన యూక లోనంగువాఁడ. (అని లో నికరిగి తెచ్చి యిచ్చి) ఇఁక మీకంతె ధనము ముట్టెఁ గ్లే గదా?

జయం - అయ్యా! ముట్టినది.

ధన——(జయంతుని బరీక్షించి) స్వామీ! ఆ మీవ్రేలినున్న ది యంగుళీయమే కాదు?

జయం——అవును.

ధన—పదీ యొక్క సారిటు చూడనిత్తురా? (జయం—ఇచ్చును)

[పరివేశము—స్వామిగాఁడు.]

బేహాగ్ రాగము—రూపకతాళము.

ధన—ఆహా! ఈ జగానఁ గాన దీని • కెనయగు దానిఁ-సొగసున
నా-యగసాలిని మెచ్చనగు • నగు మొగంబులఁ ॥ఆహా॥

దేవా! నే దీనిఁ గంసాలికడ కిప్పుడే పంపించి తెప్పించెద.

దీనిఁ బోలుదాని నేను ♦ పూనఁ గోరితిన్ - వేఁ(గ్రె)లునఁ

గాన నో నరాధిపా! కృప ♦ పూని దీనిఁ బంపనిందు ॥ఆహా॥

జయం — వేగము తేవలయు నా పేర్మయసి యొక్కతియే య

చ్చోటనుండె.

ధన — చిత్రమొక్క గడియ. సరి స్వామిగా! వింటివా? వీరి

చక్కరబొమ్మ యొక్కతియ యక్కడ నుండెనట. ఈ బటువు కొ

నిపోయి మాపి యొక్క కణములో నిటకుఁ దీసికొనిరా

స్వామి — సిత్తం (అని యుంగరము గైకొని పోవును)

ధన — అయ్యా! దీని నిర్మింపుట కంతె కాలము పట్టెనో.

సికై మీ కెంత ధనము వెచ్చించితిరో.

జయం — నాకా విషయ మంతిగాఁ దెలియదు. ఇది మా

పూర్వులు చేయించినది కాని నేఁ జేయించినది కాదు.

ధన — అట్లనా! ఆర్యా! ఆ పనివాఁడు బహునేర్పరిగఁ బొడ

కట్టుచుండె.

ఉ॥ ఉన్నవి రత్నముల్పసిడి ♦ యున్నది భూపవతంసమా! ధనం

బున్నది కాని దీనివలె ♦ నుజ్వలమౌ పనికల్గి యింపుమై

నున్న కరాంగుళీయకమె ♦ యుండదు కావున దీనిఁ జేయ నే

ర్పున్న రసజ్ఞుఁడై తనరి ♦ ♦యుండినఁ జాల్క మసాలి యంతినే

జయం — ఔను కాని నాకు తడవగుచుండె.

ధన — ఇదిగో! మాటలోన నేతెంచెను. [స్వామిగాని ప్రవేశ

ము] ఏరా స్వామిగా?

స్వామి — అయ్యా సూపించానండి శూచాలోసిత్తుం టే యెల్లా

గైనా తమ గోర్కె తీర్చాలని నేననేకం సిప్పొప్పించి తీస్కాచ్చానండి.

ధన—ఐన నాకోరిక తీరినదనుకొనవలసినదే. భూషా! ఇదె బూయుంగరము.

(జయంతుఁడుంగరము తీసికొని నిష్క్రమించును)

ధన—(సంతోషమున) ఓరీ స్వామిగా! నీవు వెళ్ళి యేమిన ప్రతిపి? ఆపె యేమనియెను. నీవు రమ్మనఁగానె వచ్చెనా?

స్వామి—అయ్యా! లేదండి. అమ్మో! అలాగొత్తే యింకే ఁవండి. నేను బోయీల్ని పల్లకీని తీస్కెల్లి నిలపడగానె ఓయబాబో అదేంయిటీ లేడిపిల్ల బెదురుద్ది సూశారాండి అలాగే బెదిరి నిల్సుందం డి నోటమాట లేక అప్పుడ్నేనమ్మా! బయ్యం లేదండి మీాపెన్మిటి గారు మాసావుకారుగారింట్లో కాపరముంటారంటండి అందు కోసం మిమ్మల్నక్కడికి తీస్కురమ్మన్నారండి తచ్చనం అని అన్నానండి. అంటే యేసావ్కాగేంయిటందండి ఆఘంగానే నాయ్న సాలాగో ప్పోరు అని మీాసంగతంతా సెప్పానండి. యిందండి. ఇంని నామొ గుఁతొత్తేనే గాని నేఁరాఁదండి. అప్పుడా వుంగ్రం సూపించి ఆయ్నో యిది సూపిత్తే వత్తానన్నారండి అంటే కొంత సేపాలోచించి మరీ యొక్కండండి పల్లకీ నేతీస్కొచ్చానండి తల్పుతేసేసి.

ధన—బళీరా! స్వామిగా! నిన్ను మెచ్చవచ్చునురా కాని ఓరీ! ఈసంగతి, నెవ్వరికిం బయలుపుచ్చకుండ! నాబోయీలను కట్టుపర్చితివా?

స్వామి—అమ్మ! (అని గుండెమీాదఁ జేయిడుకొని) అంతేనం డి నేపన్నేస్తే మరిగుండా చెరువాండి. అల్ల బాబు సామ్ములాగే తీ స్కొన్నారేఁయిటండి నాల్గురెట్లు కూలి. అక్కడే ఒగేయి యీాసంగ

తెక్కుపైనా తెల్సిందంటే మిమ్మల్ని మాశెట్టిగారు లంజకొడుకుల్లాలా బుఱ్ఱత్తిగేయిస్తారన్నానండి. మాకేంయిబాబు సెప్పేదాకొకరితో నన్నారండి.

ధన——సరినే (తనలో) అయ్యో నెమ్మదిని బతిపై నంత కూర్మిగల యమ్మలాడి కమ్మపిల్లు నమరిమ్మున నన్నుగూడ సమ్మతించునా ? (ఆలోచించి) కానిమ్మిష్టపడనిచో నా ధనాదులు—

స్వామి——అయ్యా ! యింకా ఆలోసిత్తారేఁవండి అన్నీ పోతయ్ పదండి.

ధన——(కోపదృష్టితో) ఆ-ఏమిరా ?

స్వామి——అయ్యా! మీకు చింతేగా నింకేవన్నావుంటే నన్నడగండి బాబూ! ఆహాహా! ఏమందమంటె మందమండి! యీయమ్మని సూడని కల్లెందుకండి.

ధన——అహో! ఇదియూ త్వరగా నేనేగి నాకార్యము—

స్వామి——మరిగత్తె వచ్చిందే నండి (అను నర్థోక్తిని)

ధన——ఛీ-మూర్ఖా !

స్వామి——(గుండెలు బాదుకొనుచుఁ దొందరతో) అయ్యో అయ్యో బాబో నాకిత్తానన్నారు గాదండి. తిన్నాక చ్చింతరోతిత్తానని అమ్మ అమ్మ మీాపనయందని నా పొమ్మ—

ధన—ఓరీ! ధనమా? మాకేమి కొదువ? లోనికి రమ్మిచ్చెదను.

(ఇరువురరుగుదురు; యవనిక దిగజారును.)

తృతీయాంకము—తృతీయ రంగము.

స్థలము—ధనపాలుని శయనాగారము.

(జగన్మోహిని ప్రవేశించి భీతిల్లి తల్లడిల్లుచుఁ బాడును.)

హిందూస్థానీభైరవిరాగము—ఏకతాళము.

కష్టా! ఏమీ నేని-చ్చోటికిందేఁ బడితిని-నాకిం-కేదిమార్గంబో-
హా నా కిం-కేదిమార్గంబో ॥క॥
ఈసుగంధ ♦బీ సువర్ణం♦బీ సిరాజి-బొమ్మల
భాసమానం ♦ వాసముస్త్రం ♦ బీ సెజ్జ హాం-బట్టులుగ-నామాన
సం బేచవా ॥క॥
మోసమో, నా♦చేసినట్టి♦దోసమో, హా♦నాసఖుం
డిసమీపమునన్ ♦వసింపం♦డ న్నాంతమె-ట్లోర్తునో
అయ్యయో,చయ్యనన్, వ్రియదా, వ్రియ్యనా ॥క॥

అయ్యో! ఇది పరుని శయ్యామందిరమనిదస్పష్టముగఁ దెలుపుచున్న దే నాథుఁడే నన్నిచ్చోటికి రావంపిన నీసుందరమందిరంబు లెట్లు నివాసంబయ్యెడిని. ఇదిగో! ఈతండొక్క రుండేలొకో మందహాసముగ నిటు వచ్చుచున్నాఁడు.

ధన—[ప్రవేశించి] ఔరా! నేనూహించినంతకన్నఁ బదింతలెక్కుడందముగ నున్నదే.

సీ॥ సారంగములఁ గేరు ♦ సారంగముల మీఱు
నతివకన్నులు కుటి ♦ లాలకములు
కనకమును హసించుఁ ♦ గనకము న్నిరసించు
నళినాక్షి దేహంబు ♦ నాసికంబు

పవడంబులను మించు ♦ పవడంబులను నొంచుఁ
బూబోఁడికరపదం ♦ బులధరంబు
పున్నాగము భ్రమించుఁ ♦ బున్నాగము నడంచుఁ
గాంతపెన్నెఱివేణి ♦ గమనరీతి
తే॥ గీ॥ రంభ నెకసక్కెమాడుఁ గు ♦ రంగనేత్రి
యూరుయుగ్మము రూపన ♦ యావిలాస
మా మదాళివేణీమణిఁ ♦ గాముకేళిఁ
గూడనట్టి జన్మంబేల ♦ కువలయమున.

అయ్యారే!

ఉ॥ దినదినవృద్ధి గాంచుచును ♦ దీపుఁ వెల్గుచుఁ గ్రమంబునన్
గనకపుశైలరాజముల ♦ గండడగించెను దీని మూను హా!
కనఁగలదో లేదో యను ♦ కౌతుకకేమి విపత్తు వచ్చునో
యని తనకైకలోఁ నన ♦ యాంబు గుదించెను చన్నదోయి ఆ
మ్మనఁ గదియింపకేను మరు ♦ పోరుల గోరువ నేర్తునే యిఁకన్.

జగ — (భయోత్కంపితమానసయయ్యొండడుగులుముందిడి) ఇతఁడేలొకో తులుకుచు నిలిచియుండె. పరమేశ్వరా? మదుద్దేశముసఁ గాదు కదా? దురుద్దేశమునన్నైన యెడల నిరతంబు దురితంబుల నంకట్టు పరమాత్ముని స్మరణ తప్ప నరయ నింకొక తెరువు దొరకదు. ఇసీ! పరులహృదయం బెఱుఁగకే యేనిట్లు పరితపించుట తగునే? కావున వెరపుఁ దొఱగి యీతని దరిఁ జేరి సరగున నాకలతెఱఁగెల్ల నరసెద (పైకి)

శా॥ అయ్యా? యెవ్వరు మీరు?

ధన — వర్తకుఁడను

జగ— అ♦న్నా? నీదు పేరేమి?

ధన— (తనలో) ఇసీ! లేని పోని పేరులతోఁ జిఱుచున్నదే (ప్రకే) ఓ

యియ్యారీ! ధనపాలుఁడందురు సుమీ!

జగ—నట్టడవులఁ జెట్టుగుట్టలం బట్టి యిక్కట్టుల కెల్ల నునికి పట్టయి యున్న మాయార్తిఁ బోకార్చిన కరుణామూర్తివేనా?

♦ఓ సోదరా! తెల్పుమీ

శయ్యామందరమేమి? రమ్మనిన నా ♦ సంగాతి లేఁడేమి?

అది యేమియో యిది యంతయుఁ జూడఁ దమ్మిపత్రమ్ములలోని నీర మ్ములట్లు నామనమ్ము నెమ్మది లేక యొక విధమ్మున నుండె. అ

య్యయ్యో! నా కెఱిఁగింపు నాకలవిధం ♦ బాద్యంతమున్వేగమే.

ధన—మత్తమరాళగమనా! ఏల తత్తరపడెదవు? నీవృత్తాంత మెల్ల నీపతిచే నెఱింగి కట్టా! యెట్టిచెట్టలఁ బెట్టుచుండె నిన్నారాయం చపట్ట మెట్టిపట్టుగట్టిగళముగలదాని మగండని తలపోసి యెట్టకేలకు గట్టిపట్టుపట్టి నీమగనిఁ గికురుపెట్టి యీయంగుళీయకముం జేపట్టి పల్లకి బోయలం బెట్టి నా సేవకునిచే నాయొద్దకు నిన్ను దేసంపితి. ఇంత వ రకు నాకోరిక నెరవేరె. మీఁద నీయనుగ్రహము నాప్రాప్తము.

జగ—హా! జగదీశా!

(యని మూర్ఛ మునిఁగి నేలను వ్రాలును.)

ధన—ఔరా! ఈసుందరవదన యమందానందమున నాపొందు నొందకింకను దొందర వహించుచున్నది. కానిమ్మికెందు పోవును. నాచక్కరవింటిజోదుని కేళిగృహంబునం జిక్కియున్న యిక్కమలాక్షి కే నొక్కఁడఁ గాక యిక్కడ దిక్కెవ్వరు? ఎట్టులైన బుజ్జగించి యీ

మెనీ సెజ్జపట్ల నాపజ్జఁ జేర్పకున్న మజ్జీవములు నిలుచునే? (చేరంజని) కమ్మవిల్తుచేసాయకమ్మా! యిఁక లెమ్ము లెమ్ము. (లేవనెత్తఁ బోవును)

జగ—(ఆత్రమున లేచి చింతాభయాక్రాంతయై వెనుకకుఁ చన్న) అన్నా!

క॥ అంజలి ఘటియించద సి
 నెంజలి సల్ప జంపనేల♦ని కిది తగునే?

ధన—పలువన్నెల చిలుకతాతు
 సం జలమున నీదగుఁ బ్రో
 యం జెలి నను బ్రోవ నీవ♦హా! యిది తగునే॥

—♦ పంచచామరము. ♦—

అనంగుమోహనాస్త్రమా య♦మూరె యంచసంగ నిర్
గసంగఁ జిల్కవెన్కజోదు♦కాసికస్తి నన్ను ముం
చె సంగనామణీ! ముదానఁ♦జెంతఁ జేరి కౌఁగిలిం
చి నం గణింపకున్న నాదు♦జీవముల్ చనున్ ద్వరన్॥

జగ—అన్నా! అన్నా! నన్ను నీ యనుఁగు చెల్లెలిగఁ దలంతువా యీ వెన్నుకన్నుపట్టి నిన్నేమియు నోర్పఁజాలఁను. నన్ను దయఁ జూడుము. సజ్జనుల తెన్ను నం జనుము.

ధన—అకటా! మీనాక్షి! మీనధ్వజుని సూనబాణములకే నీవఱకె మానవివెత నొందుచుండ ములుకులఁబోలు పలుపలుకుల నరింత యలయింతువేల?

హిందూస్థానీ తోడిరాగము: ఏక తాళము.

సుందరీ! నీ♦యందనురాగము♦చెందియున్న న♦న్నుం దయఁజూడవు
మందమారుతముల♦కుందరమె నిలువగ♦మందయాన♦తొందరను♦

జెందక-నా-కుందుమా-స్వప్నమా♦ నందమా-ఇది ♦ విందుమా-ననుఁ♦
జెందుమా॥

జగ— హిందూస్థానీ జంజూటి రాగము: ఏకతాళము.

అన్నా! తగునా ♦ చెల్లెలిఁ గోరఁగునా ♦ మది-నాలోచింపవే-సు
గుణా? అయో! నీ పాదంబులఁ గొల్తు నన్నా?-నాదు ప్రార్థ-నం
బుల వినుమన్నా? నను దయఁ జూడు మన్నా?♦నానాథుఁ
డూర్పుమన్నా♦పగదిగనా♦డగఁదగదే♦వగనిఁకమా♦నగఁదగదే॥

ధన—ఇందుముఖి! నన్నెందు కట్లు మాటిమాటికిం జీఱు
చుందువు?

కమాసు రాగము: రూపకతాళము.

మందగమన? నీ♦యందము♦చందము♦డెందము♦సందడి జేసెనుగా
కందర్పుని♦దొందరల కె♦ట్లోందు♦నిందు♦సుందరీ? ॥మం॥

జగ—నాకు నన్నవను♦నీకువలయూక్షి♦నీకుచేడ వివేకమెదో
శ్రీకుమారు♦ఛాక కోర్వ♦లేక♦రాకు♦నాకునై ॥నా॥

ధన—కోమలగాత్రి? ని♦న్నేమరువేడిన♦నీమది కరుఁగద♦దేమియొకో
రామ! నీ యధ♦రామృత మిడి♦కాము♦బాము♦దీర్చవే ॥మం॥

ఇఁక నేనోరువఁజాల. మారువల్కక నీయధరసుధారస మిమ్ము.

(అని మీఁది కరుగును.)

జగ—(తప్పించుకొని) అయ్యో! నా నుడులాలింపవా?

హిందూస్థాని భైరవి రాగము: ఏకతాళము.

నీ-మనమును ♦ గనుఁగొను-మా♦యో♦ఘనగుణ♦మణీ? నను♦వన
టను మునుపను♦దగునో♦తెగదో♦మిగులఁ♦బగను♦దిగవిడి ॥మ॥
మరిపర♦గరితను♦గఁబకటఁ-బెట్టెదె-హా! యహా-యహా-యహా॥మ॥

ధన—అరమరలేలను ♦ మరుఁడురుశరములు ♦ చుఱుకు-చుఱుకు మన
బిఱ-బిఱఁ-బఱపెను ॥మ॥
మీనాక్షి! ఈగీనుని ప్రాణములు గాపాడవా?

జగ—ఓనా భ్రాతా! ఈమానిని మానము గాపాడవా? మా
నమా ప్రాణమా యధికము? దేహికి మానహీనమే న్యూనము మగ
వారికన్న మగనాలి కేక నుడువనేల?

ధన—కఠినస్తనీ! నీ మనము కూడ కఠినమేనా?

హిందూస్థానీతోడిరాగము—ఏకతాళము.

తాళఁ♦జాలనే యిఁకఁ♦జాలుఁ జాలునే గో
పాలుని♦బాలుఁడు♦పూల శరంబులఁ
జాలముం చేసి♦బాల♦జాలము♦సేయకే♦తాళ♦జాల

జగ—అయ్యా! వెయ్యేండ్లు వేఁడినను నా నుయ్యాలించున
ట్లు పాడఁగావు. పరసతీసంగమమేమి సుఖము? మున్ను రావణకీచకా
దు లేమైరో విచారింపుము.

ధన—(కోపముతో) ఓ యజగంధ! నీన్యాయముల నిఁక
నా యెడఁ ద్రోయుము.

వసంతరాగము: రూపకతాళము.

విను♦విను♦విను♦నిను-బలిమిని-నే నను-బట్టి-గవ సదనుగా
చనువున నెంతె చెప్పిననో♦ఘనవేణిరో♦వినకుంటివి ॥వి॥
అన్ను♦మిన్న♦యెన్ని-వేఁడు-కొన్న♦నన్ను♦గన్నులారఁ
గనకుంటివి♦వినకుంటివి♦చనకుంటివి♦మనకుంటివి ॥వి॥

జగ—(ఏడ్చుచుఁ దనలో) ఈతిఁడు నన్ను జంపనున్నాఁడే
హా! దైవమా! అన్నా?

నీలాంబరిరాగము—రూపకతాళము.

నాపైనం గరుణ రాదుగా-హా!-నా ◆ పాప మేమియో
ఆ పరమేశ్వరుఁడైన వేగ ◆ జోఁపఁ జేయఁడో 1
(దైవము నుద్దేశించి) నే-నోపఁ జాలఁ ◆ బాపు నా వెత ◆ పాపనాశకా!
ఘో-పాప-మా పు ◆ లోపులకు నిట ◆ బ్రాపు చేయకే 2
కాపాడరమ్మ ◆ లోపమూర్చి ◆ దేవా పరాత్పరా!
నాపాలి-దైవ-మీవె-కావె ◆ లోపబాలకా! 3

ఇఁక సీతనితో సామవాక్యములు పలికినఁ గార్యము లేదు. నామానమును జెడఁ దీయఁగట్టిపెట్టుకట్టి యున్నాఁడు. మానము నెడఁబాయుటకన్నఁ బ్రాణము నెడఁబాయుటయే యుచితము. ప్రాణమును వదలితినో నాకునై నిల్చు నాప్రాణనాథుని బ్రాణములు పోఁగొట్టిన దాననగుదును. వాని ప్రాణములు నేనేల తీయవలయు. మున్నురజనిచరగురుఁడగు శుక్రాచార్యులే.

ఆ॥ వె॥ "వారిజాక్షులందు ◆ వైవాహికములందుఁ
బ్రాణవిత్తమాన ◆ భంగమందు
జకిత గోకులాగ్ర ◆ జన్మరక్షణమందు
బొంక వచ్చు నఘము ◆ పొందదు" నియె.

కావున నొక యనృతము నాడి మాన ప్రాణంబులు రక్షించు కొనెదను. (ప్రకాశముగా) వైశ్యవర్యా? ఏల యిట్లా గ్రహపడియెదవు? నాయందు నీకుంగల మక్కువం దెలియ నిన్ని పలికితినే కాని వేఱు కాదు. నీగృహాభ్యంతరమునఁ జిక్కియున్న నే నిఁక నెందు బోఁగలను. నీకోరిక నీవరకె నెఱవేర్చి యుందుంగాని నాకొక్క యాఱునెలల వ్రతముండె. దాని నెరవేర్చిన పిమ్మట నినుంగలసి సుఖించెద. క్షమిం

పుము. కనుయూసి యీగడపుదినములు గడపుము. చనుము.

ధన—ఒప్పులకుప్పా! ఇప్పటికైన నీకు నాపై కృపవొడమె నంతియే చాలు. నీ చెప్పిన చొప్పుననే వర్తింతు. (తనలో) అబ్బా! ఈయాలునెల లెట్లు పుత్తును. కానిమ్ము. (అని తల యూఁచి చనును)

తృతీయాంకము—చతుర్థరంగము.

(స్థలము:—కిల్లిపాకల సమీపము)

(స్వామిగాఁడు త్రాగి యాడుచుఁ బాడుచు ప్రవేశించుచున్నాఁడు.)

హిందూస్థానీ బేహాగ్ రాగము—చాపుతాళము.

అరె-నాకింల్లే టింయిటీ-మఱి♦నాకు లేందేంయిటీ
నాకాడ నిన్ను సంచు లుండె♦నాకే నాకేంయిటీ 1

వహ్వా! యింత డబ్బిచ్చాడారి నాయిన్న కోమటి.

బలె-ఆడబ్బప్పిస్తా-యింకా♦అన్నిగడిత్తా
ఆ-నాఁడబ్బాడ్తాత్నాడ్లేని♦యైచ్చర్యంతో నుంటా 2

ఐచ్చర్యంవొకటే ఆశ్నానా సొంగు రంగా యింక సూసోక-నాసోకు నా తమాసా

కొన్నాల్లూరుకుంటా♦గొప్పమేడ గట్టిత్తా
మ-రెన్నో మంచి రంగుల్తెప్పం♦చేయించి సూసొకుంటా 3
ఇంక-దాన్మిష్టాకొన్నా-యింటి♦దాన్ని లిపిత్తా
ఇహిహీ-దాన్మిద్నేపడి నామీదద్పడి♦తిందనాలాడ్కుంటా 4

మరి నా మేడున్నసి తల్లి సిగ్గొయ్య గొప్పోల్లూరోక్క

దాన్మిదెక్కవైరినా-నూట్లా♦డ్డామ నొత్తేనా
మంచి-పస్మిదున్న పలువుగార్మలె♦పల్కరిం పకూరొక్కంటా 5

మరింకీలాగే వుంటానా? యింకోడెంకమ్మ కల్లు తాగ్తానా? అద్గాకుండా ఛీ యాడాలి సిగ్గొయ్య అనాది బేడ్డి తాగితే యేంయి గవ్రిం యేం యినిసా అద్గోయింక నేషూ గొప్పోడ్నే గాదూ, కాబట్టి ఆగొప్పోల్ల మల్లే.

మంచి బరంది తెప్పిస్తా-బలే మాంసం వండిస్తా
అరె-కోంచెంకోంచెంయాగి రొట్టెల్ ముంచ్కు తింటుంటా 6

బలారి యీదార్ప షుద్దోగింలో మాతరం శాబా-శాబా-ఇన్శాబాస్ మామంచి గ్రవం మామంచి డబ్బు. (తూలుచు కక్కుచు నడచును)

శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము.

చతుర్థాంకము—ప్రథమరంగము.

[జగన్మోహిని కన్నుల నీరు గార ధనపాలుని మేడపైఁ బాడుచుఁ గూర్చుండును.]

ఝంఝూటిరాగము—రూపకతాళము.

అహా! నా ♦ బహుప్రాణమా ♦ మహీశా-నను(ఁ)-గనకుంటివహో ||అ||
మహారా ♦ జహాళినాకై ♦ మహార్తిక ♦ వహించితివా ||అ||

ఉ॥ మారునిగేరుచారుసుకు ♦ మారశరీర! గుణాకరా! స్ఫురత్
స్ఫారవిచారధీర! ఘన ♦ సారపటీరసువర్ణగాత్ర! స
న్నేర విచారవారినిధి ♦ నింతగ ముంతువు నామనోహరా!
రార కృపారసంబునను ♦ రాజిలు బాహలఁ జేరఁదీయరా!

సీ॥ నిను మాని యొకలేని ♦ ఘన శోకవనిరాన
మనుదాన ననిశంబు ♦ మునిఁగి మున్గి
నన్నుఁ గానఁ గనులేవె ♦ విధిరావె మనసీవె
చనియుంటె యనియాత్మఁ ♦ గినిసి యుంటె

నిను తెల్పెదను పార్శ్వ ♦ మునకేను జనహితు
వున నూర్మికను శేత ♦ నునుప నీది
యని పమ్మలను భ్రాంతిఁ ♦ గాని పచ్చితిని గాని
కిన లేదిఁకను వేరు ♦ మువము నందు

తే॥ గీ॥ మనసిజాకార! యనఘ! నా ♦ యనుఁగు తేఁడ!
వనిత! సివగ్ని నుఱుకుమ ♦ న్నను నుఱికెద
మునుఁగు మన్నను నీటను♦మునుఁగుదు నిఁక
ను నితర మెదియొనరుపుమ♦న్నను నొనర్తు

అయ్యో! మూర్ఛ నొందుచుంటి. దైవమే తప్పఁ జూచుచున్నప్పుడు నానెచ్చెలి యేమొనరుపఁ గలఁడు. హా! వైకుంఠనాథ!

సీ॥ లలిఁ బ్రోవ నీయమా♦లయము నే డాయుమా
న్యాయమా శ్రేయమా♦మ్నాయరక్ష!
తలఁపవు కూర్మి మా♦తొలినాటి కర్మమా
మర్మమా ధర్మమా♦కూర్మవర్య!
పగబట్టి నింతమా♦పయి నికి పంతమా
యెంతి మా యంతమా♦నంత పోత్రి!
నన్నుఁ బ్రోవ భారమా♦నా నల్లి నేరమా
నైరమా మోరమా♦పతి నృసింహ!

తే॥ గీ॥ వామఁబ్రోవ్రుము వామన!♦ప్రమదఁ బ్రోవ
రా పరశురామ! రామకై ♦రమ్ము రామ!
కృష్ణవేణిని బ్రోవరా♦కృష్ణ! బ్రోవు
బుద్ధిమతిని బుద్ధ! కలికిఁ♦బ్రోవు కలికి!

ఉ॥ నేఁటికి నాయుమా సమములు • నిండుఁగ నుండెను గానినాథుఁడీ
వీవటికి వచ్చుజాడ కను • పింపదు కాయలు కాచె నేత్రముల్
వాటిలు మానహాని తెల • వారిన వైశ్యునిచేత శ్రీహరీ
యేటికి రత్నకోరికలఁ • కేటికి సౌఖ్యము లేటికి జీవముల్

వేరొద్ది యొంటర్చుటకు నుపాయము తోఁచకుండె. ఏమి చేయుదును? నా కింతయే ప్రాప్తమని నాజీవంబులు వోనాడుదాన అయ్యో! విధి యీ చెఱనాల నంతమొందునట్లు నానుదుట వ్రాసెఁ గాఁబోలు

కం॥ కట్టా! తెచ్చినధనమును
గుట్టుగ వెచ్చించకేల • గుట్టితి రఫికిఁ
గట్టితిఁ బో దాసను నీ
కట్టిఁడికిం జక్కనేల • కర్మము గాదే.

ఎల్లఁబో! "బుద్ధిః కర్మానుసారిణీ" యను నుడివి నిజముగాదే మఱియు

కం॥ పూర్వపు జన్మమున నెవరి
గర్వంబున నొడలెఱుఁగక • గాంచితినో
సర్వము సమముగఁ జూచెడు
సర్వేశ్వరుఁడేల విడుచు • సాధింపక నన్.

(ఆలోచనాన్వితయై) ఈవణిజుఁడు నన్ను వంచించి యిటకుం గొనివచ్చుటచే వీనిఁ దిరుగ వంచించుట యొక పాపకృత్యము కాదని నాకుం దోఁచెడిని. కావున నేసిరేయి నొక నిచ్చెన నాధారంబుఁ జేసికొని యీహర్మ్యమును వీడి చనెద. పిమ్మట నాపాలిట్లున్నవట్లగు. అకటా! యింక నామోహనాకారుని నామనోహరుని ముద్దుమోమును జూచు భాగ్యంబు నాకు లేదు. హా! జీవితేశ్వరా! మనకు నేటితో సరియా. (మూర్ఛఁ బొందును.)

[ప్రవేశము:—జయంతుఁడు విలపించుచు.]

సీ. హా! జగన్మోహినీ! ♦ హా! జగన్మోహినీ!
 హా! యిందువదన! యెం ♦ దరిగినావె
హా! జగన్మోహినీ! ♦ హా! జగన్మోహినీ!
 హా! చకోరాక్షి! యెం ♦ దరిగినావె
హా! జగన్మోహినీ! ♦ హా! జగన్మోహినీ!
 హా! శుకవాణి! యెం ♦ దరిగినావె
హా! జగన్మోహినీ! ♦ హా! జగన్మోహినీ!
 హా! హంసయాన! యెం ♦ దరిగినావె

తే. గీ. హా! జగన్మోహినీ! మనో ♦ హారిణీ! సతి
 అకటకట! నన్నువిడి యెం ♦ దరిగినావె
 హా! జగన్మోహినిరాణి! ♦ హా! సుగాత్రి
 అయ్యయో! నన్నుఁ బాసి యెం ♦ దరిగినావె.

మానినీ! నేనామిగిలిన రూప్యములు కైకొని మహోహారంబగు కాసార ప్రాంతిమముం జేరి నీవు కన్పడమి నీకై వెదకి వెదకి వేసారి యబలవగు టచే నీవీయూరు విడిచి యెందును బోఁజాలవనియుఁ బరుఁడెవ్వఁడో నీసుందరవదనారవిందము గని మరుబారిఁజిక్కి యేదేని ఘోరకృత్యము గావించి యుండవచ్చుననియుఁ దలంచి యీయాయుద్యానముల నుండియు నున్మత్తుని రీతినీ పట్టణమంతయుఁ గలయవెదకితిని. కాని నీవు చిక్కవైతివి. ఇంక నెట్లు నా మేనఁ బ్రాణంబులు నిల్పువాఁడ. మరియు మఱతు మన్నను మఱపునకు రానీని నిన్నెట్లు మఱతును.

తే॥ గీ॥ వసుధఁ గల్హారచంపక ♦ కుసుమములును
 హంసశుకపిక కేకిను ♦ లాది యైన

పక్షులును సుధాంశుండును♦పరలుచుండ
మగువరో! యెట్లు నే నిన్ను♦మఱవఁ గలను॥

అయ్యయ్యో! దేవీ! నీసౌందర్యము నే నెంతని వర్ణింతును!

సీ॥ పురివిప్పియాడెడి♦పులుఁగో తుమ్మెదగుంపో
విషధరమో చెలి♦వేనలి యొకో
పసికాలఁ దాపస♦పడిపుత్తునుకలో
తారలో నాగవో♦గోరులో కో
భద్రకుంభములో పూ♦బంతులో మేలి ల
కుచములో కోమలి♦కుచములొకో
పుటముపెట్టిన యట్టి♦పుత్తడిబొమ్మయో
తొలుకరి మెఱుఁగో తొ♦య్యలి యొడలొకో

తే॥ గీ॥ యంత భ్రమను జెందించెడి♦యవయవముల
నొప్పుచుండును గాదె నా♦యువిదమిన్న!
నా మనోహారిణీ! రమణి!♦నా చెలంది!
నాజగన్మోహినీరాణి!♦నా లతాంగి!

ఉ॥ మేలగు కల్పపూవులను♦మించును గాంచసమున్ బరిశ్రమన్
జాలఁగ కూడఁబెట్టి భువిఁ ♦ జాలను గీర్తి గడించుకొంటకై
మేలని యందఱున్ దనను♦మెచ్చఁగఁ జేసియు మందబుద్ధియై
ఫాలమునందుఁ గష్టముల♦బొల్పుగ మంచును వ్రాయఁజేతులె
ట్లాడెనో మానసంబు నెటు♦లొప్పెనో కద ధాతకయ్యయో!

(అని జగన్మోహిని యున్న మేడయురుగుపై మూర్ఛనొందును.)

[జగన్మోహిని మూర్ఛనుండి లేచి]

హిందూస్థానీ తోడిరాగము: రూపక తాళము.

ఎన్నఁడు నా-కన్నులార♦నినుఁ జూతు-సన్నుతాంగ!

కన్నన నినుఁ జూచు భాగ్య•మున్నదో లేదో యెఱుంగ 1
నా-కన్నతండ్రిఁ బాసి మన•యున్నతస్థితు లెల్ల బాసి
బన్నముల నొందిన నీ•వున్నఁ జాలు ననుకొంటని 2
ఎన్నరాని కష్టముల•నెన్నియైన నోర్చియుంటి
నిన్ను నన్ను వేరుపరచె•నన్న! దైవమెట్టిలోర్తు 3
పున్నెమెంత గొన్నవాఁడనో•యున్నరు లధర్మరీతి
సన్నుతిచరితల నేచఁగ•నెన్నఁడైనఁ బ్రోవఁడయ్యె! 4

ఇఁక నేనేమి చేయుదును! నేని యాఱుమాసముల నుండియు గడియల లెక్కించుచు బ్రతిమను మిషచే నానాథునకై పరితపించుచుంటి. మఱియు నీరెండుదినంబులలోను వానిద్రవ్యమంతయు వ్యయపర్చి ఋణగ్రస్తుని జేసి పెక్కులు దానధర్మములు చేసితిని. కామాంధుండై యొడలెఱుఁగక నేఁ జేయుమన్న కార్యమెల్లను జేయుచున్న యీతఁ డింక నన్ను విడుచుటకల్ల. నామనోనాథు గనుగొనుటంతకన్నకల్ల. అకటా!

ఆ॥ వె॥ మూలిగెడి సృగాల•మూర్ధంబుపైఁ దాఁ
ఫలము పడినయట్లు•తలఁప మాకు
కష్టములువచ్చును• గాసి నొందుచునుండఁ
గలిగె నీ వియోగ•కష్టమొండు॥

ఆ॥ వె॥ ఇనుము గూడుకలిన • నసలునకును సుత్తె
తాడన మను సామె • త వలె భువిని
నన్నుఁ గూడను గద • నా నాథ నీకిట్టి
దుఃఖ మబ్బె నేనె • దుష్టురాల

(వామనేత్రము బదుర) ఆహా! శుభప్రయాణములం దెలియఁ జేయు నా వామనేత్రం బేటికిట్లదరుచుండె. నాకు నాకూర్మిజోని జూచు భా

గృహమబ్బునా యేమి? వట్టిది. పరులెఱుఁగని కష్టములఁ బడియున్న నన్నతేఁడు చేరుకొట్లు? ఇఁక ప్రియాణమా మానము నిశ్చయించుకొనిన దేకదా.

తే॥ గీ॥ మానమును గాచుకొనను హా • ర్ణ్యమును వీడి
యుడుపులను జేయవలయుఁ బ్రియాణము లేక

ఏమిది? యింతలోనె నాదక్షిణనేత్రము నదురు సాగె. ఇఁక నేమున్నది

అంపనేకము లెపుమల • నొందెననుచుఁ
దలి పడిని దక్షిణపునేత్ర • చలనమకట!

ఎట్టికష్టములైనను సరియే యనుభవించుదానఁ గాని యిట్టి కష్టేఁడయింటనుండనోపఁ. హా! ప్రాణేశా! నాకై పరితపించుచు మీరెందేనిఁ బ్రాణోపవేశమొనర్చితిరా లేక జీవములతో నుంటిరా? (చింతించును)

జయం—(మూర్ఛ తేరి) హా! మత్ప్రియసఖి!

మ॥ కదియన్ జంద్రుని గాఢపేగుచునువే • కాన్పింపనీమోముతా
నిదియా బింబము లేక యయ్యదిగొయం • జెంతోపితర్కించినీ
పదపంబందుఁ గళంకమూగియమిఁగా • వానిన్ బట్టఁగా నేఁగు నా
నదిసంబున్ననువాఁడనే మగుడ నా • భాగ్యంబు నాకబ్బునే.

అయ్యయ్యో! నాయట్టిహీనునకా సియట్టిసుగుణసౌందర్యసతీమణి లభించుట!

శా॥ ఆలీలన్ నిను వీడి రామిఁ గని కా • యంబెల్ల కంపింప న
న్నేలా యొంటరిగఁ డించి పోయితివి భూ • మీశాత్వరన్ బ్రోవవే
‚‚యూలస్యా దమృతమ్ విషమ్మ" నెడు ప•త్ర్యాసం దలంపంగదే
యాలింబాసెమనంతనిర్దయుఁడనే•యయ్యో! యెటుల్ పోదుసఁ
జాలాపించితొ దూఱితో విసిగితో • యవ్వేళలం జూచితో

జాలిం బొందక నిన్ను వీడితినిగా, చానా! జగన్మోహినీ!

జగ—(ఆలకించి) హా! యేమిది? ఎవ్వరు నన్నుఁ దలంచుచుండిరి? నిజముగా నాకిట్లు వినంబడియెనా లేక భ్రమయుచుంటినా? అట్లు గాదేని మఱుఁగుననుండి నా వాక్యములాలించి పరుఁడెవఁడయిన నిట్టి మోసకృత్యమునకుపక్రమించెనా? అట్లొనర్చుటకును నా నామమెట్లెఱుఁగ నౌను? ఆతుఁడరికైశ్యుఁడేనా మీఁదిబాళిచే నన్ననవరతముకాచియుండి యిట్లాడఁజొచ్చెనా? ఎవ్వఁడైన నేమిచూతు. (అని క్రిందికి తొంగి చూచుచున్నది.)

జయం—జగన్మోహినీ! జగన్మోహినీ! నిన్నీజన్మమున నిఁక జూతునా!

జగ—ఆహా! ఇంకను సందియ మేమి? నా భాగ్యవశమున నేఁడు నా ప్రాణేశుఁడచ్చోటికేతెంచె ఇఁక నన్నుఁ బోలు ధన్యలెవ్వరు. నే నెట్లీయనతో నిపుడు సంభాషింపుదు? కానిమ్ము నేనొక కమ్మవ్రాసి యీయనకడఁ బడవైతు. (ఒక చీటిని జయంతునిమ్రోలఁ బడవైచును.)

జయం:—(సంభ్రమమునఁ జీటిని గాంచి) ఇదియేమి! యీ జాబు నచ్చోటనెవ్వరు బారవైచిరి. ఈ మేడ నుండి తప్ప మఱియొకచోటనుండి యిదవచ్చుటకేమియు నాధారములు గనిపింపవు. (పైకిఁ జూచి జగన్మోహినినిదిలకించి) ఎవ్వరీవనిత? ఇందునైనను గ్రిందుపఱ్చువదనంబున బాష్పంబులూర నిట్టూర్పులతో నిక్కలొక్కొ విచారించుచున్నది. చూడంజూడ లామనోహారిణివలెనే కాన్పించుచున్నదే! నిక్కమా లేక కలయా? నిరతిమా మోహనాంగినే తలంచుచుఁ బరితపించుటచే నితరస్త్రీయను యాయుయినను నాకన్నుల కిట్లు కను

పంచుచుండెనేమో ఏదనిశ్చయించుకొనను నాకుఁ దోఁచకుండె.

జగ—ప్రాణేశా! పడరానియిడుమలు మీకుఁ గల్పించిన జగన్మోహిని యియ్యదయే.

జయం—(పులకాంకితుఁడై) ప్రాణేశ్వరీ! నీవీసౌధమున నుంటి వెట్లు?

జగ—మనోహరా! మీకినుగప్ప మీరత్నాంగుళీయకము జేఁబట్టి నాకానవాలుగాఁ జూప యీవణిజుఁడు నన్నునువంచించె. నాఁటి మొదలు మీరాకకై వేచియుంటి నేఁడది సఫలమాయెను.

జయం—ఓరా! లోకమెంత నీచమైయున్నది!

ఉ॥ భామినులొంటినైనఁ దమకుఁ◆బాపవశంబునఁ గంటఁ బడ్డచో
భూమిని, దుష్టకోరికలు◆పుట్టి యధర్మమటంచు నెంచకే
కామశరంబులన్ దగిలి◆గర్వమదంబునఁ గన్నుగానకా
భామల మిక్కుటంబులగు◆బాధలముంతురు దుర్మతుల్గటా!

ఇట్టి నీచులు వరలువఱకు సుందరులగు మందయానల మానప్రాణంబులు దక్కునా? ఓరీ! వైశ్యా! "అతివినయం ధూర్తలక్షణమ్మ"ను నుడి నీయెడఁ బొడకట్టెనురా?

జగ—నెచ్చెలీ! గతజలసేతుబంధమేల? ఆయుత్తరము నరయుఁడు.

జయద—(చీటివిప్పి)

తే॥ గీ॥ నాథ! యీనిశీథమున నీ◆సౌధమునకు
నిచ్చెనను వైచి క్రిందికి◆వచ్చుదాన
నోయలకంటను బడక యీ◆యూరువిడిచి
పోవుదము సుఖప్రదమైన◆తావునకును॥

కాని మీరీ తిన్నెపైఁ బన్నుండి యుండుఁడు”

చెలీ! ఇది చక్కని యుపాయము నేనల్లే యీప్రదేశమునఁ బరుండెద. నీవు నీజాగ్రత్తమై నుండుము. పొమ్ము. ఏలయన,

సీ॥ మనబాధలను గాంచి♦మనమున నెనరుంచి
యనలరశ్ముల చూపఁ♦గినిసి గినిసి
కార్శ్యంబు గానమి♦కటకటంబడి మొగ
మెఱ్ఱనౌపర్యంత♦మేడ్చి యేడ్చి
ఛాయపుంజపుబంట్ల♦జాబిల్లికడకు వే
మనవార్తలెఱిఁగింపఁ♦బనిచి పనిచి
పక్షులనాదిగాఁ♦బనిమాన్పి గూండ్లకుఁ
గోలాహలంబెచ్చఁ♦దోలి తోలి
తే॥ గీ॥ కమలములమోదమును నీటఁ♦గల్పి కల్పి
చీఁకటిని లోకమున వ్యాప్తి♦చేసి చేసి
సుజనుల యెదను దుఃఖంబు♦చొన్పి చొన్పి
లోకబాంధవుఁడేగెను♦లోఁగి లోఁగి॥

(తెర వ్రాలును.)

చతుర్థాంకము: ద్వితీయ రంగము.

[మేడకు నిచ్చెనవైచి జగన్మోహిని కూర్చుండును.
జయం—తిన్నెపై బన్నుండును.]

బల్లి—[ప్రవేశించి] అరరే! యీ కొంపటోఁడెంత కొవ్వెక్కినాఁడో గాని అమ్మ! అమ్మ! బంగారు చామాన్లూ యెండిచామా

ప్నేనంట దానమిచ్చేస్తాం ఇంకా యీడింట్లో యెంతపోతున్నుందో ఎగ్లాగైనాసరే యీగోడకల్లడిమి కన్నంవేసో యెక్కోలాగ దూరేస్తాంవ నాతిమూసా (తెమనుగా నిచ్చెనతగులు) అబ్బా ! యిదేంయిటా (చేతితో స్పృశించి) ఏంటది ? నిచ్చిన్లాగుందే. ఆ-నిచ్చినే. ఇక్కడెం దెక్కొచ్చారో? సొంపతిసినస్టుకొంటానికేమో? ఛీఛీనన్నే పట్టుకోటం. ఈల్లు గాదు తిరుమూర్తు ల్రావాలి హెహె అంతే ఏదోపారచాటా ల్లెక్కడమస్చపోయారు. ఇద నాకు సాలాబాగుంది.

(అని మెల్లగ నిచ్చెన కెగ బ్రాకును.)

జగ—ఏమిది? నిచ్చెనమీదికి మనుష్యుడు మెల్లగ నెగ బ్రాకుశబ్దమయ్యెడిని. వేరెవ్వరై యుందురు ? నాయాలస్యమునకో ర్వకే నాప్రాణనాథుడే యిటు వచ్చుచుండెగాబోలు? (మెల్లగా) ప్రాణేశా !

బల్లి—ఓరి నాయెన్నా యిదేంటి? (అని నెమ్మదిగ దిగి) ఇదేం టో పామేశా అంట యీబడద్దేంటి నేనేం పామేసాను.

(అని యాలోచించుచు నిలచును.)

జగ—పరులు వింధురని కాబోలు నానాథుడు పలుకకుండె (అని క్రిందికి దిగి వచ్చి) ప్రాణేశా ! పోవుదము నడువుము.

బల్లి—అమ్మ బాబో యిదెవత్తో కిందికి దగొచ్చినది మంట దేంటి పాడేశా పాడేశా అంటదికూడాను సరే నే నొకటనుకొంటే దేవుఁ డింకొకటనుకున్నాడు. పోనీ మంచి పెళ్ళి దొరికిం దింతేచాలు. దీన్తిస్కెల్లి పెంల్లాత్తా.

(అని వాడు ముందు నడువ జగన్మోహిని వెంబడించును.)

చతుర్థాంకము: తృతీయరంగము.

[స్థలము: అరణ్యము. ప్రవేశము: బల్లిగాఁడు, జగన్మోహిని]

యదుకులకాంభోజి రాగము: ఏక తాళము.

బల్లి—సిక్కింది,♦సిక్కింది,♦సక్కనిపిల్ల-వహ్వా♦సిక్కింది-బలే
సిక్కింది-నాకు-దక్కింది, సిక్కింది-ఒక్క తెపల్ల ॥సి॥
మక్కువతో♦నొక్క సారి♦సెక్కిలి♦నొక్కనచాలు ॥సి॥
మండగిఁడు మగుడుంచే♦దండనకు-అయో ♦ ఉండజాల- నే♦నుండ
జాల♦దండఁవైనఁ బెట్టిదీని♦అండను నే♦నుండెదను ॥సి॥
పల్కరింపబాల నాపై♦యల్కునేమొ నవ్వు.♦ సిల్కునేమొ-మేల్-
సిల్కలకొల్కి-వహ్వా-మరువిపూములి్క - హాహా♦ పల్కరింపకున్న
నాకే♦కల్కిన నేఁగూడదను ॥సి॥

(అని జగన్మోహినివైపు తిరిగి తిరిగి దొంగచూపులు చూచుచు లోలోనఁ గుటుకుచు నవ్వుచున్నాఁడు.)

జగ — తెల్లవాఱుచున్నదిగదా! ఇప్పటికే కడుదవ్వు నడిచితిమి. ఆయాసమున నిఁక గాళ్ళడకున్నవి. ఒక్కింతసేపిచట విశ్రమింప నా నాథు వేఁడెద మనోహరా! (యని పరికించి భయముగ) ఇదియేమి? వీఁడెవఁడు? అయ్యో! దైవమా! యేల యిట్టి కష్టముల పాల్జేయుచుంటివి?

తే॥ గీ॥ వఁశజుబాధలు తప్పించి ♦ ప్రాణనాథు
నప్పగించితివి కృపచే ♦ నంతెచాలు
దైవమా యని మనమునఁ ♦ దలఁచుచుండ
నన్ను దోఁచితువె యీ ప్రాణ ♦ నాథుకడకు.

(ప్రకాశముగా) ఓయీ! నీవెవ్వఁడవు?

బల్లి—నేనా యిద్గో నేనేనా యేశానుగాను అదేంటి పాడేశా
నుగాను.

జగ—(విచారగ్రస్తురాలై) అక్కటకటా! వీఁడెట్టి పాపపుప
లుక్కులు పల్కుచుండె.

బల్లి—యేంయిటీ దొంగమొగమెత్తన్నావ్? ఇద్గో సూడు నే
నూ దొంగోడ్నె నాదగ్గిర సాగుతియ్యనుకొన్నాఁ వేంయి నీయేసాలు?

జగ—అయ్యో! వీఁడు దొంగ ననుచున్నాఁడు వీని నెట్లు త
ప్పించుకొందు?

తే॥ గీ॥ వీనిచేఁజిక్కియుంటి నే • వీలు తప్ప
కానఁగా రాని కటికిచీఁ • కటిని వీఁడు
కానకయు తెచ్చె నన్నన • మాన పరుష
మానహానికింటను మేలు • ప్రాణహాని.

(ప్రకాశముగా) చోరా? నన్నిటుల కొనివచ్చితివి?

బల్లి—ఆంయ్ నేందిస్కొచ్చాను పాడేశా నడంటే సరె దా
నబ్బ సిగ్గోసిం డబ్బెప్పుడ్పడ్తే అప్పుడె దొరుకుద్ది పళ్ళం వెప్పుడు దొ
రుకుద్దని కోరుకొన్నదా న్నిడ్చిపెట్టం మంచిది కాదని వత్తే యీాలా
గంటావ్. యేంయినీ ఒగలాడి తనం.

జగ—(తనలో) హరి హరీ! మనోహరా! నీనారి నొక నీ
చుఁడిట్లాడ సహింతువా?

ఉ॥ నీచుని నిన్నుగాఁ దలఁచి • నేను విమూఢత వెంటరాఁగ న
న్నేఁచుచు నుండె వీఁడిచట • నీవట నిద్రనె యుంటివో కటా!
లేచితొ లేచి నన్ను గన • లేమికిఁ జింతిలుచుంటివో యిఁకన్

వేచియుంటివో యచట ♦ వేగుచునుంటివో రానటంచు నేఁ॥

ఓ సూర్యచంద్రాది గ్రహంబులారా! బృందారకులారా! మీకైనఁ గరుణలేదా?

చ॥ అడలుచునున్న నన్ను గని ♦ యాత్మకరంగక యుంట పాడియే
యిడెదరు కోరుకోర్కులని ♦ యెల్లవుడున్నిము కొల్చెదర్ గదా
పుడమిని నిట్టివేళ ననుఁ ♦ బోవిడు టేటితలంపు వేగ నా
యొడయునికైన నాయునికి ♦ యొప్పుగఁ జెప్పరె ప్రోవఁ జూడరే.

బల్లి—ఆలోసనేంటీ నేనందగాడ్నిగానవా నాకన్నసక్కనోఁడు లోకంలోఁ గాదుగందా మనే లోకంలోఁ దొర్కఁడు. ఈఆలస్సెం వెందుకు మరదలపిల్లా?

జగ—(తనలో) ఔరా!

తే॥ గీ॥ తామ యన్నిటనెక్కుడు ♦ తిమ్మమించి
నట్టివారలు భువిలోనఁ ♦ బుట్టలేద
టంచు మంచిచెడ్డలనేమి ♦ యెంచకుండ
మసలుచుందురు గాదె దు ♦ ర్మార్గులిలను.

హిందూస్థానీకమాసురాగము—ఏకతాళము.

కాఱుచీఁకటిని-గానరానవుడు♦కాంతారమునకుఁ గొనితెచ్చి
ననుఁ-గాంతారమునకుఁ గొనితెచ్చి♦మారసుఖము
గోరమేర గరితను♦జోరానన్నిటులర్-ఓరీ-చోరానన్నిటులర్ F

బల్లి—నేన్దిసొక్కచ్చానంటావేంయి? యెక్కడ్నేర్చుకొన్నావీ పర్సం. బలే బలే.

యదుకులకాంభోజి రాగము: ఏకతాళము.

పిల్లా పిల్లా ఓ చక్కని పిల్లా-నా-మరదల పిల్లా-ఒల్లంతయుఁ

బుళ్ళమ్మ్యేను♦గళ్ళ నిన్ను గాంచఁగానె♦అల్లమరుఁడు♦కొల్లలుగను♦

పిల్లు వంచి♦జల్లఁబూల ॥పిల్లా॥

అల్లరిసేయకయె నాకు♦సల్లని నీకౌఁగిలిత్తె

కల్లుముంత తెచ్చి నీ♦కాళ్ళకాడఁ బెత్తాను ॥పిల్లా॥

ఇద్దో యెలాగుంటదనొ్కన్నావ్. మరిమరి సెప్పడం వెందుకు.

(గుటకలు వైచును.)

జగ—(తనలో) అకటా! శ్రీహరీ! వీఁడు మఱింత పెచ్చు పెరుగుచున్నాఁడే? ఏమిసేతును? భయపెట్టిన నేమగునో చూచెద.

పల్లుఁబూడఁ బెరికించెదఁ జూడుము♦చెల్లునంచు నిటు ప్రేలెదవు

బల్లి—ఊం ఊం యేంటి? (అని పైఁ బడఁ బోవును.)

జగ—(తప్పించుకొని దూరముగాఁ దొలఁగి) హా! కృష్ణా! నందనందనా!

త్రుళ్ళియాడు బెదరించిన మానఁడు♦అల్లరిపనులకటా!

బల్లి—పల్లు దెచ్చి యెట్టసనా♦పల్లులూడ బెరికిత్తావ్

జగ—హరి హరీ! (అని చెవులు మూసికొనును.)

బల్లి—లేక♦కల్లుదెచ్చి (అని మీదికురుక నుంకించును)

జగ—చీ దురాత్మకా (అని తప్పుకొను.)

బల్లి—ఆం యింతే యిద్దో ♦ కల్లగాదు

యిూద్దొంగోడబద్దాలాత్తున్నాఁడనొ్కంటావేమో చేతిలో చెయ్యేత్తా

జగ—ఛీఛీ నీచా నన్ను ముట్టరాకుము దూరము పొమ్ము.

బల్లి—మరాలాగన్నావంటే యిప్డే మీద బడ్తా నీకు పేమ రావాలనూరొ్కన్నా

కల్లగాదు-నీకు-పల్లు♦కొల్లల్గాఁ దెచ్చెడ్తా ॥పిల్లా॥

నాకులేకుండానే నీకు పెడ్తే సరిగందా

జగ—హానాథా! ఇంకను ననాథముఁ బాలించవా

చ॥ అడవికిరమ్మ వచ్చి యిటు • లక్కట! చిక్కులు వెట్టు పీసిరో
వ్వడఁచు మడంచి నన్ను గృప • నారయుమిష్టముగల్గ లేదయా
యుడుపతికాంతిపుంజములు • నుక్కడగించెడు మోము చూపునే
విడిచెద జీవముల్ గనిన • పిమ్మట నయ్యదియైన వల్లభా !

ఇట్లడలుటకన్న వీనిఁ దొలఁగించు మార్గ మరయవలయు. (అని కొంత యాలోచించి) కానిమ్మిట్లు చేసెదను. (ప్రకాశముగా) ఓరీ! మీరెంద రన్నదమ్ములు.

బల్లి—ఆం యిప్పటికి నామీద దయొచ్చింది మరిగంటే యెల్లిగాఁడొకఁడా పుల్లిగాఁడొకఁడు పెద్దెంకఁడొకఁడా సిన్నెంకఁడొకఁడు ఆపైని బల్లిగాడ్నే నొకడ్ని, యిందులో యిద్దరేంయిసెప్పను సెరసాల్లో వున్నారు మరింకింతా కల్సెందరో నీవే సుస్కో

జగ—సరే నీవెంట నేను వచ్చితినా వారును నాకొఱకుఁ బోరి నిన్నేమి సేతురో కావున నీవింటికేగి పెండ్లికివలయు సరకులను ముఖ్యమైన చుట్టములను దోడ్కొనిరమ్ము. నేనీ మఱ్ఱినీడనుందును. తరువాత నిక్కడ పెండిలి యొనర్తురు.

బల్లి—ఏంయిటీ! నీవిక్కడుంటావా? యేం నన్ను బుట్టలో బెడ్తామనే నియెత్తు.

జగ—చోరా? నిక్కము నేనిక్కడ నుందు నీకు నమ్మకము లేదేని నాపేరు జెప్పెద.

బల్లి—పేరెందుకేంటీ.

జగ——నా పేరు నీ వెఱిఁగియున్న నొకవేళ నేనేగినను నీవు నను గనుఁగొనఁగలవు.

బల్లి——అలాగా అవు నవునేది సెప్పు ఊం-తొరగా

జగ——జగన్మోహినిరాణి

బల్లి——యమోరాని గీని చూడొచ్చునే ఆయన్క ముందు నీ పేర్సెప్పు.

జగ——జగన్మోహిని

బల్లి——ఏంటీ జ-జ-జ-గ-గ-జగ-జగ-ఏద్ మల్లి సెప్పు.

జగ——జగన్మోహిని.

బల్లి—అం-ఆఁ-అట్టుకొన్నా గన్మో-గన్మో-గన్మోయిన్నా గన్మోయిన్నా-అదేంటీ-జగ-జగన్మోయిన్నా నీవిక్కడే వుంటావ్?

జగ——ఆ నేనిచ్చటనేయుందు త్వరితము రమ్ము పొమ్ము.

బల్లి——(జగన్మోయిన్నా జగన్మోయిన్నా యని పిలుచుచు వెనుకకు ముందుకు నడచుచు నీవిక్కడే వుంటావా యని యడుగుచు వెనుకఁ జూచుచు పోవును.)

జగ——బళిరా!

తే॥ గీ॥ మంచిమాటలు చెప్పి యొ ♦ ప్పించ లేము
ఇంచుకయుఁ బాహ్యిసలచే జ ♦ యించ లేము
కాంచిలాతివారలనువం ♦ చించు నియమ
వంచకుల వంచనలచేత ♦ నొంచఁ గలము.

ఇప్పటికి గండము గడచినది మీఁద దైవమున్నాఁడిఁకఁ బోయెద.

(చనును.)

చతుర్థాంకము—చతుర్థరంగము.

[మేడయరుగుమీఁద జయంతుఁడు మేలుకొని కన్నులుదెరచి విస్మయమున]

జయం—ఏమిది? భానూదయంబగుచుండె. నన్నర్థరాత్రి లేపెదనన్న నాజగన్మోహినియేమయ్యె? అయ్యో! మానముఁ గాపాడుకొన దృఢనిశ్చయురాలగు నామానినీమణి మఱి యేదైన కష్టసందర్భమును జొచ్చెనా?

ఆ॥ వె॥ నిమర లేమిఁ నేమి ♦ గడియసీవేదికఁ
నిదురపట్టె లేవ ♦ నుదయమయ్యెఁ
మదవతినెవఁడైన ♦ ముదమునఁ గొనిపోఁడొ
మదముఁ గనయంగ ♦ మదిని దలఁచి.

(అని యాతురపడి) ఇవిగో నాకొమ్మపాదమ్ములు. ఇయ్యెడ మఱియు నురుచరణములగుపడెడిని. కాన నాయూహ సరియే హా! దంతిగమనా! పాటలాధరీ!

హిందూస్థానికాఫీరాగము—చాపుతాళము.

హా! జగన్మోహిని! ♦ హా! జగన్మోహిని!
హా! జగన్మోహిని! ♦ హా! జగన్మోహిని! ॥హా॥
నాకేది తెరువకట! ♦ నాకేది దిక్కు
నాకీవు దొరకుట ♦ నాతి! యెన్నటికి ॥హా॥
ఈమెయిఁ బ్రాణంబు ♦ లెన్నాళ్లునుండు
నీమృదులరూపంబు ♦ నిచ్చఁ గనకుండ ॥హా॥

అడవులఁ బడి యడలు ♦ మనిధాత నుదుటఁ
బడవ్రాయ నెట్టులు ♦ పడతిఁ బొందుట ||హా||

(నిష్క్రమించును.)

చతుర్థాంకము—పంచమరంగము.

స్థలము:—అడవి.

[ప్లైకోమరు వేషమున బల్లిగాఁడు, మఱియుఁ చోరులు ప్రవేశము.]

ప్రథ—ఓరీ! బల్లిబాబా? యెక్కడ్దొరికింద్రా నీకంత సక్కని సుక్క.

బల్లి—తాతా! ఒరేయ్ కన్నానెక్లాన్రా ఆగోంపటోడింటికి ఆపలంగాప్పైనుండి పాడేశా అంద్రా యంటే సరేగందా అన్కాని పాడేశానే అని తీస్కొచ్చా ఇద్గో నాపెల్లాం వెంతందంగా వుంటదన్కొ నావ్ సన్నుసూసేమందా వరే!

జంజూటిరాగము—ఏకతాళము.

నీవంటియందగాఁ♦డె వసుధ లేఁడు లేఁడు నిన్నే పెళ్ళాడ్తాన్రా
ఓరి బల్లిగా నిన్నే పెళ్ళాడ్తాన్రా ||నీ||
నిన్నుజూచినదాని♦కన్నుసీమాదెగాని♦యెన్నటికిపైకిబోదురా
ఓరి బల్లిగా యెన్నటికి పైకి బోదురా ||నీ||
పగల్నిన్ను సూస్నట్టి♦ మగువలెల్లరాతిరంత♦పగల్పొందు సుం
మరేగదా ఓరి బల్లిగా పగల్పొందు సుందురేగదా ||నీ||

దానికి నామీద యెంతప్రేమ యెంతందం అబ్బా అబ్బా.

ఎల్లి—ఓర్బల్లిగా? అంతబాగుంటదిరా?

బల్లి—అరె అరె యింకా సెప్పాలా దాన్కి నాకే తగింది వావ్వా.

శ్రీరాగము—ఏకతాళము.

మొగము సూశావంటె ♦ మూర్ఛపడి పోతావు

ఎల్లి—ఓరాడి పెల్లంముండామొయ్య యెక్కడ్లే నిచ్చిత్రం మల్లిసెప్తావేంయిరా? నీడబక్కలింకసాలున్నారురా.

బల్లి—అలాగేంయి మరిద్దో.

జగతిలేదట్టి జవ్వని-ఓరెల్లిగా-జగతిలేదట్టి జవ్వని

ఎల్లి—ఒరేయ్ యిద్దో యేమీయెరక్కపోతే మరీ సెప్పురా? ఎంయ్ నాల్లానికన్నా ఎక్కువదేంయ్ నీవెర్రిదువ్ గాదూ.

బల్లి—ఆ మానదిన్నే సెగ్గనూ.

ఎల్లి—మరింకేంయ్ దాన్నూ నేమరుపొత్తదిరా పగలురాత్రి యేకంగా కల్లగట్టినట్టే వుంటదిగాదా దాన్తల్లిసిగ్గొయ్య.

రెం—బావా వుండా అయ్‌నా సెప్పిద్దు.

బల్లి—ఏంయ్ సెప్పిద్దంటున్నావ్

బంగారంకైన దాని ♦ రంగూకు సట్టాదు

సింగారం వేంసందురా ♦ యింకదాని సింగారంవేంవందురా

ఎల్లి—ఈపాల్నమ్మాలా నాయ్నా

బల్లి—మరిచెప్పతాను.

పిల్లనీచూత్తేను ♦ కల్లాకు నిద్రరాదు

ఒళ్ళల్లా వుళ్ళు బమురా-ఓరన్నయా-ఒళ్ళల్లా వుళ్ళు బమురా

రెం—ఓర్నాయ్నా దెయ్యంవేంయిటో తొరగా సెప్పు.

బల్లి—యెహెః అగ్గాద్రా సాలా అందంగా వుంటదంటేనీ.

ఎల్లి—పల్లీ సూద్దాగ్గూడా నడు (మఱ్ఱిని సమీపించుచున్నారు)

బల్లి—ఇగ్గో నారె మీరంతా మాత్రం అల్లర్సేయకిక్కడ కూకొండి నిచ్చబ్దంగా వుండాల్సుమీ పిల్సుకొత్తా మీరల్లంగాన్నేళా రంటే పల్లి బెదరిందన్నమాట (అని మఱ్ఱిచాటున కంగి) ఒతే పిల్లా యిగ్గో యన్గంటేనీ మరేంటి (అని యసూయతో) ఛీ నీయమ్మసిగ్గొయ్యా నీపేరేనాకు రాదే. ఊఁ-అయ్యో మర్చిపొయ్యానే ఏమే యిద్గో యెక్క ఉన్నావ్ నాచుట్టాల్ని తీస్కొ-చ్చా (తనలో) ఏంయిదీ స్త్రీసిగ్గొయ్యా యెక్కడికన్నా దాంటిందేంటి ఆఁహా నన్ను నూసంత వగల్సేసింది మాఅందర్నీ పాతిగండి బేగీఅంది యిప్పుడుగంటే సన్నాదిలేత్తదీ లేదిక్కడ్నాశో ఆసికాలాడ్తామని దాగుందెక్కడో గట్టిగా కేకేత్తా (బిగ్గరగా) పిల్లా సిల్లా (కోపముతో) ఒహో యిలాగైతే మర్నికూనాకూ సరపడదుసుమీ ఆ జగడఁవోత్తద అన్నట్టు జగ-జగ-ఛాయేంపేరెహెః బేగీరాదు జగ జగ-ఏదో గన్మోయ్యుండాలే గన్మోయ్ని ఆఁ-ఆఁ-జగన్మోయ్ని ఇగ్గో నేనే లేవత్తబయ్యంలేదు రా నేసావాళ్ళాగ్గాను నకో నాపెళ్ళ తొగ్గారా.

ఎల్లి—ఓఱ్ఱారా తొరంగా మూత్రం దాటిపోద్ది ఆబాసనయ్య నాల్గంట్లకే అన్నాడు.

బల్లి—ఇద్గోరా మిమ్మల్ని సూసి సిగ్గుపడతుంద్రా తెత్తానుంశ్రా మరి (చెట్టుచాటున కదిగి) పిల్లా యిద్గో మల్లీనీపేర్మర్చిపోయాను. రాతే మరిల్లాగైతే బాగా జరగదుసుమీ అత్తల మూత్రం ఎల్తావుందంటుంటే యింకత్తిమానిదే పనేంటీ ఇలాగైతే పెళ్ళెప్పుడు

ఏంయ్ సీగ్గా దేఁసెప్పడం (అని యచ్చోటుఁ గలయవెదకి) ఓర్బాబో యి యెక్కడా కనఁబడదేమయింద్రో ఎక్కడకన్నెల్లిందేంటి అమ్మ నా యెన్నా నే నేంయి సెయ్యను.

ఎల్లి—రెం—ఓర్బల్లిగా యేంట్రలాగతుకుతావ్ తేతొరగా ఏం? లేదేంటీ?

బల్లి—(ఏడుపుమొగము పెట్టి) యెక్కడికో యెల్లినట్టుందా కన్పడ్డం లేదు.

పిథ—బాబూ సరిగ్గా సూడక్క డెక్కడో ఉంటది.

బల్లి—ఓ రెక్కడా కన్బడ్డం లేదురా పాఱిపోయన్నట్టుందా.

(యేడువ సిద్ధపడును.)

రెం—ఓ రెక్క డో మొదటా సో శ్పప్పరా.

బల్లి—ఈమట్టిచెట్టుకం దుంటానందా బావా !

ఎల్లి—సికబుర్లు మేమెఱఁగం గాడ్దికొడకా మమ్మల్నిందాకా తెచ్చి యేసమేత్తావ్.

బల్లి—ఓర్లేసురా నిజంగా నిజంగా నాకు కనపట్టంలేదురా. (యేడ్చుచు) యిక్కడే వుంటానంద్రా బాబూ నాకల్లలో నానోట్లో దుమ్మేసేసింద్రా దేవ్డా

రెం—ఇందాకానే సెప్పలేదంటా యీడిమాటల్లోనే తెల్సిపోయింది ఓర్బాబదేదో దెయ్యఁవో దేవతో యీడ్నట్టుకు నేడ్పించి సిక్కులెడ్తే మనల్ని తెచ్చాడ్రా అంతేగా నింకేంయిలేదురా మరిమనైనయితే యెక్కడికెల్తది. ఉండదంటా.

ఎల్లి—ఓరడగాదుండేన్ యీడేసినెత్తింగొట్టరా. బాగా యేసం ఏసుకొందాం యీడ్సగ్గిరీడిదగ్గిర డబ్బులాగుదాం ఇలాగందాం పో

తారనుకున్నాఁడు దానికి తగినట్టు మనంసేద్దాం అంతెర్గవేఁ. ఓరే మ ర్యాపింపకపో యిప్పుడ్నిపని (అని ఒక తన్ను సత్తువకొలఁది తన్ని) ఓరే బావా తాతా సూత్తారేంయ్‌రా?

బల్లి—అన్నయ్యా ఒరే నిజంవేరా యిక్కడుంటానంద్రా నీ పాదాల్పాచ్చి కొట్టకురా.

ప్రథ—ఒరే యెల్లిగా పోన్లేరా ఊరోక్కరా అడ్నికొ ట్టేంకార్యం

ఎల్లి—మరేదిరా సూపించు. (అని కొట్టుచున్నాఁడు.)

రెం—నా డబ్బా దోబ్చాడాి మామంచెత్తేశాఁడ్రా యీాడి- (అని చావమోదును.)

బల్లి—బాబోయి బాబోయి ౕ,ౕ అన్నా ఒరే బావా!

(అని బొబ్బలువెట్టును.)

ఎల్లి—రెం—అన్నా లేదు బావా లేదు గాడ్దికొడకా యింకా- యింకా (అని మరించి బాదుచు) యేడుత్తున్నావ్ ఊం-అరుత్తున్నా వా పైగా (కొట్టుదురు.)

బల్లి— ఇద్గో మీాకు దన్నం దన్నం తాతా తాతా చంపేత్తు న్నార్రా తాతా.

ప్రథ—(ఎల్లిగాడ్ని రెండవవానిని ఈవలకులాగి) ఒరే వూ రోక్కండూరోక్కండ్నేసెప్తా. (ఇంతలో బల్లిగాఁడు పరుగెత్తును.)

ఎల్లి—యేంయిటాి ముసలోడా నీవడ్డంరాకు? ఆలం-ఓరేఁద్రా ఏడీ? అమ్మదాటాడాి బావా బావా రారా రారా (బల్లిగాని నుద్దే శించి) యెక్కడి కెల్తావ్ యెందాకెల్తావ్ నీవ్మల్లీ పేనాత్తోవత్తావ్.

(అని వెంటఁ బరుగెత్తుదురు.)

చతుర్థాంకము: షష్ఠరంగము.

[బల్లిగాడు బెదరిబెదరి చూచుచుఁ దొట్రుపడుచు మఱియొక యడవిని ప్రవేశించును.]

జగ-జగ-జగన్మోయిన్నా అమ్మా! అమ్మా జగన్మోయిన్నా నన్ను మోసపుచ్చావ్. అమ్మా!-నీవు టక్కర్లంజెవనేర్గి నేనే గడ్డి తిన్నానే. అమ్మ ముండా మీవాడ్దగ్గర కేల్లి మంచి మూర్తని సూసి నాకెట్టడాన్కి నగల్తెచ్చి నీవ్వాగా యేసం పెండ్లి కొడుకేసం యేస్కొని బేగి రమ్మన్నెప్ప అమ్మ! లంజా? యెంత పన్నేశావే నీవిలా చేత్తావని అనోకలేదే తెల్సుంటే నిన్నిడ్సిపెడ్తానంటే ఛీ నీవ్మంచిదానవు నన్ను నిజంగా పెళ్లాడ్తావనుకొన్నానే ఓసిముండా నీకోఅచెంత కట్టపడ్డానే తీరా నేన్నగలెట్టుకొని యేసం యేస్కొనిక్కడ కొత్తే నుప్వీలాగ దాటావ్. నిన్ను నమ్మితే నన్ను దగా సేశావ్. (దేహము తడముకొనుచు) ఓసి లమ్డీ! యింకా నిన్నింటికి తీస్కెల్తాను ఎన్నోనగలెత్తాను నాకింక లోటుంటంబలి కాసి పోత్తావనుకొంటే యింతపన్నేశావ్. నాకు పెద్దపెళ్లి చేయించావ్. అమ్మ! ముండా? రాణివిగావు సీపేట్రాణిగాదూ నివింతరాణివన్గనే నీఅందం తగలెయ్య నీవెంతకైనా తగుదువే బాబూ! జగన్మోయిన్నావో యే మోయిన్నావో గాని నిబద్దిగా నాపాలి మోయిన్నవయ్యావే నా ఒల్లంతా సితగ్గొట్టాకే తొత్తా! పోనీ ఇన్ని తన్నుద్దిన్నా నీవు నాకు దక్కవంటే. కానీ యెక్కడికి పాతిపోతావ్ సూడ్నిన్ను గన్క పట్టుకొనలేకనోయీనా యిది నా మీసవేగాదు అసలే నేగజదొంగను మర్నిన్ను గన్క పట్టుకోలేకపోతే నన్ను బల్లిగాడనిపిలొద్దు హుం తమాసాసూస్కో. (అనిచనును.)

శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము.

పంచమాంకము—ప్రథమరంగము.

[స్థలము:—అరణ్యము. ఇరువురు రాజపుత్రులు కందుకము గైకొని ప్రవేశింతురు.]

మొ—లయగ్రాహి

పరికితరంబగును♦ బాణహతమృగావళుల♦పొరుగిడుతింపబళి

రెం—(సంభ్రమమున) ♦జొరగనుగొంటె

మారుతరయంబునను♦మోర్పైకెత్తి విశ

లారయకపోవుసల♦చాటులమెకంబుల్

మొ—చాటులమెకంబు తముఁ♦గోరి యిటు వచ్చెనని

వేఁగుచుఁ బోయెడిని♦ నారయుము లేడుల్

రెం—అన్నా! అవి సరియే యీదిశఁ బరీక్షించుము.

కోరనమృగంబులిటు♦చేరునని పైనెగయు

గిరములఁ బొంచినవి♦ధీరకరివైరుల్

—♦ మత్తకోకిల ♦—

ఆకరీంద్రిని జూచియుంటివె ♦ యగ్రజా! యతిభీతిచేఁ

శోకయుంటకు శేస్తులన్ దన ♦ పొంతఁ జేరిచి పిల్లలన్
వీఁకతోడుత మధ్యనుంచి పక్షి ♦ వీణతన్ జారవన్ బళీ
నాకహస్తియొ దిగ్గజంబో యు ♦ నన్ గనంబడుచుండెఁగా.

మొ — సోదరా! యీకోలాహలము గనుగొంటివా!

చ॥ గగనముమీఁదికేగెడు ఖ ♦ గంబులుకొన్ని కుజాగ్రమీఁదనే
నెగయుచుఁ బిల్లలన్ విడువ ♦ నేరక పక్షములన్ విదల్చుచున్
వగచుచు దవ్వుదవ్వులను ♦ వ్రాలుచు బిట్టుగనార్చుకొన్ని వే
యగపడకుండఁ జెల్లచెదరై దిశ ♦ లారయకేగుఁ గొన్నియున్.

తమ్ముఁడా!పగటివేళనిసింహశార్దూల మృగాదులిట్లుసంచరింపఁగతమేమి?

రెం — కారణమా! బాగుగాదృష్టి నిగిడించి నాచేయిచాయ నారయుము.

ఉ॥ పల్లకచంబులన్ ముడిచి ♦ వైచి శిరోగ్రతలంబునందుఁ జే
విల్లును బాణతూణములు ♦ వీపునఁ బూని మృగాళిమీఁదికిన్
బెల్లుగఁ దోలి శౌనముల ♦ వెన్క శరంబులనేయుచున్ సదా
యల్లరిఁ జేయు కోయదొర ♦ లయ్యెడఁ గానఁగరారె యగ్రజా.

మొ — తమ్ముఁడా! చూచితిని (అని నివ్వెఱఁగున) ఏమి? యివ్వనకల్లోలంబునకే కారణంబో కనుఁగొనను గాఁబోలు వనలక్ష్మి మన తెరువుననె వచ్చుచున్నది.

రెం — ఓ యన్నయ్యా! ఆఁగుమాఁగుమా దేవవనితకంఠనినదమును వినవచ్చెడిని.

[ప్రవేశము—జగన్మోహిని దూరమున]

హిందూస్థానీ బేహాగ్ రాగము—చాపుతాళము.

జగదేకవల్లభ! ♦ అగచాట్లు పడు నీ ♦ మగువఁ గానవా

జాలి లేదా ♦ జాలమేల ♦ చాలు రాగదే
తగునా ♦ నగిములు ♦ వగలఁ ♦ బొగలఁగను
బగదాన న-నా ♦ కగుపడవేల ||జగ||

అకటా! మనోనాథ! ఇంకనైన నీసుందరముఖారవిందదర్శనమీకున్న నీబొందినుసురులు నిలుచుటరిది. అయ్యో! నాఁడు చేరి నీరతసంపు ముద్దుటుంగరమూనవాలోనంగి భటులనంపనామోసపుకృత్యమెఱుంగ నైతి గదా! పోనిమ్ము పిమ్మట నిన్ను గలియనుండనా వోరుఁడేల యన్యోటకేతెంచె! నీకేల మెలకువ కాదయ్యె! ఏతెంచిననేమి? నీవను భ్రమచే వానివెంట నేనేల వచ్చితి! వచ్చితిఁబో భవదీయగవేషణసహకారిణ్యై మాతృభావమూనక పుష్పాస్త్రినాయోధనములఁ దేల్ప వాఁడేల కోరె! కటకటా! యివియన్నియు నాపురాకృతపాపపరిపాకమున నే గదా!

రం—(ఆమెను బాగుగఁ దిలకించి) అన్నా! దేవవనితయం టిమి కాదు మానవవనితయే! ఆహా! యేమి యా సొయారము! యేమి యా మోహనాకృతి! యేమి యా జిగిబిగి!

జగ—సీ॥ గిరులార! తరులార! ♦ ఝరులార! చూపరే
చంద్రునేలెడి మోము ♦ చాయవాని
హారులార! కిరులార! ♦ కీరులార! చూపరే
వైత్రినందము నవ్వఁ ♦ జాలువాని
విరులార! పరలార! ♦ దొరలార! చూపరే
పుష్పశిలీముఖుఁ ♦ బోలువాని
సురులార! నరులార! ♦ హరులార! చూపరే
నలకూబరుని బోలు ♦ నలువుకాని

తే॥ గీ॥ కీరశారికనార! మ ♦ యూరులార!
వారిజములార! తుమ్మెద ♦ లార! హంస
లార! యనలోదకములార! ♦ మారుతంబు
లార! చూపరే నాపతి ♦ మీరు గనిన.

ఆహా! వీరెవ్వరో రాసూనులవలెనున్నారు! వీరిసమీపించి నానాథు
ాడలేమైన నెఱుంగుదురేమొ తెలిసికొనియెద (చేరంబని మోకరిల్లి
కృతాంజలియై)

ఉ॥ ఓ వసుధేశులార! సమ ♦ యోచితవిక్రమసింహులార! యో
పావనులార! పుణ్యపరి ♦ పాలనమూర్తిసుకీర్తులార! సర్వ
దైవవశంబునన్ఘనమిఁ ♦ దల్లడమొందుచు సంచరించు నా
నావిభుజాడలే ఘనవ ♦ నంబునఁ గాంచినఁ దెల్పరే కృపన్.

మొ — జవ్వని! నీభర్త యెవ్వఁడు? అతని నామమేమి?

రెం — అతివా! యతఁడెట్లుండును? మీవెతలకుఁ గతమేమి?

జగ — మగియసోదరులగుదయామయులారా! సర్వమునెఱిం
గింతు నాలింపుఁడు.

సీ॥ కనకంబుఁ బోలెడు ♦ గాత్రంబు గలవాఁడు
కంతుమామను మించు ♦ కాంతివాఁడు
కలువరేకులఁ బోలు ♦ కన్నులు గలవాఁడు
నిడుదబాహువులతో ♦ నెగడువాఁడు
కంబువుఁ బోలెడు ♦ కంఠంబు గలవాఁడు
పృథులవక్షంబున ♦ వెలయువాఁడు
కంఠీరవముఁ బోలు ♦ కౌను గల్గినవాఁడు
పద్మరేఖలు గల ♦ పదమువాఁడు

తే॥ గీ॥ మహిఁ దనువున వరలు నవ ♦ మన్మథుండు
రాజవరుల మించెడి పరా ♦ క్రమయుతుండు
భూరికీర్తియౌ పాంచాల ♦ భూమివరుఁడు
ధారుణి జయంతుఁడనెడును ♦ దారగుణుఁడు.

కం॥ ఘనుఁడగు విక్రమసింహుని
తనయ జగన్మోహిని యను ♦ దానిఁ గన్నం
గని పెండ్లియాడె పిమ్మట
వనములకుం దెచ్చి యతఁడు ♦ పాసెన్ విధిచేన్.'

మో——ఏమేమీ? రాజ్యచ్యుతుఁడైన విక్రమసింహుని కొమార్తెవా? నీపేరు జగన్మోహినియా

రం——(తనలో) కీరవాణీ! పెంకెఁ దగిలినట్లుంటివి.

జగ——(విచారించుచు) అయ్యా! ఔను

మో——పాంచాలపతియగు జయంతుఁడు నిన్నెడఁబాసెనుగా

ఉ॥ ఎంతటిమూర్ఖుఁడో యరయ ♦ నెంతటిక్రూరుఁడో యెంతిపాపమో
రం——ఎంతటిద్రోహియో తలఁప ♦ నెంతవినీతుఁడో యెంతవెఱ్ఱియో

జగ——కటకటా! (అని చెవులు మూసికొని నిశ్చేష్టురాలగును)

మో——స్వాంతమునం దలంపకిటు ♦ చానను నిన్నురుకాననంబునన్
వంతలమున్గి తేల నెడఁ ♦ బాసి యనాథను జేసి రాఁడుగా
రం——కాంతరో! యిట్టిహీనునెటు ♦ కాంతుఁడటంచును బల్కెదం కనున్

జగ——హరిహరీ! అన్నలారా!

కం॥ నాపూర్వపాపకృతమున
భూపుండిటు వీడి చనియెఁ ♦ బూజ్యుని వానిన్
బాపుండని దూఱవలదు

…పుండిటులెక్కడైనఁ • జూచిన వారల్.

లేదేని యాతని నెఱుకుచు నాదారిని నేఁ జనెద.

మొ——తరుణీమణీ!

సీ॥ పసిఁడిమెట్లకుఁదగు • పాదపల్లవములు
కటకటానేలపైఁ • గందనేల?
రం— సౌధాంతముననుండ • సరియైన నీమేను
కాంతారసీమలఁ • గ్రాఁగనేల?
మొ— కాంచనాంబరములఁ గట్టంగఁ దగునీవు
మలినవస్త్రముదాల్చి • మనుటయేల?
రం— భూషణంబులువీడి • భూములఁ బుట్టల
నన్వేషణార్థమై • యరుగనేల?
మొ— పద్మము బోలెను ముఖంబు • వాడనేల?
రం— కలువ తెలిగన్నులను నీరు • గారనేల?
మొ— అళులఁ బోలెను తురుము తూ • గాడనేల?
రం— ఇంపుగుల్కెడుమేను కృ • శింపనేల?

జగ——భ్రాతలారా! యిది నాలలాటలిఖితము.

మొ——వజ్రవైడూర్యగోమేధికాంచిత రాణివాసంబులఁ గాంతాళి పరివేష్టింప దువ్వలువలు ధరించి సౌఖ్యంబున మందిరారామంబులఁ గేలాకూళుల గొజ్జంగినీటఁ గేళిసల్పి రంజిలక నీవు

చ॥ రమణిరో! వంతయేల? నగ • రంబునకుఁ వెనువెంటరమ్ము

జగ— నే
రమణుని గాంచుదాఁకనొక • రాజ్యమునవ్వసియుంప నన్నలా
ర! మణిమయావరోధములు • రత్నదుకూలములంగనాతతుల్

రమణుని దర్శనంబుబలె ♦ రంజిలఁజేయవు పెక్కులేటికిన్.

మొ—(రహస్యముగ రెండవవానితో) తమ్ముఁడా! ఇన్నివిధములనన్నను నీచిన్నెలాడి యూవన్నె కానికయియే పరితపించుచున్నది. కాసంతయు మది కలఁగినట్లు తోఁచదు.

రెం—ఔనన్నా! అయిననేమి! యింకను బరీక్షింతము.

మొ—అయ్యయ్యో! ప్రియసుందరీ! ఇంకను నీపిచ్చితలంపు మగవా.

—♦ మత్తకోకిలావృత్తములు. ♦—

కాన నిన్నుడఁబాసిపోయిన ♦ కాంతుఁ జూచుతలంపెదన్
బూని సంచరణంబొనర్తువె ♦ ఫుల్లకంజముఖీ! యిటుల్

జగ—మీానునేత్రికు భర్తదైవము ♦ మేదినీతలమందునన్
గాన వానిని జూపి పుణ్యము ♦ గట్టుకో మిము వేఁడెదన్

రెం—కొంటెయై నిను నొంటిగా వసఁ ♦ గుందఁ జేసినవాఁడు బల్
కంటకుండు దరిద్రుఁడున్ మరి ♦ కాంతు వెట్లు తలోఁచరీ!

జగ—అయ్యా! నేనెతింగించెద వినుమొక్క పేదయే కాఁడు
కుంటి గుడ్డి కురూపి రోగి ప్ర ♦ కోపనుండవుఁగాక వా
ల్గంటి కాదనిభర్తనన్యుని ♦ గాంచఁగూడదు కంటితోన్

మొ—తారమున్నగువారలెల్లరు ♦ ధాత్రినన్యులఁ గోరరే
వారికిందునసందునేమియొ ♦ వారిజాక్షిరో! తెల్పుమా

జగ—వారికీనగుబాటులెన్నఁడుఁ ♦ బాయకుండుట చాలదే
వేరుగానిఁక నేమికావలెఁ ♦ బేర్కొనంగ సుధీవరా!

మొ—చక్కఁరబొమ్మా! పెక్కులేల? వెక్కసంబగు నీ చక్కదనంబరయఁ జక్కెరవింటిజోదు మిక్కుటంబుగ నిక్కట్లముంపఁ జొచ్చె.

రెం—(తనలో) ఆ-వీనికీయలనాగపై వలపు జనించెనా యేమి!

జగ—హా నా మనోహరా! (యని మూర్ఛపడును.)

రెం— కం॥ నను బెండ్లియాడ నిన్నుం
దనివిసనఁ గను ముదమునఁ ♦ దని పెద

ము—ఆ-ఆ- (అని కోపమున) మూర్ఖా!
కనుగానట్లు ప్రేలితో
తనువేమఱి యుంటివేమొ ♦ దండించెదఁజూ.

ఏమేమీ!

ఉ॥ నేను వరించినట్టి యల ♦ నీరజనేత్రిని కూడఁగా మదన్
బూనితివే తలంపు నిను ♦ బోలెదు నీచులహా! జగంబునన్
గానఁగవత్తురే కృపను ♦ గాచితి మూర్ఖ తనన్నుశోకుతన్
బూనకకయ్యమేగు మెద ♦ మోహము వీడి త్వరన్నిరాశతోఁ.

పూజ్యుండగు నగ్రజుండనినైన వివేకంబు దెచ్చుకొమ్ము.

రెం—అగ్రజా! కంటగింపకొక్కింత దయార్ద్రహృదయుండ
వై నీచిన్నారిముద్దుతమ్ముని మనవి యాలింపుము.

శా॥ అన్నా! చిన్నతనంబునుండియును న ♦ న్నత్యంతరాగంబుమై
నెమ్మిక జేతినియప్పమట్లు కృపచే నెంతేనియున్ సాఁకి య
న్నన్నా! నేఁడిటు దుఃఖపెట్ట సతికై ♦ న్యాయంబొకో నీవె యి
ట్లన్నన్ వాంఛలు దీర్చువారెవరునా ♦ కన్యంతిఁ గూర్పంగదే.

మొ-చ॥ అనుజున కెట్లు పెండ్లియగు ♦ నన్నకె పెండిలిగాకయుండిన
న్ననవొకో యింతమాత్రమును ♦ గాలుల గ్రమ్మెనొ నీదుకన్నులన్
పనిచియొ యుందుఁజిమ్మి జము ♦ పాలిటికింతకుముందె యున్న్యఁడి

ట్లనినను జాలు మాయమిఁక నైన నను నీదగునోరు బాలికా!

రెం-ఉ॥ దుష్టమనంబుతోడ నను దూఱుచుఁబోరఁగనుంటివంచు వే
స్పష్టముగుగా గదన్న యిఁకఁ జాలును జాలును లేద నీకె నేఁ
డిష్టము గల్గెనేని యిది యెంతటికార్యము చూఁడు నీవునన్
గష్టము నొందఁజేసి బహు కష్టములొందఁగనేల సోదరా!

మొ—మూఢా! నాకేమి కష్టమురా!

రెం—అట్లనా? అన్నా! తెల్పెదవినుము నిన్ను సమరమున జయించియైన నీరమణిఁ జేఁబట్టువాఁడఁగాని ప్రాణంబులతో విడుచు వాఁడఁగానుజుమీ?

మొ—ఆ ఏమిరానీసాహసము?

రెం—పాపమింతపర్యంతము నీకు నెఱచితినని యే తలంచితివి కాఁబోలు!

మొ—(ఉగ్రకోపవముప)

శా॥ ఓరీ! యెవ్వఁడనంచు నన్ను మదిలో నూహించియున్నావొ మూ
ర్ఖా! రా! రమ్మిక నీబలోన్నతిని గర్వంబుగా నిమేషంబులో
నీలుగా జేసెదనాజిరంగమున నిగా నిర్మూలముం జేసెదన్
నారీరత్నముఁ బెండ్లియాడఁదగు సన్నాహంబులంజేసెదన్॥

సోదరుండవని తమింతుననుకొంటివి కాఁబోలు? (అనికత్తిదూయును)

రెం—ఓరా! వీఁడీ భామామణికై కామాయత్తుఁడై యొడలెఱుఁగక త్రోఁకఁ ద్రొక్కిన త్రాఁచురీతి మీద నురుకనుంకించుచున్నాఁడు. వీనిచేవ నంతయు నేనిప్పుడే తెలిసికొందు.(కినుకమైఁక త్తిదూసి)

మ॥ మతినిన్నాబ్జుఁడు పెద్దయంచుఁ దలఁప న్నాత్మసర్వమున్నాని యీ
గతిఁబైఁబైఁ బడుచున్న వాఁడవిదె వక్కాణింతునాలింపుమీ

క్షితియున్సాగరముల్ గ్రహంబులునుల♦క్ష్మిభ్రాతయు న్భానుఁడు
స్గతులన్దప్పినఁ దప్పనిమ్ము సిను నే♦ఖండితు రారా ఖలా॥

జగ—(మూర్ఛ తేరి యేమ్చుచు) అయ్యయ్యో! గోరుచుట్టు పై రోఁకటిపోటనురీతినో యీ స్థరఘా! నన్నేల యిట్లు కడగండ్ల ముంతువు! సుహృదయుండవగు నీవ యనాదరణేక్షణంబులు ప్రసరింప నోరులు నన్ను గాపాడువారెవరు? ఓ క్షీరసాగరాంతరపన్నగశయనా! పాదారవింద సేవాసక్తలక్ష్మీహృదయేశ్వరా! కరుణానిధీ! నేనెంతపాపి నైన నన్నొక్కసారిగ నరకముసకేల పాలఁదోలరాదు? ఆహా! (నిట్టూర్పు విడిచి) ప్రియమనోహరా! యింకను నిర్దయ వహింతువా?

క॥ మ్రొక్కెద ననాధనగు నెఁ
గ్రక్కునను సనాధఁ జేసి♦కావవె కరుణన్
బెక్కులు చింతల మునుఁగ
నక్కట! నా నేరమేమి? యారయఁ గదవే॥

(అని దిక్కులు పరికించి భయాక్రాంతయై) అయ్యో! యేమి యీ వోద్యము! వీరలిరువురు నన్నుగూర్చి కాఁబోలు యుద్ధంబునకు సన్నద్ధులై యున్నారు ఘోరా!

ఉ॥ సూనులు నిష్టబాంధవులు♦సోదరులయ్యలటంచెదన్ గృపన్
బూనక యొక్కనారికయి♦పోరుచుఁ బ్రాణము దీయఁజూతురే
సూనశరాసనవ్యధల♦స్రుక్కి మనోన్నతి నింక వేరుగా
నాననమెన్నఁడారయని♦యన్యుల ముప్పులు చెప్పనేటికిన్॥

శా॥ జారత్వంబె శరీరమున్ధనము నా♦శంబొందఁగఁ ద్రోవగా
జారత్వంబున బెక్కులిక్కటులు సీ♦చత్వంబుఁ బ్రాప్తించుఁగా
జారత్వంబునఁ బ్రాణమానములకున్♦సైతంబు కీడౌనుగా

అట్టులయ్యు నేకారణంబుననో
జారత్వంబు గర్భశత్రువునుగాఁ ♦ జర్చింపరీ మానవుల్ ॥

వీరిరువురుఁ బోరాటము సమయునట్లు తోఁచెడిని మందభాగ్యురాలను నాకట్టి పున్నమా? కావున నిట్లొనరించిన మేలు.

తే॥ గీ॥ రోషమధికంబగుచు వేరె ♦ యుంగకిట్లు
కన్నులెఱ్ఱఁగ నొండొరుఁ ♦ గదియనేల
చావనేటికి నాకునై సమరమునను
గ్రక్కునను జంపుఁడి నన్ను ♦ మ్రొక్కెదాఁ.

ము—ఓ విలాసినీ! నీవు చావనేల? నిన్ను నన్ను వేరుపరుప నెంచిన యీ కామాంధుని ఖండఖండములుగఁ జీల్చివైతు (అని తమ్మునిపై కరుగఁ జూచును.)

రెం—ఓరీ! వాచాటా! నీవా నన్ను జంపువాఁడవు! వాలుగంటీ! యీ పేరిలరిని గాలుపాలిటికిప్పుడే తోలి నీపాలిటికే తెంతు వగవకుము.

జగ—గాచబిడ్డలారా! కొంచెము తాళుఁడు నావాక్యములకింత సావధానులరై చెవిఁ జొరనిండు.

ఇరువురు—(సంభ్రమున) ఇద్ధవదనా! సిద్ధముగనున్నారము.

జగ—మీరిట్లుపోరనేల యొకరి చావొకరు కోరనేల? ఏనొక యుపాయంబు దెల్పెదనట్లొనర్చితిరా మీయిరువురకు క్షేమంబగు.

ఇరువురు—ఒప్పులకుప్పా! తప్పక యొనర్తుము.

జగ—మీకేలనున్న చెండునిట్లొసఁగుండు. నేదాని విసరివైతు. పిమ్మట మీలోఁ దొలుదొల్త దానినెవ్వరు తెచ్చిన వారినినే వరియింతు.

మో—మేలు మేలు బాలా! యుక్తియె సర్వము.

రెం—అంగనామణీ! అందులకేను సంగీకరించితి.

మో—ఇందుముఖీ! కందుకమిదిగో గైకొని విసరుము.

(అని చేనున్న బంతినిచ్చి తనయుంగీలు తీసి యుంచును.)

జగ—(బంతి చేఁగొని తనలో) ఓ లోకరక్షా! దీనజనపాలదీక్షాకంకణధరా! చక్రపాణీ! నా మనోరథసిద్ధి వడయ నీకందుకమునైనఁ గనుదవ్వునకుఁగొంపొమ్ము (బంతి విసరును రాసూనులు దాని వెంబడింతురు) భళిరా! కామరోగపీడితులై యొడలెఱుఁగక సాధ్వీమణుల బాధపెట్టు గట్టిడెందము గలవారికిట్టిదే శాస్తి. అయ్యో! ఇంతటితో సంతసింపనగునా! ముందెన్ని యిడుములు ప్రాప్తించనున్నవో! కావున నేనీ వలువలుగొని పురుషాకారము దాల్చి యా డక్కెనెక్కె నాచక్కనిజేని నన్వేషించుచుఁబోదు (అని వస్త్రములు తీసుకొని)

శంకరాభరణ రాగము: రూపక తాళము.

రక్తపక్షినా♦సక్తనెక్కుచు♦ముక్తినిచ్చెడుదేవరా!
నీ భక్తురాలను♦ రక్తిజూపుచు♦యుక్తినొసఁగుచుఁ-గావగా ॥ర॥
సుందరాంగ! ము♦కుంద! శ్రీవర♦మందహాసముతోడ నన్
డెందమునను♦బొందుపరచితిఁ♦గుందఁజేయకు♦మిందునను ॥ర॥
పన్నగతల్ప!♦సన్నుతాంగ! యా♦పన్నురాలిని బ్రోవవా
నిన్నువినా♦ నన్ను బ్రోవఁగ♦నున్నవా రెవ♦రెన్నవా ॥ర॥

(నిష్క్రమించును)

పంచమాంకము: ద్వితీయరంగము.

[స్థలము: కాననసీమ. జయంతుని ప్రవేశము]

నాథనామక్రియ రాగము: ఏక తాళము.

ఎందుపోతివే♦సుందరవదన! నా♦కుందుమాన్పవే♦మంజుసఖీ!
డెందముతొందర♦జెందకుండనా♦పొందుఁజెందవే♦యిందుముఖీ! 1
మందయాన! య♦మందానందఘు♦రంధరుఁడన్ నిను♦బొందితినా
పొందకున్న సుఖ♦మెందుఁగల్గదీ♦బొందకి♦నిందయుఁ♦గుందువినా 2

హా! జీవి తేశ్వరీ! జీవచ్ఛవంబువోలి యెన్నాళ్ళీ క్రూరమృగకంటక శిలావృతఘోరారణ్యమున సంచరించుట. అకటా! పురుషుఁడనైన నాకే దుర్భరచింతాజనకంబై దుర్గమంబైన యీసంచారము నిన్నింతగాసిపెట్టుచుండునోగదా! అయ్యో! యింకను గష్టములా! భీకరకఠోరగర్జనంబుల నిప్పులుమియుచు సంచరించు నిమృగావళుల కెఱగాకయుంటివా! ధీరమనంబులనైన నీఱుజేయు నిభీషణఘోషణంబులాలించియుఁ బ్రాణంబులు బిగఁబట్టఁగల్గితివా (ఆలోచించి) ఆహా! ఏమికతంబుననో నామనంబింకను నిన్ను జూచు పేరాసవహించియే యున్నది. మదనుండును నన్నుగారియవెట్టుచునే యుండెఁ! సుందరీమణీ! నిన్ను జూడఁ బేరాసవహించి యీబొందిని బ్రాణంబులు నిల్పితినిగాని వేరుకాదు. కటకటా!

ఉ॥ నీముఖచంద్రుఁ జూచి తరు♦ణీచన నేటికినాఱుమాసముల్
కాముఁడు పుష్పబాణములఁ♦గాకను వెట్టుచునుండె వానికిన్
మామనటంచుఁ జంద్రుఁడస♦మానపుబాధలముంచు వీరలన్
బాములు పెట్టవే నవులు♦పర్చవె నా వెత దీర్పవే సఖీ

శా॥ రావే పోల్పఁగ శుక్తిమీనగణముల్♦ రాజీవముల్ లేఁతలున్
రావే పోల్పఁగ బింబవిద్రుమములున్♦ రత్నంబులుం దేనెయున్
రావే పోల్పఁగ భద్రికుంభములు చ♦క్రింబుల్ నగంబుల్ సతీ
నీవా కన్నులతో రదచ్ఛదముతో♦నీటైన చన్దోయితో
శా॥ రావే స్త్రీజనరత్నమా! మరునిచే♦రంజిల్లుపుష్పాస్త్రమా!
రావే మత్తమరాళరాజగమనా!♦ రాకేందుబింబాననా!
రావే మారుకసారధారమగువా!♦రంభోరువా! చూడవా
నీవే చక్కని సమ్మయున్న ప్రియునిన్♦నిర్భాగ్యునిన్ గంటితో

అయ్యయ్యో! యింకను కృపఁబూనకుంటివా! మందగమనా! నిద్రా దేవియూ వరింప నినియమము నతిక్రమించిన నన్నేఁచుటకిదియా సమయము. నిప్పుదండనుండమి నన్నింతగానేఁచెను నీ మారుపటమే యవలంబించితివా!

హిందూస్థాని భైరవి రాగము: ఏక తాళము.

ఓ మారా!♦ఓ మారా!♦ఓ మారా!♦నీమతిమిఁకఁ దెలిసెను
నేమము విడకు♦బాములఁ♦బొమకురా 1.
ఏ రమాకు♦మార! రాకుమా♦యీ రాకుమారు♦నారినేచబిఅబిఅ
ఏర మాకు♦మారిన్నైరియమున♦నైరితినముజూపెదవేహరహర! 2.
జారా! క్రూరా! విరహవేదనాకారా!♦సారసాక్షుకృష్ణుకుమారా!
హరనేత్రాగ్నిపడినశూరా! ఛీ పోరా! ఛీ పోరా! చిత్తచోరా!
మేరను మీఱక మఱి మఱి మారా! ఓ మారా! 3.

ఉ॥ ఏమనివచ్చుచుంటివిర♦యీవు మనంబున సిగ్గు లేక నా
రామను మోహసీమనభి♦రామను గెల్వఁగలేక డాఁగి నేఁ
డామికచేఁ గనుల్దెలియ♦ కాముని జెంతను జేర్చుకొంచు నే

నే మగవాఁడనంచు నిపుఁడీపని కర్హుఁడనంచు నంగజా!
అబలులసహాయులై చిక్కిన వారినొకయాట యాడించి చూచుట నీచులకునైజమే గదా! కానిమ్ము వీని నాదరిఁ జేరనీకుండ నా సారసాక్షిఁ జేపెద.

ఉ॥ ఆయుధమేమి లేదని జవాతిశయంబును జూపుచుండెఁ బు
ష్పాయుధుఁ డితని నిగ్గెలువ శక్యట! నావశమా నెపంబు స
న్నాయుఁగఁ జూతచంద్రసుమ పద్మమిషంబున భాంగభాగముల్
ప్రేయసి! చూపి కన్బొమల వింట్లను జూపుల తూపులేయుమా

ఓసి! మదనా! దుర్మద! నాయెదిని పదనాయుధములీవిధముగఁ బొదుగుచుంటివేరా! శిరీషపుష్పకోమలాంగి నా మదవతీశిరోమణితోఁ బోరనేగా! ఏననేమి.

శా॥ ఏనుఙ్గా చెదలేర! మూర! కలహంబెన్నాళ్ళు గెల్చెదిరో
కానీ నీవిపుడేఁచి నిగ్గననోకోకాలంబు నే వెండి యీ
కాననంబంచరణంబొనర్చి యిటుమున్గా సంతయుందల్పకే
మీనాక్షిం జతనుంచి చూడనొకో నీమీసాలలో సవ్వలన్

(అని చనుచుఁ బురివిప్పి యాడు నెమిలిం గని)

ఇదిగో నిచ్చట సికేక యేకతంబున నాకసంబుఁ మొగిమిడి కేకలిడుచుఁ బురివిప్పియాడుచున్నది. దీని సమీపించి నా ప్రియురాలి వార్తలెట్లెంగినఁ దెలిసికొని యెద (చేరంజని)

కం॥ చిత్రపుచర్ణంబులతో
నేత్రానందకరమైన నెమ్మీ! యతి తా
పత్రియమునఁ బను శోభన
గాత్రిం ఘనవేణినిందుఁ గంటివె చెపుమా

అయ్యో! నానుములాలింపక యే యిది కేకరించుచున్నది. ఛీ!

మ॥ పురివిప్పంగను సాహసించితివి నా♦పూఁబోణి లేదంచకే
పురుడింపంగఁ దలంతువా విషధరం♦బుల్ నీవు గన్గొంటివా
గిరువంబెంతలో నెత్తికెక్కె సహహా!♦ కానీ యిదెన్నాళ్ళు నా
కేశభూ నీఘనసిలవేణిఁగని నేఁ ♦గాంతుల్ శిఖండి! నినుల్

(అని వడచి యొక కొలను గని) అహా! యీసరోవరము నాసరసిజా
క్షిని జాఁగుపచ్చునది. ఇవిగోఁ గచనిశంబములు. ఇఁక సందేహమేల?
అలఁతిపోలికలంగను గొనినంత మాత్రమునఁ జోరునెటుంగనౌను గదా.

కాంభోజి రాగము: రూపక తాళము.

పద్మశు క్లశంఖములతో ♦ భాసిల్లుపద్మాకరమా!
పద్మముఖి మఱుఁగు♦పరచితె చెపుమా 1.
నాకంజనేత్రి♦స్తైకత శోత్రిణి-నీకడనున్నద♦కాకను బెట్టకు 2.

అయ్యో! యియ్యది బదులిడునా? అదిగో నామూలసంచరించు రా
యంచలఁ డిగద

హిందూస్థాని బేహాగ్ రాగము: రూపక తాళము.

మరాళరాజమ!♦మందగామిని యీ
సరస్సు చెంతను న్న♦ జాగేల తెల్పుమ ॥మ॥

కష్టా! ఇదియును బదులిడదయ్యె. కానిమ్మా కాసారవారిజములలోని
మకరందమాని యాని మత్తిల్లి ఝంకృతులతో నేత్రపర్వమొనర్చుచుఁ
జనుచున్న యీషడమశేటులు నా మదవతినెఱుంగక యున్నె. ఓమ
ధువ్రతములారా!

హిందూస్థానీతోడి రాగము: రూపక తాళము.

జాలి పూని తెల్పవేఁడెద♦నీలవేణి కలస్థలములఁ

బోలికలఁ దెలిసియు మీ♦రేల పలుకకున్నవారు ॥జాలి॥

కటకటా! మలిమ్లుచులు సంగతులఁ దెలుప నేనాడైనఁ గంటిమా! పోనిమ్మా తరువులను దరువులపై నల్లిబిల్లిగ నల్లారుముద్దుపలుకుల నొలికించెడినీ చదువులపులుఁగులను బ్రార్థించెద.

హిందూస్థానీముఖారి రాగము: రూపక తాళము.

కలికనిందు♦కంటిరె యో♦చిలుకలార!♦చెప్పుడీ
పలుక రేమి♦పాపమీ♦యలుకమీకు♦న్యాయమే ॥కలి॥
తరుణిజాడ♦తెలియఁగింపరే♦తరువులార! కరుణతోడఁ
గరము మరము♦కలఁచెడి నా♦మరునిబాధ♦మాన్పరే ॥కలి॥

హరిహరీ! మాఱుపల్కరా? ఇది యేమి? (చెవి యొగ్గి) ఆతేమావిగుమ్మలమధ్యఁజేరియున్న పరభృతము కాఁబోలు నన్ను పలుచుచున్నది. ఆహా! ఇది గదా సత్కృప! (అని యొక రసాలసాలము గదిసి చేరఁగ)

హిందూస్థానీతోడి రాగము: ఏక తాళము.

కలికిని జూపవే♦కనిఁ♦గాఁ గోకిలా!♦ కనికృపతో
జాల♦మేల♦ తాళఁ♦జాల ॥కలి॥

తగురా! ఇది యెంతో యుపకారి యని తలఁచితినే! నాకలకింతలె దని కాఁబోలుఁ దనఁతిగొంతుకను బ్రకటించుచున్నది. ఛీ! మహోన్మత్తతవొడఁదలియక పికిలు దీనితోఁ బనియేమున్నది? అల్లదుగో నాపూర్వాదమాటున నేదియో కదలుచున్నట్లున్నది. (ఆలోచించి) ఆ-వెరెవ్వరు నామనోహారిణియే. హరిణీనయనా! యింకను నన్నేల డాయకుంటివి? నేఁ గనుగొందునో లేదో యనియా మాటుననుండి డాఁగుడుమూఁతలాడఁ జొచ్చితివి? రమ్మురమ్మరసితిని (అని చెంతకరిగి) అయ్యో! యెంత భ్రాంతిజెందితిని! ఇది మెల్ల మెల్లనఁ జివురుజొంప

ములు మేయుచు సంచరించు హరిణము కాని వంతవంత మొందించు నా యింతి కాదు ఐననేమి? యిది నా చంచలాక్షి జాడ తెలుఁగకుండునా తెలిసికొనియెద.

తే॥ గీ॥ వెడఁదకన్నుఁగవఁ గ్రాలు బెదరి బెదరి
నీవలెనె చూచు చంచలనేత్రి నిందుఁ
గాంచియుంటివే తెల్పవే కరుణ నాదు
కష్టముల నంతమొనరింపఁగా మృగంబ!

ఔరా! ఇదియుఁ బ్రత్యుత్తరంబియ్యదయ్యె! ఛీ! నా కెంతబుద్ధిమాంద్యము వచ్చెఁ బలుకు గోపకారణమై వచ్చు పవనుని వాహనంబైన యిది పల్కు నా? పల్కకున్న మానెఁ గాక మలయపవనుని వోచ్చటడించి నాకపకారయయ్యెఁగదా!

ఆహాహా! గంధవహా! నిన్నుసైతము నాపై జలమూనితివా?

ఉ॥ అండజయాన దండవిడఁ గల్లనఁ గ్రమ్మరుచుండ నాకుఁ గ
న్పండువ సేయఁ జన్నుఁగవపైఁ గల పయ్యెద బాపి ముంగురుల్
సింహగ ఫాలభాగమున నృత్యమొనర్పఁగ మై చలింప నా
యుండమరింతఁ జేర్చ బిగియారుకవుంగిటఁ గూర్పవే సతిన్

అట్టివాఁడవు విట్టి కట్టిడితనంబుఁగొని గట్టె నేపకుం బెట్టులంగీకరించితివో యెఱుంగ!

చ॥ వనమున వీడినట్టి సుమపంక్తులలోనన యున్న మేలివా
సనలను నల్గడల్ బరపఁజయ్య ఘ్రాణములందుఁ జొన్పి నా
మనము కలంగఁజేసి యనుమానక మాటికి నొంతువేల నీ
పనులిఁక దెల్లమయ్యెఁ గద వక్రతమానుమ వే తొలంగుమా

ఓరీ! నీ తులువతనంబు లేరికి సహింపనగును! నీవింత చెనఁటివగుట నే

చ॥ సలువ సృజించెఁ బట్టి నిను నాశమొనర్పఁగ గాఢపాత్తులన్
సిలుగులఁ బెట్ట దానవి యంకను గొంచు గుహాంతరంబుల
న్నిలువవె భీరువా!

పరుగత్తినంతమాత్రమున నిన్నవి విడిచెనా ? నీ పాటుఁబోతుతనమె
నెల్లడిఁ జేసికొంటివి. అట్లు విమవమి మఱియొక తెరువెఱుఁగమినే
కదా

పడియ నీటిని బచ్చికఁ గ్రోలుసట్టి యి
ట్టులను భుజంగిమంబుల విరోధులఁ జేసితివౌర మారుతా!

లేనిచో జంతుహింస చేయనొల్లని పితృకిమొకమేల హరులఁ బొరిగొను
ను? నీవు వాహానమైయుండుటం జేసి నీవెట్లు నడపినట్లు నడచుచురిడె.
(అని దక్కులను భూమ్యాకాశంబులను గనుఁగొని) జగన్మోహినీ !
జగమంతయు నీ చరిత్రముననె నిండియుండినగితిఁ గొడకట్టుడిసి !
ఏలయన

సీ॥ నీకర్త దక్కుల నిండించి హంసుఁడు
పశ్చిమాంబుధిఁ జొరఁ బాఱుచుండు
రవి క్రుంక నీకీర్తి రవములఁ దెల్పుచుఁ
బక్షులు గూండ్లకుఁ బాఱుచుండుఁ
బక్షులేగఁగ వ్రేలు పాడుచు నీకర్తి
నాలమందలతోడ నరుగుచుండ్రు
వ్రేలు పోయిన వెన్క రేవెల్గు స్వచ్ఛమౌ
నీకీర్తి దిశలను నించుచుండు

తే॥ గీ॥ భయము పుట్టించుచుండెను బాపతతికి
సంతసము గూర్చు సామాన్య జంతుతతికి

సుఖమొసంగుచునుండెను సుజనతతికి
భళిర! నీకీర్తిఁ బొగడనా బ్రహ్మవశమె॥

కాని శీతభానుఁడయ్యు నిదియేమి శశాంకుఁడు వేడికిరణములఁ బ్రసరించుచుండె. ద్విజరాజా! పయోముఖవిషకుంభమవా! ఔను తండ్రికి భంగములు కలిగించుటయుఁ జెల్లెలియిల్లు చెఱుచుటయు నీకే చెల్లినది

సీ॥ సన్మార్గవర్తన సల్పుచుందువు గదా
సన్మార్గమేదిరా చందమామ!
కువలయపతివిగా కువలయపతులను
గుదంతువేమిరా చందమామ!
రాజువయ్యును రాజ రాపుపెట్టెదు రాజ
చందమా యిది న్యాయం చందమామ!
తమము వారించు నేత! మము తమముననే
చంపెదునే యోరి చందమామ!
ఆ॥ వె॥ యమృతకరుఁడవు సకియ మృతులుగనొనరిం
చను వియోగిజనులఁ జందమామ!
చాలు నేయిదేల? జగమెల్లెడను నీవు
విషభవుండవగుట విదితమయ్యె

మఱియు నో మరుమామా! నాసరసాంగిసౌందర్యమునకు యీడునను గరువంబునఁ బూర్ణిమను నీముదువెల్లఁజూపి సరిగాకరువంబు తెలుగనరిగియరిగి కొన్నినాళ్ళు జనములకనులఁ బడకయుండి తిరిగి నానమాని నామానిని యాననమునకు సమానమగుదును తలఁపూని క్రమక్రమంబునఁ గళలనెచ్చించుచుఁ వచ్చి వచ్చి

భగంబునొందియు మచ్చరంబు మానని మానవంతుఁడవు గురుద్రో హివి నిశాచరుఁడవు నీతో నాకేమిరా!

కటకటా! ఈమారాదిహాతకులు నను నిలువనియ్యరు. అండ జయూనా! నాయందేమిసీ దండగేఁడులు విన్నను గుమురుగనుండ నిత్తురా.

ఇసీ! యిచ్చోటు వీడి నాచంద్రాననఁ వెదయుచు నొండెడకేగెద

కం॥ మదనుఁడు కదనమునకు స
మ్మదమునఁ గదియంగఁ బెదరు♦ మదపతిఁ గనినన్
బడలిడి ముదమొసరింపుఁడు
పొదలారా! వెదురులార!♦పుష్పములారా!

కం॥ పడివడిగ నడుప నడుగులు
తడబడె బడలికను నొడలు♦తడిఁ దడిచనిటుల్
గనుసనుములు పడి యడలెదు
జనునోడయు నడవి విడతునె♦పట్టుదనే?

కమాసు రాగము: రూపక తాళము.

హా! సుతాంగి!♦కానవముసఁ♦గానుపించవే
కోనసుంటివో యెఱుంగ♦మీనలోచనా!-హా!-హా!- ॥హా!॥
అడవిఁ దిరు♦గాడి యాడి♦బడ లియుంటినే—హా!—హా!—॥ హా!॥
ప్రాణసఖీ!♦ప్రాణములిఁక♦మేన నిలువవు—హా!—హా!— ॥హా!॥
కలికి!నాయెడఁ♦జలము మేల♦పలుకవేలొకో—హా!—హా!— ॥హా

(అని చనును. యవనిక పడును.)

పంచమాంకము: తృతీయరంగము.

[స్థలము: మఱియొక యడవి. ప్రవేశము: పురుషవేషమున జగన్మోహిని]

జంఝూటిరాగము: ఏకతాళము.

సుమవం జాలం బుడమితేడనే బహు బాముల ||సు||

అడవిన్ గమునర్ నమునర్ వడినేర్ బహు బాముల ||సు||

అమగా మడగా నిడ గా న్నెమగా నే బహు బాముల ||సు||

చ|| కనికరమూని తెల్పుఁడిట కంతుజయంతవసంతజిత్ప్రకా
శుని గరుణాగుణాకరుని శూరశిఖామణి నర్కతేజునిన్
బానరుసుధీమణుం బ్రియుని బూరుషసింహుని దారమానసున్
గనిన మృగేంద్రసత్త్వఖగ కాననజంతువులార! సత్కృపన్||

అకటా! యని మాఱుపల్కకుండెఁ. పోషింపు నానాథుఁ జూపకు
న్న నన్నైన నంత మొఱరింపుము. అయ్యో!

మ|| అలుకన్ నవ్యమృగా, గుండెదిగులు ప్లానావములేనియనీ
బలుకానన్ దిరుగంగనేర్తునెటులన్ బ్రాణేశ! నన్ బ్రోవవే
చలమున్ బూనఁగ న్యాయమే పలుకవే జాగేల రక్షింపవే
కలనైనం దలపోయలేదిటు వియోగబ్బిఁదనౌనంచు నేన్

మ|| అడవిన్ గాచిన వెన్నెలయ్యెఁగద యాహా! నాథ! నాజీవితం
బెడవోసియుసి దుఃఖభంగములలో సీఁదంగనయ్యెంగదా
పుడమిన్ భాగ్యము భోగ్యముండలఁపనే మ్రోలందగన్నిల్వఁగాం
చెడి భాగ్యంబును బొందఁగల్గితినయా సింపన్మరొండెద్దియున్

హా హరీ! యొలుఁగెత్తి యేడ్చుటకైన శక్తిలేదయ్యె. అవును మనమా!

సీ॥ ఇనుఁడున్న చోఁ గదా♦యింత బింబపుకాంతి
యినుఁడు లేకయెఁ గళ♦లెట్లు కల్గు
రాజున్న చోఁ గదా♦రాజిల్లు కలువలు
రాజు లేకున్న చో♦రాణ యున్నె
రాక గాంచినఁ దిమి♦రవిచార మెడఁ బాయు
రాక లేకయె యున్న♦కా్రిలునె విను
మాధవుఁడున్న కొ♦మ్మసొబగు కనుమాధ
వుండు లేనితఱిసొం♦పుండునేమొ
ఆ॥ వె॥ మిత్త్రుఁడుండినఁ గద♦మెరయు రాజీవముల్
మిత్త్రుఁడుండక యవి♦మెరయుచున్నె
యుర్విఁ బరమసుఖము♦నొసఁగఁ జాలిననాథుఁ
డుండకున్న మోద♦ముండునెట్లు
(అని నడుచుచు రెండు గువ్వలఁ గనుఁగొని)

కట్టా! మున్నొకతఱి సంచారమున నిట్టి జంటపిట్టలనరసి ‟ప్రియా!

ఉ॥ జవ్వనమంకురింపఁగనె♦జంటనువీడక సంచరించుచుని
గువ్వలపొందికల్ నడత♦కూర్పు ముదంబ”ని తెల్పఁ బ్రేమమై
‟జవ్వని! రాష్ట్రముం ధనముఁ♦జంచలమెల్లపుడున్నె కష్టముల్
గవ్వకునైనఁ గావుచుమి♦కాంతయుఁ గాంతుఁడు వేఱుగానిచో

మరియు

మ॥ ధనముంధాన్యములున్సువర్ణమయసౌ♦ధంబుల్ బలంబుల్ సఖీ
జనముల్బంగరుతూఁగుటుయ్యెలలు వి♦స్తారంబుగానుండియున్
గనరేసౌఖ్యము దంపతుల్సతి! వియో♦గంబబ్బినన్బీదలై
ననుగానక్ దిరుగాడుదంపతులెయె♦న్నన్ సౌఖ్యముం గాంత్రుగా”

అని నన్నూఱడఁ బల్కినపాణేశుఁడా విధివశంబున నన్ను గానకెన్ని దుస్థరావస్థలంజిక్కెనో కదా! హా! నరహరీ! పెక్కులిక్కట్టుల పాలుచేసి కంటక శిలావృతకూరమృగసంకులంబైన యిమ్మహారణ్యమున నీరాహారంబులిడక యలయించి, సొలయించి, పొలియించిన నోర్చుకొని యుండుఁ గాని యేమహాభాగుని పాదపద్మంబులు పూజించి ధన్యత వడయకుంటినో, యేసుందరవదనారవిందు బిగికౌఁగిటఁ జిక్కి దుర్భరచింతాసాగరమీఁదనుంటినో, యే సుగుణరత్నాకరుని చెలిమిచేఁ బ్రఖ్యాతిగాంచనుంటినో, యట్టి నామోహనాకారు, నా మనోభవు, నాజీవితేశు నెడబాపనట్లోర్తు ఇంక నా కేది తెరువు. అయ్యో! మున్ను నేనెంతఘోరపాపాత్ముఁరాలను గాకున్నచో నర్థిజనకల్పకదుమసమధికసమర్థుని కటాక్షవీక్షణము లిప్పటికైన నాపైఁ బ్రసరింప కుండునా.

తే॥ గీ॥ నిరజాసనురాణి! యో నీలవేణి!
సైకతశ్రోణి! యో వాణి! జలపాణి!
చక్రపాణిస్నుషా! గిరిజసఖి! యో స
రస్వతీమనోహరి! యను రాగమిదయె

చ॥ జననము గాంచినందిమునఁ జకీని బెండిలి యాడి మీఁదనా
యనహృదయప్రదేశమున నాభరణంబయి యుంటివీవు వీ
డను మనమొప్పమింగద విడంబనమేలను నన్నునట్లె భ
ర్తను గనజాలిఁబూనఁగదే తామరసాంఘ్రి! భుజంగవేణి! శ్రీ!

ఉ॥ ఓ యగరాజపుత్రి! యయయో! గుణభూషణ! యోసుమంగలీ!
యో యలివేణి! యోరమణి! యోఫణిభూషణురాణి! యంబ! కా
త్యాయని! కాళి! యీకిరణి వ్యాకులపెట్టెదె నాథుఁజూపు దా

నారాయణి! పద్మపాణి! హితకారిణి! భాసురవాణి! భైరవీ! అకటకటా! జగజ్జననులారా! ఏలపలుకకున్నవారు? పుట్టిననాటనుండి మీపాదపల్లవంబులే యేమఱక కొల్వనా!

ఉ॥ కన్నడ సేయఁగాఁ దగునె కావరె నన్ను దయార్ద్రదృక్కులన్
గన్నను బ్రాణనాయకునిఁ గ్రప్పుడఁ జేయరె మాతలార! హా!
యెన్నఁగ మీకుఁ బోలెపతి యీశుఁడు కావున వానివీడి యీ
యన్నులమిన్నలుండ కెటులారసిచూడరె నెమ్మనంబునన్

ఇసీ! ఎంత తపానగించుచుంటి! దుఃఖావేశంబునం బురుషాకారంబు ధరించిన చందంబు మఱచి యిట్లడలఁజెల్లునే! పురుషధైర్యంబవలంబింప నిదిగదా సమయము. లేనిచోఁ గార్యహాని ఘటిల్లుటయు నాతనదుఃఖాంబుధిఁ జొరుటయు సంభవించు. కాననెట్టులైన గోడు మాని యుంటయే సర్వశ్రేయము. కార్యనిర్విఘ్నమునకై శేషశాయి నొకమాఱు స్మరియించి వేడ్కొనియెద. (ముకుళితహస్తయై)

——: దండకము :——

శ్రీమానసాంభోజమాధుర్యచోరా! శుభాకార! వీరాధివీరా! మురారీ! హరీ! సారసాక్షా! సురారాతిశిక్షా! యనాథాళిపక్షా! ననుం బ్రోవకున్నాఁడవా వేదముల్దెచ్చియా బ్రహ్మకర్పింప మత్స్యంబవై సోమకుంజంప వారాసి సంచారముం జేయుచున్నాఁడవా! లేక కూర్మంబవై మందరాద్రిన్ దగన్మోయుచున్నాఁడవా! కాక సంద్రింబు నన్మగ్గి యున్నట్టి భూదేవినిన్గొమ్ముపై నిల్పియుంచన్ వరాహంబవై యబ్ధినున్నాఁడవా! యట్లుగా దేని ప్రహ్లాదునేఁడి హరింజూపరా యంచు దైత్యుంబు దండించుచుండన్ నృసింహంబవై లోనికంబంబునందుద్భవంబందియున్నాఁడవా! గుజ్జరూపంబు వే తాల్చి దీనంపుపాఱుండవై

మూఁడుపాదంబులే మోపఁగాఁ జాలు భూమిన్ బలిఁ గోరి పాతాళ లోకేశుగాఁ జేయుచున్నాఁడవా! జామదగ్న్యుండవై నీకుఠారాహతిఁ రాజమార్తాండులన్ నాశమానట్లుగాఁ జేయుచున్నాఁడవా! కౌశికుం గూడి ఘోరాటవిఁ దైత్యులం జంపుచున్నాఁడవా! లేక సీతాసమే తుండవై లక్ష్మణుండుండఁగాఁ బర్ణశాలాంతరాళంబునఁ వాసమున్నాఁడవా! లేక మారీచమాయాకురంగంబు వెన్నాడి చక్కాడుచున్నాఁడవా! యట్లుకాకున్న సౌమిత్రితో దండకారణ్యసంచారమున్ జానకిం గాంచనై చేయుచున్నాడవా! కానిచో వీరు సుగ్రీవు సఖ్యంబునఁ భూమిపుత్రీసమాచారమాలించి యాపిమ్మట న్వానరుల్గొల్వ వారాసి బంధించి లంకఁ బ్రవేశించి క్రూరాధముఁ రావణుఁ దునించుచున్నాఁడవా! రామకృష్ణుండవై పూతనఁ మున్నగాఁ గల్గు ప్రచ్ఛన్నరక్షస్సులఁ దున్నుచున్నాఁడవా! మన్నుదిన్నాఁడఁ లేదు లేదంచు లోకంబులఁ దల్లికఁ నోటఁ జూపించుచున్నాఁడవా! లేక కాలాగ్నికిఁడో విషంబున్న తోయంబులన్గాళియున్ బుద్ధి గల్గఁ శిరోరంగదేశంబునఁ దాండవంబాడి నొప్పించుచున్నాఁడవా! యర్ధరాత్రిఁ మహాభీకరంబైన దావాగ్నిలోఁ జచ్చుచున్నారమో కృష్ణ! కృష్ణా!, కృపాగా! త్వరఁ బ్రోవవేయన్న మీరల్లనుల్మ్రింగియుఁడే నార్పెదఁ దానిసంచున్ భుజింపంగనున్నాఁడవా! గోపికల్ స్నానమాడంగఁ జేలంబులన్నిడి నీరంబులన్జొచ్చి కేళిన్మనుంగఁ బరీక్షింప నుల్లంబులవ్వారి వస్త్రంబులన్దోసి భూజంబుపై నెక్కియున్నాఁడవా! యంబరంబుల్ గృపఁ సిగ్గు వోనాడకివ్వంగదేయంచుఁ బ్రార్థించు గోపాంగనాశ్రేణితో మందహాసంబునఁ నర్మవాక్యంబులం బల్కుచున్నాడవా! పెద్దకాల్వానిందుర్గ్రహం కల్పింన ఛత్రింబుమై శైలరా

జంబునన్ హస్తపద్మంబులన్దాల్చియున్నాఁడవా! మాతులుండైన కంసుజలంబూని పీచంబడంగించుచున్నాఁడవా! రుక్మిణీదేవిసందేశ మాలించి కాత్యాయనీమందిర ప్రాంతవృక్షంబులన్దాఁగియున్నాఁడవా! క్రీడి దాయాదులన్గెల్వ సారథ్యముం జేయుచున్నాఁడవా! బుద్ధరూపంబునన్ ధర్మమార్గబులన్నీవిడి పాషండులై యున్నదైతేయులన్ న్యాయమార్గంబులన్ ద్రిప్ప యత్నించుచున్నాఁడవా! కల్కివై నీదు పాదారవిందంబు లన్గొల్వకే శూన్యసంశీలురై యున్న విప్రక్షత్రశూద్రభూపాలురన్ వెండి సన్మార్గులంజేయుచున్నాఁడవా! కారణంబేమి నన్ బ్రోవకున్నాఁడవో దేవదేవా! ముకుందా! విచారార్థకారంబునన్ జ్ఞానశూన్యంబునం జేరిలెదన్నాక నీకుంబరాకేరియార్తరక్షామణీ! ద్రౌపదీమానమున్ గుంభిజంభారిప్రాణంబులన్గావలేదా కుచేలార్తిఁ బోఁదోలలేదా పనుల్గల్గియున్నం బ్రపంచంబునన్నీకు మాటేది నాగోడుమాన్పన్ గదే నాథుఁ గూర్పన్ గదే సర్వభూతాత్మకా! దివ్యమూర్తి! దయాళూ! నమస్తే నమస్తే నమః.

(నిష్క్రమించును.)

తెర వ్రాలును.

ఇది పంచమాంకము.

శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము.

షష్ఠాంకము: ప్రథమరంగము.

[స్థలము: ఉద్యానవనము. గుణవతి శోకతప్తయై పాడుచుఁ బ్రవేశించును]

నవరసకన్నడ రాగము: ఏక తాళము.

! జనకా! హా! జనక! నన్నువీడితివే నీజవ్వ దవ్వ జేసితివే ॥హా॥
మరితపైఁ గామంతపై మమత తాలంగనే యమరులఁ గూ
మనుచునుంటివె మనుచునుంటివే ॥హా॥
! నాయన నినువినా నయనములువే రోకనిఁ గననేర నేర
ను గననిమ్ము నన్ను గననిమ్ము నన్ను గననిమ్ము ॥హా॥

డ్రి! తండ్రి! నీకొక్కపూరుషకిశోరము జనింపమిఁ గదా యొరుల క్షింపనయ్యె! అయ్యదివోనిమ్ము. నావివాహానంతరమైనఁ గొం యాకఠినవిధి నిన్నింతటనె యంత మొనరింపవలెనా! కట్టా! యా నెలలగడువొసంగి “రాజపుత్రీ! నీ యిచ్చవచ్చిన రాకొమరు నీవు ఞ్జి యాడుము. లేనిచోఁ బిమ్మట నిన్నేక్షత్రియకులజునకైన నిచ్చి

యుద్వాహంబు గావించి యాతని రాజ్యాభిషిక్తుఁ జేసెదన" ని వ్రా
చ్చి యున్నాఁడే యీ మంత్రివరుఁడు నేనేమి సేతు! ఎల్లియొక్క నర
పతిసుతుని జంటఁ గెంటి నా కంఠమున ఉత్రాడు వేయింతురు
కాఁబోలు. అయ్యో!

చ॥ మనసున కెక్కినట్టి నవ♦మన్మథునుత్తముఁ బెండ్లియాడక
జనములు కోరి తెచ్చిన దు♦ర్జనుని నే వరియించుటెట్లు

ఇఁక! నాకేది యొనర్చుటకు నుపాయాంతరము లేదయ్యె. నానుడు
లాలించువారైన లేరైరి

కా

వృష జనకుఁ బితావఁ దల♦పోయుదు నాతఁడు పోయినట్టి పో
కను జనులే తలంపఁగను♦గట్టడి కార్యమటంచుఁ దోచెడిన్

అక్కటా! ఈ వనలతాభవనంబుల సంచరించుట కిది కడసారి యా
టచేఁ బ్రేమాతిశయంబున నే వృద్ధిపొందించిన వీరలకు నాయుదంతం
బెఱిఁగింతు

సీ॥ నాలుగుత్తులతోడఁ♦బొలుపు వహించిన
మల్లియా! నీపూలు♦గిల్లఁ బోను
బంగారమును బోలి♦రంగారు చేమంతి!
జడనింక నీసనల్♦ముడువఁ బోను

అయ్యో! తృణపూల్యశతపత్రికలారా! సౌందర్యమదాతిశయోల్లాస
బున మునింగి మీకుఁ బరిపరివిధములఁ బరితాపము గలుగఁ జేసిన
నన్నాదరించు మీమేలిగోనము లత్యంతప్రశంస నియములు గదా

లేతాకులం బొల్చు♦మాతవృక్షములార!
సలిలంబులింక మీకుఁ♦జల్లఁ బోను

ఆహా! (అని నిట్టూర్పు విడిచి కొంతతాళి)

కల్వతామరలున్న♦కాసారమా! నీదు
జలముల నింకఁ గ్రీడ♦సలుపఁ బోను

[అని దీర్ఘాలోచనాపరురాలై నిలుచును. జగన్మోహిని దుఃఖించుచుఁ బ్రవేశించును.]

సీ॥ ఎన్నఁడు నాకు నీ♦పున్నమతేని హా
సించు మోము గని వ♦సించుటబ్బు
ఎన్నఁడు నాకు నీ♦యింపైనగాత్రంబు
కౌఁగిటఁ జేర్చెడి♦కాలమబ్బు
ఎన్నఁడు నాకు నీ♦వన్నియ చెక్కిళ్ల
ముద్దులు గొనియెడు♦మోదమబ్బు
ఎన్నఁడు నాకు నీ♦హేమపదంబులు
పూజలొనర్చెడి♦పుణ్యమబ్బు
తే॥ గీ॥ ఎన్నఁడైనను నిన్ను నా♦కన్నులారఁ
జూచు భాగ్యంబునకు నింక♦నోఁచియున్న
దాన నే నే మనోహర!♦మానచోర!
జీవితేశ్వర! కౌఁగిటఁ♦జేర్చు విభుఁడ!

గుణ—తే॥గీ॥ కటకటా! యింక నెవ్వారు♦కలయఁ దిరిగి
మెలిపూలవాసనలను♦గ్రోలి గ్రోలి
చాయల నొకింతసేపు వి♦శ్రాంతి జెంది
జలములో నఁగి సాఁకెదరో యో♦చారువనమ!

ఈజన్మమున నింక నే యుపచారములఁ జేయ. జనకా! నిన్ను గలయఁ దనుచున్న నీపుత్రికామాశింజేరఁదీయుము హా! (అనిమూర్ఛనొందును)

జగ—ఇదియేమి? ఈసమీపమున నొక యార్తధ్వని వినవచ్చెడిని. అది నా నెచ్చెలిది కాదుగదా! పోయి పరీక్షింతు.

(సమీపించుచున్నది.)

గుణ—(లేచి) హా! తండ్రీ! కాలాతీతంబగుచుండెఁ గాఁబోలు. ఇదిగో వచ్చుచుంటి. (అని సరస్సుఁ గురుగుచు మార్గమధ్యమున జగ—నిగాంచి తెల తెల్లఁబోవును.)

జగ—ఔరా! యీకన్నెలమిన్న యెవ్వరో విన్నదనముఁ గన్నయట్టి వదనము తెలిపెడిని. ఈపట్టణమేదయో యిందలి వైచిత్ర్యములేమియో యీమెనడిగి తెలిసికొనియెద. (అని సమీపింపఁబోయి) అయ్యో! పురుషరూపంబునున్న నే నీమెకడకుఁ జనిన ముప్పు వాటిల్లునేమో? కాకున్నను నా వచనంబులకీ పువ్వుఁబోణి ప్రత్యుత్తరంబిచ్చునా? కానిమ్మెట్లైనసరే నేనీపె దగ్గఱ మాటలాడెంతు. (దగ్గరకుఁబోయి) మానినీతిలకమా!

గుణ—(భయసంభ్రమాశ్చర్యంబులొందుకొనఁ గ్రేఁగంటచూపులు ప్రసరించుచుఁ దనలో) ఆహాహా! యేమి యీశృంగారాకృతి! కన్నులు చెదర దేదీప్యమానమై ప్రకాశించు నీపురుషుఁడెవ్వడో! మనమా! కలఁత వడకుము. (అని చనఁబోవును)

జగ—చెలియా! నిలువుము. (అని తనలో) ఈమెకింతలోన నె ముఖంబున నొకవిధంబగు మార్పు జనించెనే! మునుపటివలెఁ గాక

చ॥ మొగమును చంద్రుఁడౌర! నగు•వున్నమ వెన్నెలకాయనందు పైఁ
దొగలను నేత్రముల్ విసువ•దొంగలవోలెను డాఁగియుండి యా
సొగసగు ఘ్రాణచంపకము•చూచుచుఁ జూపుక్కుల తేంట్లు బాఱఁగా

వగ నెడఁ బాసినట్లు కనవచ్చెడి దీనికి హేతువేమియో॥

(ప్రకాశముగా) కాంతామణీ! నీవెవరవు? నీనామమేది? ఈపట్టణ విచిత్రములేమి? నీకే నేమియుఁ గీడొనరింప. నాకీసమాచారము సవిస్తారముగా నెఱిఁగింపుము. నీవు నా సోదరివి సుమీ?

గుణ:—(తనలో) అయ్యయో! ములుకులఁ బోలు పలుకులాడఁ జొచ్చెనే (ప్రకాశముగా) పుణ్యపురుషా! నేనీ యూరి రాజుకొమార్తెను. నాపేరు గుణవతి. నాపితృమరణానంతరమునుండియు నీ పట్టణమరాజకమయి యుండె.

జగ:—కష్టా! నీకష్ట యాపద ఘటిల్లెను! నీ తండ్రికి పుత్రసంతానము లేదా?

గుణ:—లేరా గేహినరా! సూనులు సున్నయాటనే నాకు మఱింత చేటువాటిల్లె

జగ:—అది యేమి?

గుణ:—జనకుండు చనిన యనంతరము మంత్రిసత్తముండు నన్నుఁ జేరఁజీరి రమణీ! నీకాఱునెలల గడువొసఁగితి. నీయిచ్చవచ్చిన రాకుమారుఁ బెండ్లి యాడుము: లేనిచోఁ బిమ్మట నిన్నేగోపాలబాలకునకైన నిచ్చి యుద్వాహంబొనర్చి యాతనికిఁ బట్టము గట్టెదనని చెప్పెను. ఆ యవధి దినములు నేఁటితో సరి. నాకేమియుఁ దోఁచకుండె (ఏడ్చును)

జగ:—ఏడువకు కలవాణీ! ఏడువకు

గుణ:—నవమన్మథాకారా! మీరేవంశజులు! ఎందుకై యిటులేతెంచితిరి?

జగ:—చ॥ నేనొకరాచబిడ్డను నమిలిం జొరఁబాఱితిమిత్రుఁ గూడియా

మానధనుండు వీడినను • మాయము కానెటో నేను వాసికై
కానలఁ బట్టణంబులను • గాంచుచునుంటిని గాని నేటికిన్
గానఁగ రాఁడు నిక్కమెఱుఁ • గన్ సఖుఁడుండెడు చోటదేదియో

గుణ:—(తనలో) బళిరే! నాతండ్రికీర్తినిలుప నాకిట్టి యుత్తమ పురుషుఁడు లభించె. కాలయాపనమేల? (ప్రకాశముగా) మనోహరా!

జగ:—(భయవిస్మయముల) తాళుము తాళుము మాని—

గుణ:—రమణా! నీవెన్నియన్నను నేనే నీయండనుండ నే నిశ్చయించితి

జగ:—(తనలో) కటకటా! పద్మనాభా! మరల నాకిదియొకటి కూర్చితివా!

ఉ॥ ఏమనవచ్చుదాని నిఁక • నేనియమమ్ము తప్పఁగొంటకున్
గామినికేను పూరుషుఁడఁ • గానని తెల్పనె—యట్లు తెల్ప నా
కేమి విపత్తుమూఁడునొ—య • దేటికి ధీరమనంబు తోడనో
భామిని! నన్ను వీడుమన—• బ్రాణము వాయునొ బాధపెట్టునో

అయ్యో! నాకెయ్యదియు స్ఫురించకున్నది. ఏమైనఁ జూతుఁగాక తొలుత నీకిది తగదని ప్రార్థింతు. (ప్రకాశముగా) చంద్రాననా! కష్టాంబుధి నోలలాడునన్నిట్టి కోరిక కోరఁగునా! ఒక్కింత యాలోచింపుము.

గుణ:—రాజా! దుఃఖతిమిరముఁ బోఁదోల సమర్థుఁడవైన నీవే యిట్లన్న నాగతి యేమగునో తలంపుము. అదియుఁగాక నాచరిత్రము కడముట్ట వినుము. నియమితకాలంబు నేఁటితోఁ జెల్లనుండుటచేఁ మంత్రివరుఁ డొసఁగు వరుని జెట్టఁబట్టనిచ్ఛ జనింపమిచే నేనీ యుద్యానవనవననిలయమునఁ బడి దివికేగఁ దలంచితి. ఇంత నీదివ్య

సుందరవిగ్రహము కంటఁ బడ విచారాంధకార మెడఁబాసి మార
గ్రహంబు పీడింపఁ జొచ్చె.

హిందూస్థానితోడి రాగము: ఏకతాళము.

ఆరయుమా♦ఆరయుమా-నా చెలి♦మారసుందరాకారా! ధీరా
మారు♦క్రూర♦నారాచపరంపర♦బారికి నేనోర్వఁగ లేరా
ఆరసినా చెలులన్♦గారవమింపారన్♦జేరఁ దీసెదనుచున్♦గోరియుం
టినేనిన్ ||ఆ||

జగ—తగవగునే♦తగవగునే తలఁపక♦తరుణిరో! నన్ గోరన్
బాగు♦బాగు♦వేగిరపడి♦వే గుట్టగాకుము శ్రీసుతుబాకలను
మగువరో సన్నోరన్♦జగము నిన్ను గనినన్♦
అకటమువర్చఁగానన్♦వగనుమానుమింకన్ ||త||

గుణ—నీమనసు కరఁగదా!

హిందూస్థానీ భైరవి రాగము: ఏకతాళము.

రార♦మార♦ సుకుమార!♦రార♦మార
మారు♦క్రూరు♦బారికి నే నోర్వఁ జాలఁ ద్వరఁ గలియఁగ ||రా||

జగ—కోర♦మేర-నారి! నను♦గోర♦మేర
మారు♦క్రూరు♦బారికనీ వోర్వలేక నన్గవయఁగ ||గో||

గుణ—మృగయుభంగి ♦ రగులు ♦ పగను♦ నెగడ-నోర్చెదే♦మగువ♦మి
గుల♦వగలఁ♦బగుల♦నగమునోర్చెదే॥ సుకుమార-రార మార ||రా||

జగ—ముగుద! నీకుఁ♦దగదటంచుఁ♦దగవుఁ దెల్పితి
నగదె♦జగము♦మిగుల♦నగలఁ♦బొగలనేటికి ||నాగినను గో||

గుణ—సుగుణమూర్తివగు నిన్ను వరించినందునకా నాకు
నగుఁబాటులు?

జగ:—కీరవాణీ! కులశీలవయోరూపములు బాగుగ నాలోచించి మరికోరవలయుఁగదా

గుణ:—రాజవరా! నీసౌందర్యమునకు సాటి నీవే గాని వేఱొకఁడులు తపమొనర్చినను నింకొకఁడేమి గాఁడు వయసునఁ బిన్నవు. "ముంజేతి కంకణమునకు కద్దమేటికి"నునట్లు గుణములకా ప్రాణసఖుఁడు గాన్పించమి ఘోరారణ్యములఁబడి పడి యిడుములొందు సతిప్రియులు చాలవా! కులమునఁ క్షత్రియుఁడవు.

హిందూస్థానితోడి రాగము: ఏక తాళము.

మారసుందరా! ♦ కోరియుంటరా ♦ నారినేఁచనీకు ♦ మేరగాదు రార ॥మా॥
మారునిశరముల ♦ బారికోర్వఁకనేఁ ♦ గోంతిరా మాఱు ♦ దారిఁజూపవే

జగ:—ఏమనందును ♦ భామినినీవిట్లు ♦ కామమునననాబ్రములు పెట్టఁగ నిరుపేదనై వాదచారుఁడనగు నన్నుఁ గోరుట యెట్టిపాడియో యోచింపుము.

గుణ:—గుణములు గాని ధనధాన్యములు గావు దేహికిఁ గావలసినవి

హిందూస్థానిభైరవి రాగము: ఏక తాళము.

జాల ♦ మేలరా! ♦ తాళి ♦ జాల ♦ మేలరా! జాలి లేదొకో ॥తాళ-జాల॥
జగ-మేల ♦ మేలొకో ♦ బాల ♦ మేల ♦ మేలొకో ♦ బాళిమేలొకో ॥మే॥
గుణ-చూడనౌనొకో-బల్లిర! ♦ చూడనౌనొకో ♦ వేఁడినచెలిఁ ♦ గూడని యెకి ♦ మీఁడీ ♦ నీమజగములందుఁ ♦ బాడియౌనొకో ॥బల్లిర-చూ॥
జగ-మొసమయ్యెఁగా-గాక ♦ మోసమయ్యెఁగా ♦ గాసిపెట్టనెంచెదవు ♦ భాసురాంగి! తలఁపకుండ ♦ వీసమైనను ॥రాక-మో॥

గుణ:—సుగుణవర్యా! నెమ్మదిని బూర్తిగనాలోచించి చేసిన పనియేసుమీ?

జగ:—కరియానా! నేనట్లు తలఁపను. తొలుత సౌందర్యము నకు వలచి యవలఁ బశ్చాత్తాప పడువారెందరు లేరు?

గుణ:—భూరమణా!నావిచారముఁ బాఱఁదోలగల నీవీకఠిన వాక్కులచేఁదొలి సిలుగులకుఁ దోడుగా నా యులరువిల్లుకోల్తలఁ నోర్చియుచుంటివి

యదుకుల కాంభోజి రాగము: రూపక తాళము

మానినీనవమదనా!-యా♦సూనశరుని♦గ్లానిఁ దీర్పుమ ॥మా॥

కన్నులు♦గలిగినందులకుఁ♦గాంచవలసిన భాగ్యము నీ

గాత్రిమును♦గాంచి♦కాంచితి ॥మా॥

కాయము♦గలిగినందులకు♦ గాఢాలింగన మొనర్చ

కంతుని బలు♦పంతంబుల♦నంటి మొనర్పఁగ నెంచితి ॥మా॥

జగ:—వామాక్షీ!నామనోదుఃఖమెఱయకే నన్నిట్టియుత్కృష్ట మునకోరికఁ దీర్పుమనుచుంటివి. నీకోరినప్రియుఁడు దొరకమిఁ బ్రాణ పరిత్యాగమొనర్ప నిశ్చయించిన నీవంటి కొంతయో నాప్రియుఁడు కానఁబడమిఁ గల్గుదుఃఖము నాకునంతయేగదా? అయ్యో! నాకన్న నీకింకను సౌఖ్యమే. ఏలయన నీవంతఃపురో ద్యానవనంబుల సంచ రించుచు: నిష్టపదార్థంబులనారగించుచుఁ జీనిచీనాంబరంబులఁ గట్టి మెలఁగుచుంటివి. నీకుఁ బ్రియసఖుఁడు దొరకఁడను చింతయే కాని నావలెఁ బ్రాణమిత్రుఁడెడబాసి కనఁబడఁడను వంతలేదు. మఱియు నేఁ దిరుగరానిదేశంబులు తిరిగి పొందరాని కష్టంబుల నొందుచుంటిని.

గుణ:—కష్టములకెడమగునుపాయములనే కదా నేనుడివితి. ఔరా! సిరిరామోఁకాలొడ్డువానిఁనిన్నుకనిగంటిని(తనలో) ఈతఁడే నెన్నియన్న వినకుండె.ఇఁకవీనిగెలువనుపాయమేది!(ఆలోచించి) నేనిసు

మంతకఠినముగ సంభాషింతునప్పటికైన వీనిపట్టు వీడకుందునా (ప్రకాశముగా)

హిందూస్థానీతోడి రాగము: రూపక తాళము

కరఁగకుండెనా? క్రూరిరా! నీ యెద ॥క॥
ఆరయుము♦వారిని నిక్క♦మార♦క్రూరు♦బారిఁ జేర్చక ॥క॥
అన్న! నీయుదకూరిచిత్తా!♦యెన్న వజ్రమో లోహము కా
కున్నదోఁ♦గన్నీరునించు♦నన్నుఁ జూచి జాలి గొనవు ॥క॥
నీతులు నీటను గల్పనా♦ఖ్యాతి మంటఁబెట్టి కాల్పనా♦నాతియు
స్సురన్న నేరా!♦పాతకంబు కాదటరా! ॥క॥

జగ:—(తలపంకించుచు) మగువా! యిది సరిఁ దగదు (అని యాలోచించును)

గుణ:—కాతిరతిను♦ నాతి వీడెదే♦చేతఁగానివానివో లె♦కూతలఁగూ
సెదవేరా!♦ కైతవమును వీడవేరా ॥క॥

జగ:—(తనలో) కష్టా! నేనేమిసేయుదు

గుణ—వేయి యన్న నిన్నువిడుచుటనున్న. రమ్ముకౌఁగిలిమ్ము (అని మీఁదకిరుగును)

జగ:—(చేయి యడ్డపెట్టి తప్పించుకొనుచు)

ముఖారి రాగము: త్రిశ్రజాతి ఏక తాళము

తాళు♦తాళు♦బాలరో! యీ♦బాళి నీకు♦మేలౌనో

గుణ:—చాలుఁ♦జాలు నీతులను♦జాలఁ♦బేరిలఁ బోకుమింకఁ
దాళఁ♦జాల♦జాల♦మేల♦హా? గూర్పవేమిరా

సుకుమారశరీరా! నీమూర్ఖతనింకను వదలకుంటివా నిన్ను పట్టి బంధించియయినఁ జనెదను.

జగ—(లోలోన) అయ్యయ్యో! యీపె గట్టిపట్టుపట్టినదే! కానిమ్ము రాజాధిరాజునై రత్నపీఠిక నధివసించి యిరుమలకెడనైన నా జీవితేశుఁగనుగొను నుపాయముల నొనర్తు. (ప్రకాశముగా) ఒప్పుల కుప్పా! నేఁ జెప్పినట్లెల్లపనులకీ వొప్పుకొన్నచో నీకోరిక నెరవేర్తు. లేద నేనిట్టులనే నామిత్రుని నెమకుచుఁ బోదు.

గుణ—(సంతోషవదనారవిందయై) ప్రియా! మీయాజ్ఞల కెల్ల బద్ధురాలనే. నేనెట్టి కృత్యమైనను శిరసావహింతు. నాముద్దు చెల్లింపుము. (కౌఁగిలింపఁబోవును.)

జగ—ఆఁగుము గుణవతీ! యింత వేగిరపాటేల? నావచనం బులన్నియు వినుము.

చ॥ వనరుహనేత్రిరో! వినుము ♦ పట్టితినొక్క వ్రతంబునార్నెలల్
చనినయనంతరంబదియుఁ ♦ జక్కన నేగును దానిదీక్షతో
డను నెరవేర్పనెంచితిని ♦ డంబుగలట్టిచరిత్రు నాప్తమి
త్రు నుతపవిత్రగాత్రుఁగన ♦ స్తోత్రమొనర్ప మురారినంతలోఁ॥
ఆ॥ వె॥ ఆరునెలలలోన ♦ నాతఁడు రాకున్న
నపుడు చూచుకొంద ♦ మంతెకాని
కోర్కి తీర్పుమనుచుఁ ♦ గోరిన నీలోనఁ
దీర్పఁ జాల నిపుడె ♦ తెల్పుచుంటి॥
ఇది నీకు సమ్మతిమ్మైనా చెప్పుము.

గుణ—(కొంత యాఁగి) నీవు చెప్పిన చొప్పుననే వర్తింతు నని నేనీవఱకె యంటి.

జగ—మఱియొకమాట. ఈపట్టణము బయలున నొక సత్రము గట్టించి దానిగోడలపై నలుదక్కుల నే నొసఁగు చిత్తరువుల ని

ర్శింప నొక చిత్రకారకు నియోగించి దానిఁగని దుఃఖించువారిని, దూషణ భాషణము లాఁడుచువారిని, బట్టి నాకొప్పగించునట్లు కొందరు భటుల నచ్చోట నిల్పి మీప్రెగ్గడతో నుగ్గడింపుము.

గుణ—ఈరాష్ట్రమంతయుఁ బాలింప మీయధీనము కానుండ వేరె వారి వీరిఁ గోరనేల? మీ యిష్టప్రకార మాచరింపుఁడు.

జగ—అట్లొనర్చిన ప్రత్యేకము నానెచ్చెలికై చారులనంప నవసరముండదు. ప్రస్తుతము నే రాజ్యభారమువహించుటయే కాని నిన్నుఁ బరిగ్రహింపని సంగతియు నెల్లరకు నెఱిఁగింపుము.

గుణ—చిత్తమట్లనే యొనర్తు. తడవేల? యంతఃపురమున కరుగుదమురండు.

జగ—చెలీ! మార్గము జూపుము నడువుము.

(ఇరువురరుగుదురు. తెర పడును.)

షష్ఠాంకము: ద్వితీయరంగము.

[స్థలము: ఊరవెలుపలి సత్రము. ఇరువురు సేవకులు కూర్చుండియుందురు.]

మొ—ఏమిరా! మననూతనప్రభువు గుణవతీదేవిగారితో నిష్టగోష్ఠినైననుండడేమి?

రెం—సరిలే. ఇష్టగోష్ఠియున్నంత మాత్రముననె యాపె మనోరథ మీడేరెనాయేమి? ఇంకను నువ్విళ్ళూరించుచునేయుండె. అదేమియో కాని యీతని చరిత మెల్లరకు సంశయముగానే యుండె.

మొ—కారణమేమి?

రేం—ఏమో రాజైనవానికి వ్రతమేమి? యిందుపై నీసుందర స్త్రీవిగ్రహమేమి? యీకట్టడి యేమి? ఇవి యన్నియుఁ జూడసీ—

మొ- సరిసరిరా యింతమాత్రమున కేనా! ఈకాంచనాంగినిం గాంచినంగాని యీక్షితిపతి రాఁడనుకొని యీపన్నుగడ పన్నెనేమో?

రేం— ఓరీ! పిచ్చివాఁడా! నివింకను బెడదారినే యుంటివిరా! కొంచెమాలోచింపుము? అడవులనాకలములు తిని మను జడదారులైనను మన గుణవతీదేవిగారి నొక్కకంట క్షణమాత్ర మరసినఁ జాలును దపోభగ్నులై యామెపాదసేవ సేయనిచ్ఛగింతురే? అటువంటిది యీరాజు—

మొ—ఉండు ముందుమేదమో ధ్వని యయ్యెడిని.

[ప్రవేశము: ధనపాలుఁడు.]

హిందూస్థానితోడి రాగము: రూపకతాళము.

ఏరీతి సైరింతు నే♦వ్యాధిని వేఁడుదును
మాగసుఖము దీర్చె♦నాగ యహా!♦పాతిపోయె ||నేరీ||
ఆదరింపనటు రాఁగదే♦వేదనలు వాపఁగదే
పాదచారుఁడనై యున్నా♦శ్రీఁదనోర్చు దుఃఖాంబుధి ||నేరీ||
అప్పుడిగిని వ్రతమనఁగా♦నొప్పులకుప్ప! నినునమ్మి
యప్పుల మునింగితిని♦దెప్పలకు లోనైతి ||నేరీ||
చేసికొన్న భార్య నన్ను♦దోసిలొగ్గి వేఁడుకొన్న
వీసమైనఁ జెంచక నీ♦కోసమిల్లు గుల్ల చేసితి ||నేరీ||

హా! జగన్మోహినీ! నన్నింతపటుకుఁ దెచ్చితివి? నమ్మించి నమ్మించి నా గొంతుఁ గోసితివా? బాగుగా బుద్ధిజెప్పితివి మరలశిరమైన నెత్తకుండఁ జేసితివి. “ధనమూలమిదంజగత్”ను నుడి వమ్మగునా ఇష్టమృష్టాన్న

ము భుజించునాకు గంజిసైతములేకుండఁ జేసితివి. ఇంతవంతఁ బెట్టి
నను కాంతా! నాస్వాంతము నీచెంతనుండనేపంతము వహించినది.
అయ్యయ్యో! యీక్షుద్బాధ కెట్లోర్తును. ఇదిగో నిదియొక సత్రము
వలె నున్నది. దీనిఁ జొచ్చి యెవ్వరినైన నడిగి నాయాఁకలిఁ బోకా
ర్చెద.

రెం:—వీఁడెవఁడో భిక్షుకుఁడు వలెనున్నాఁడు.

ధన:—(లోనికరుగుచు ద్వారముననున్న జగన్మోహినీ ప్రతి
మనుగని) ఆహాహా! యేమినాభాగ్యము! ఇదుగో నాకబ్బెను నాబి
బ్బోకవతిపునర్దర్శనము (అని కౌఁగిలించి రాతిబొమ్మఁగా నెఱిఁగి
“హా” యని మూర్ఛమునుఁగును)

మొ:—ఓహోహో! ఇతఁడీప్రతిమఁగని తెలివిదప్ప గమ్మా
తని సమీపింతము.

ధన:—(లేచి) హా! జగన్మోహినీ! దంతిగమనా! ఇదియేమి?
నిర్భాగ్యుఁడనైనను నీపాదసేవకై కొనయూపిరినున్న నాకా భాగ్య
ము లేకుండఁ జేసితివా!

రెం:—ఏమోయీ! యెవరవునీవు?

ధన:—(వినకయే) నన్ను కూడనీలోఁ గలుపుకొమ్ము.

మొ:—ఒరే! వీనికి వెఱ్ఱిపట్టినట్లున్నది. మనరాజునాజ్ఞప్రకా
రము వీనిఁగొనిపోవుదము (చెరియొకరెక్కపట్టుకొని తీసికొనిపోదురు)

(బల్లిగాఁడు పాడుచుఁ బ్రవేశించును)

హిందూస్థానీతోడిరాగము—ఏకతాళము.

అమ్మ! యెంతపని సేశావె లమ్మిడీ-దొంగలమ్మిడీ-వోసిలమ్మిడీ-
యెఱ్ఱిలమ్మిడీ-నీవెంతపనిసేశావె లమ్మిడి

నావోల్లనల్లపిల్సకొత్తె లమ్మిడీ-నీ-విల్లాగ దాటావలమ్మిడి-నీవింతవ
య్కతిసాక్చావ్ ఎడిరా-నీ-పెల్లమన్నా-వోల్లంతా సితగ్గొట్టార్
లమ్మిడీ-లమ్మిడీ-లమ్మిడీ-లమ్మిడీ ||మెం||
లంజా కొక్కేత్తా-ముండా నక్కేత్తా-తొత్తా-నీవు-దొర్కపో—దొ
ర్కపో-దొర్కపో-అప్పుడు సెత్తా-లమ్మిడ ||అమ్మ||

అయ్యయ్యయ్యయ్యో! జగన్మోయిన్నా నలే జగన్మోయిన్నా (అని ఎల్లుగోరుచు) లంజా! నన్నెన్ని పాట్లుపెట్టున్నావే! శన్లాగనువ్వునా కెక్కక దొర్కావే! నిన్ను తగలెయ్య తిండిగిండి లేకుండా మొన్నాల్ల నుండి తిరుగుతున్నానే. బయ్యం లేకుండా తిరుగుదామంటే యేతొత్తుకొడుకు నూసి దొంగోడని తన్నాడో అనాడొంకలాన్యట్నుంచి పుట్టలాన్యట్నుంచి తక్కతిక్క నక్కనక్కత్తే నావొల్లంతా కొట్టుకుపోయిందే. దేశాలైగిరిక్కడ కొచ్చానే (సత్రిమును గని) యిదిగో యియ్యాల కక్కడుండి నాయంత్రింకైన తరాత పోవాలిగాని యిప్పుడూళ్లోకెల్తే మనపని మట్టం. (పోయి ప్రతిమఁగని) ఆఁ-ఆఁ-యిద్గో అమ్మ! నీయిల్లొల్లకొడుగాను. అమ్మ! నిన్నుకోసెయ్య! యిక్కడున్నావంటే లంజా! యింకదొర్కావ్ లే యిప్పుడెక్కడికెల్తావ్. నేకనుక్కలేననే దాకున్నావేంయ్ రా యింకా నన్ను బుట్టలోపెడ్తామనే రియత్తు. నే సూశాలే.

[ప్రవేశము—బంట్రోతులు]

మొ—ఒరి! విని నెందునన్ కొట్టులో వేయించ

రం—అదేమా. కాని మరల మరియొకడిక్కడ సిద్ధమయ్యె. చూడుము.

మొ—(చూచి) ఓహో! త్వరగా రమ్ము (అని దొంగను సమీపింతురు)

బల్లి—(వారలఁ జూడకయే) ఇద్గో లండి! చీల్తా! చంపేత్తా తన్నా రేంయింకా నాదగ్గిర పత్తాయనుకున్నావే నీ యేసాలు (అని తన్ని భయమున గుండెలు కొట్టుకొనుచు) అయ్యో! యిదేంయిటి దేంయిటి! రాయిలాగుందే (అని పట్టుకొని చూచి) అయ్యబాబో! నేనింకేంయి సెయ్యను! నాపెల్లం రాయయ్ పోయిందా? దేవ్డా (యేడ్చును)

రం—ఓరెది మరియు నాశ్చర్యముగా నున్నదే. ఓరీ! నీవెవడవు! రమ్ము రమ్ము మారాజుగారి యాజ్ఞయైనది.

బల్లి—అయ్యోబాబో! నే దొంగన్గాను నేనిక్కడ పన్కుందామనొచ్చాను. నన్నొదిలెయ్యండి నా మొన్నా నేపోతా

రం—ఓరీ నిన్ను విడుచుటకు వీలులేదు

బల్లి—అయ్యో బాబో! నేనేం సెయ్యందే నన్నెందుకు—

మొ—ఒరే నోరెత్తకరమ్ము (బల్లి—బాబోయ్ బాబోయ్ యని యేడ్చుచుండఁగనె బలవంతముగ లాగుకొని పోదురు)

[రాకొమరుల రాక.]

హిందూస్థానీ-శోడిరాగము—ఏకతాళము.

మొ—మమ్మెంతమాయ జేసితివె మదమాతంగయానా!
కమ్మవిల్తుశరమ్ములమము గాసిపెట్టనెంచితే ॥మ॥
ఎమ్మెలాడి! ఎమ్మెయి నేమిమ్మహి జీవింతుమో ॥మ॥
రం—దేశదేశముల నతి క్లేశమునఁ జక్కి మే
మాశశోడ-సంచరింప నాయనో యెలనాగరో! ॥దే॥
ఈశరీరం బీశ! నేని దే శరుండనై వీడెదక ॥దే॥

మొ—హా! జగన్మోహినీ! జగన్మోహిని! నీవెంత మాయలా

డివే! నీవు దక్కవై తివిపో నా యంగీల దొంగిలితివే నే నెట్లు పురము
నకుఁ దిరిగి యరిగెదను? కట్టా యింటనున్న వృద్ధజననీ జనకులు స్వర్గ
స్థులై యుండిరో దుఃఖార్తులై యుండిరో.

రెం—పుండరీకాక్షీ! ఎండకొండలంబడి కనుగాథులు భక్షిం
చి నేటికీపురంబు నొంటిప్రాణంబునఁ జేరితిమి. నీజాడ యొక్కింత
యైనఁ గానరాదు. ఊపిరులుండునో లేదో యెఱుఁగము.

మొ—తమ్ముఁడా! యిదియొక రాజసత్రమువలెఁ జూడ కట్టె
డిని. లోనికేగి యింత విశ్రాంతి నొందుదము రమ్ము.

రెం—అగ్రిజా! అట్లే యొనర్తము. (నడతురు. ప్రవేశము
సేవకులు.)

మొ॥సే—వీనిని జెఱసాలయందుంచు.

రెం॥సే—నే వచింపనా దీనికంతయు నేదో కారణము కలదని

మొ॥సే—నిజమే. కాని యీ వచ్చువారి నాకారము ఎవరో
భూపాలతనయుల వలెఁ గన్పడుదురు. వీరిరాకకేమి కారణమో

మొ—(సత్రిమును సమీపించి) సోదరా! సోదరా! ఇటు
చూడు మిట్టిటు జగన్మోహిని జగన్మోహిని (అని చూపుచున్నాఁడు)

రెం—ఏమి? జగన్మోహినియా? మన జగన్మోహిని నిజమేనా?
(అని తొందరమై బొమ్మనరసి) ఓ నన్నా! యీనాతి నిఁకఁ బోనియ్యఁ
గూడదు సుమీ?

మొ—(ఆశ్చర్యమున) ఓరా!

ఉ॥ ఎంతటికైనఁ జాలుదువె•యింతిరో! మెచ్చఁగ వచ్చు నిన్ను

రెం—బళిరా! యెంతయో న్యాయశీలవలెనే

నే

బంతివైతు దానిఁ గొని వచ్చిన వానినిఁ గూడు దాసనం
చెంతియు బల్కి-

మో— మేమవల కేగఁగ నావలువల్ హరించి యీ
చెంతకుఁ బాఱి వచ్చితివె చేడెరో!

రం— చీ యిది యేటిధర్మమే

మో—తమ్ముఁడా! యీ వగలాడిఁ జూడు మేమియు నేరని దానివలెనే యున్నది. మాయలాడి! యెంత సంగనాచివే!

ఉ॥ కన్నుల నీరు నించుచు ముఖంబున వెల్లదనంబు తోఁప ని
చిన్నెల వన్నెలాడ తెన చేలము పట్టుకి జోతి సేయుచున్
మిన్నక రెప్ప వాల్పక యిమిన్నునఁ జూపు నిగిడ్చెఁ జూడుమా

రం—అన్నరో! మానవుచ్చుటకు నాత్మఁదలంచడ నేమొ యింకనున్ ఈ గొప్ప లీ మాయోపాయంబులేఁకఁ బనికి రావని యెఱుంగదు కాఁబోలు. కలహము మాని సఖ్యమున మన మిరువురము వివాహమాడ నెంచితిమని యనుకొనలేదు. మత్తకాశిని! చాలుసఁక రమ్ము

మో॥ సే—(వెఱఁగున నదియంతయు నాలించి) అయ్యా! మీరు తేజంబున నాజగద్బాంధవునిసడించుచు నిలాపాలు బాలురుగఁ బాడకట్టుచుంటిరే బుద్ధిమంతులరు మీరే చిత్రప్రతిమఁ గని మాటలాడఁ జొచ్చితిరేమి?

రం—ఏమి? యిది ప్రతిమయా?

మో-అచేతనమైన బొమ్మయా? జీవయుతంబగు రాజీవాక్షి కాదా?

రే॥ సే—అయ్యలారా! మేము వేరుగఁ జెప్పనేల పరికించుడు ప్రాణంబులున్న పడఁతి కాదు.

(రాజపుత్రులు "హా" యని మైమఱతురు.)

మో॥ సే—అయ్యయ్యో! యిది కను వింతగా నున్నది!

రం॥ సే—వీరు మూర్ఛ మునిఁగి యున్నారే కొని చనుట యెట్లు?

[రామానుజులు "హా! కనకాంగి!" యని మూర్ఛ తేరుదురు]

మో॥ సే—అయ్యా! వీరిట్లు పల్వరించుట యుచితము గాదు. ఈ పట్టణ ప్రభువారికి మనవి చేయుదము.

రాజపుత్రులు—భటులారా! మేమేల యచ్చోటను రావలయును. హా! జగన్మోహినీ! నీ కట్టి పాటు ప్రాప్తిల్లెనే!

రం—నృపపుత్రులారా! ఈ పుత్త్రికం గనిన తన్నైరపము వారం గొనివచ్చి మాముంగల నిలుపుఁడని మా యాజ్ఞ.

రాజపుత్రులు—అట్లయిన నేఁగుదము సెలవుఁడు.

భటులు—చిత్త [illegible] (అని రాకొమరులతో నేఁగుచున్నారు)

[ప్రవేశము—బిట్టడలుచు జయంతుఁడు]

హిందూస్థాని బేహాగ్ రాగము—రూపక తాళము

హా! జగన్మోహినీ! ♦ హా! జగన్మోహినీ! ♦ యేఁ జూడఁ గల్గుదునా
యే జన్మమునైన ♦ నా జాయనీ వే ♦ రెజేసితివే ♦ యో జలజా
సనా! - తగునా ॥హా॥
ఈ వియోగమే ♦ నే విధి నైతునో ♦ హా! విధి! నను వే ♦ చావఁగఁ
జేయవే ॥హా!॥

ఆ॥ వె॥ కనులు పచ్చఁబారె ♦ కనుదగ యగుచుండె
శిరము భారమగుచుఁ ♦ దిరుగుచుండెఁ
గాయమెల్ల మిగుల ♦ కంప మొందుచునుండెఁ
గాళ్లు తొట్రువడెడిఁ ♦ గలువకంటి!

నిలుచుటకైన శక్తిలేదు. హా! యన్న మిన్న! నిన్నిజన్మమునఁ జూచుట లిఁక సున్న!

తే॥ గీ॥ అకట! మృగతృష్ణవారికై యరుగురీతి
నాకమునకు నిచ్చెన వైచి ప్రాఁకురీతి
నిలను గను వస్తువులు గాంచఁ దలఁచురీతి
తిరుగ నిను జూడఁ దలఁచెడి నిఁక నాతి!

హా! జీవితేశ్వరి! నాప్రాణము లిఁక నిలుచునట్లు కాన్పింపవు నెలనా! (అని కూలఁబడి లేచి) చంచనగంధీ! ఏ భవమున బయిననే నిన్ను దక్క నే కోరుదుఁ బాణిగ్రహణము సేర్ప. ఇయ్యవియే నాకడపటి పలుకులు శ్రద్ధానుబద్ధమై యాలింపుము. అకటా! జీవనములు నాకెత్తి మీ బొందిని బోవిడుచున్నవి. మిట్టమధ్యాహ్నమగుటచేఁ జిత్రభానుఁడు తేజోవంతుఁడై హాహాపూర్ణ కిరణపరంపరలఁ బఱపుచుండె. ఇయ్యెడ నుండఁ జాల. ఈసారి నేలఁ జేరఁబోవుచున్న నా యసువులఁ గిర్చుకొందు. (పొన్నమఁ దార్వరమునఁ బ్రతిమఁ గాంచి) హా! జగన్మోహినీ! జగన్మోహిని! పోనున్న ప్రాణములు నిలుప నేటికిఁ గనులఁ బడితివా? హా! (అని కౌఁగిలించి తాయిఁగా నెఱిఁగి) ఇది యేమి? లావణ్యసీమా! చిత్రరూపిణివైతివా! (అని మూర్ఛపడి లేచి) కలకంఠీ! ఇంతకును దనివితీఱ శ్రోత్రపేయములై సుధారసంబులొల్కు నీపలుకు లాలింప నోమనా! ఉడురాజవదనా! ముద్దులుమూటగట్టు నీ వదనవిధుఁడు చంద్రికల వెదచల్లమాని వెలవెల బాఱఁ బోచ్చెనా! చకోరనేత్రా! దవిదిక్కు మొగమై నీయిందిందిరేక్షణాల నిమిషత్వము వహించెనా! భాసురాంగీ! అన్నిటికన్న నెక్కుడగు నీచెక్కులిబింబోష్ఠములు కళదప్పి మోటువారి యుండెనా! హా! గంధగజేంద్రయానా! మక్కువ

మయి నొక్కసారి నిన్నక్కునఁ జేర్చి నీచెక్కిలిబింబోష్ఠములు మిక్కిలిగ ముద్దాడి నినుగలయఁ జనుదెంచువాఁడ. హా! (యని మరల మైమరచి లేచి) నేనాప్రతిమను నిక్కముగఁ గనుగొంటినా! నమ్మఁ జాల నమ్మఁ జాల మరల చూచెద (అని పరీక్షించి బొమ్మగా నెఱిఁగి) ఇందు కేమందును?

(భటుల ప్రవేశము.)

రెం—అయ్యయ్యో! అన్నె మెఱుఁగక వాడిపత్తువై యున్న యీ మన్నుపేని కొమసులను జాలిపాల నిడియెనే

మొ—అది యటులుండనీ. అతని చూచి నవ్వుదము (అని జయంతుని సమీపింతురు)

జయం—కం॥ ఏమునికోపంపైనన్
గామిని! నిన్నిట్లు ప్రతిమఁ గా మార్చెనో!

అల్లోకర్త నియందుఁ దప్పదమేమి? నీగుణగణములు నేఁ గని విని యుండనా?

ఏమంచిశిల్పి యైనన్
నీమహిమన్ దెలియఁ జేయ నిర్మించెనో!

ఏది యెట్లైనను

శా॥ నీచంద్రాస్యము నీదు నీలకచముల్ నీమోవి నీతావి యా
నీచాంపేయకనాసమాయలకలా నీనేత్రముల్ శ్రోత్రముల్
నీచాతుర్యపువాక్కులా నగిసులా నీపిక్కలా పొక్కితే
నాచంద్రార్కము మర్వఁగాఁ గలనె యయ్యయ్యో! జగన్మోహినీ!

(నిశ్చేష్టుఁడై నిలుచును)

రెం—ఆహా! యిది యేమాశ్చర్యముగానుండె. ఈయనను

నడిపించుకొని పోదమురమ్మి. అయ్యో! యీ చిత్రపత్రిమఁగని విషా దపడువారిని మాసమ్ముఖమ్మునకుఁ గొనిరండని మాజనవల్లభుపియనుష్ఠ

జయం—కింకరులారా! పన్నెల యవ్వోట్టకిం గొంపోవలయు. వైశిమ దయాళులై యియ్యెడనే యంత మొనరింపుఁడు.

మొ—హరి హరీ! స్వామీ! మేమంత కఠినులము గాము. మాదేవరవారి యాజ్ఞ మా కనుల్లంఘ్య మేగదా?

జయం—జీవచ్ఛవముబోలి యు ౨ పన్నెమి చేసినను ె యుఁ డు. మీరోట్లు పడిపిం నట్లు నడిచెద

ె౦ం—మహాప్రసాద మీ తెరప్పుసరింపు (అని ముఖ్యర్రర్థుగుదురు)

(ప్రవేశము—సుబ్బావధాని వెంకావధాని.)

సుబ్బా—ఉస్ రామయ్యా! కాళ్ళిక ఇబొబ్బలెక్కి యుకి యున్నైన విడలేవు)

వెం—సుబ్బావధానీ! మన ప్రయత్నములన్నియు నిష్ఫలములై

సుబ్బా—అయ్యో! మన రాజ్యమిఁక నేకూ్రరుచేతఁ బడి నో కదా? మనకు జయంతజగన్మోహనులలో నొక్క రగుపడిన బాగుగును.

వెం—ఓరీ మాటలకేమి చీఁకటిపడి మిన్ను మన్నుఁ గాన కుండె. ఈ రాత్రి యీసత్రమున నిదురించి యుదయమున సిద్ధ ణముఁ గలయఁ దిరుగుదము.

సుబ్బా—ఇఁక మన మొనరింప వలసిన దంతయే (య లోనికరుగుదురు)

[ప్రవేశము—భటులు]

రెం—ఓరీ! కనుగొంటివా! యీ యాఱునెలల నుండ

సుఖించిన సుఖమంతయు నేఁడగపడుచుండె. అబ్బా! యిసుకపాతర వలె నొకనివెంట నొకఁడరుదెంచెడిని

ము—అవునురా! సుఖించి సుఖించి కష్టపడుటకన్న కష్టపడి కష్టపడి సుఖించుట మంచిదనువారు బుద్ధిహీనులా? దాని కేమి మన ము కొనిచనినవారి నెల్లరం గారాగారమునుంచి యాకడవానిఁ గౌర వింపనేమి కారణము?

కిం—నే మొదటనుండియు మొత్తుకొనుచునే యుంటి దీని కేదియో హేతువున్నదని హేతువులేనిది తీతువు కూయునా? చీఁకటి యైనది. మనము మన గృహములకేగుదమునడు. ఇఁక మీరు కావలి యుండ నవసరములేదని దేవర సెలవైనదిగదా.

[అని నిష్క్రమింతురు. తెర వాలును]

షష్ఠాంకము—తృతీయరంగము.

(స్థలము—రాజాంతఃపురము జగన్మోహిని జయంతుఁడు చెరి యొకసింహాసనమున నుందురు. మంత్రి పీఠముననుండును. వైశ్యుఁడు, దొంగ, రాజపుత్రులు, సేవకుఁడు నొక ప్రూల నిలిచియుందురు)

జగ—(తనలో) మానమా!

ఉ॥ వల్లభుఁడండ హీనదశ వర్తిలనెట్టులు గాంతునంచు వే
 తల్లడమొందుచుండఁ బురుష ధైర్యము వీడకు కార్యహాని సం
 ధిల్లును—

ఆహా! యింకను గార్యహానియా? యాధీరసాహసపురుషాకారము వ హింపఁ గారణ మీ నా మనోహరు నీక్షింపనే కదా? అట్టి యెడ

నోర్చు వహింపనేలయని యంటువేమో నేఁ దెల్పెద వినుమిన్ని నాళ్ళ
డఁ బాసి యుంటివి కాన

నీ దుర్వర్తన సుం•గీమణులెల్లరు మెచ్చునట్లుగా
వెల్లడి చేసి యావెనుక•వీని మనంబెఱుఁగన్ బరిశ్రమా

(ప్రకాశము) అమాత్యశేఖరా! ఆ పుణ్యజీవు బోనెక్క ముదల యొసఁగుము.

మంత్రి—దేవరా! రప్పింతు. సేవకా! యావైశ్యునిటు తీసి కొనిరమ్ము.

సేవ—ప్రభునాజ్ఞ (ధనపాలునితో) అయ్యా! యా బోనులో నికి నడువుఁడు.

ధన—హా! యీశ్వరా!

ఉ॥ చెప్పఁగరాని యాపదలు• చెంది కృశించి కృశించి యెట్టులో
యప్పులవారి లేమువఁగి•నర్థనిశన్ గనుగప్పి వచ్చినన్
ముప్పులు తప్పవయ్యె కట!•ముప్పులకేమి జనాళిలోనికే
నిప్పగిదిన్ విచారణకు•నీడువఁగాఁ బడినాఁడ నక్కటా!

ఛీ! యివి యన్నియుఁ గామమూలముననేకదా! (బోనిలోని కరిగి నిలుచును)

జగ—వైశ్యప్రముఖా! నీవా నాలభంజకని గని యేడువనేల?

ధన—(తనలో) అకటా! నాగుట్టంతయు నీ పరదేశీయులకు బయల్పుచ్చవలసివచ్చె. (ప్రకాశముగా) వసుమతీపతీ! మున్నొక నాఁడా సింహాసనమునధిష్ఠించిన (అని జయంతుఁ జూపి) ధరాధ్యక్షుఁ గికురించి మర్మముల నెఱిఁగి యాతని యుంగరముఁ జేబట్టి యాతని సతీమణిని నాయవరోధమునకుఁ దెప్పించితి. పిమ్మట నేనాపెను

మార—(అని యూఱకుండును)

జగ—యథార్థమునంతయు వెల్లడింపుము వెల్లడింపుము.

ధన—మారసుఖము దీర్ప కాళ్ళవేళ్ళఁ బడి బ్రతిమాలిన సంగీకరింపక—

జగ—అంగీకార సూచనఁ జూపించ లేదా?

ధన—అయ్యో! యెంతమాత్రమును గనుపర్చదయ్యె.

జయం—హా! జగన్మోహినీ! (యని నిట్టూర్పు విడిచి మొగము వ్రేలవైచును.)

జగ—(తనలో) హా! నాథా! నేనెంతకఠినురాలను. (ప్రకాశముగా) తరువాత.

ధన—నాకాఱు నెలలవ్రతముండెను. దానిఁ దీర్చి పిదప నీకోర్కిఁ దీర్చెదననియె.

జగ—ఏమి వ్రతమనియెనా? మంత్రీ! యిది నాచరిత్రవలె నున్నదే! సరయే యట్లు వ్రతమనినంతమాత్రమున ససాహాయుఁడవై యొంటరిగ నీయింటఁ జిక్కిన యీవాల్గంటి నంటకయే యుంటివా?

ధన—రామ! రామ! (అని చెవులు మూసికొని) మహాప్రభూ! సమీపించిన నేమిశపించునో యని వెఱపంది పిమ్మటనైన సఫలీకృతమనోరథుఁడనౌదుఁ గదాయని సౌధమువనాపె వీడి చని గడియలు లెక్కించుచు నుంటి. అంత నాయాఱుమాసముల కిఁక రెండు దినములు గడువుండ వ్రతసమాప్తికై.

ఉ॥ హేమపదార్థముం బ్రజల•కీవిగనీవలెనన్న రొక్క ముల్
భాములనింప్త నాలిమెడ•పుస్తెను గూడ వ్యయంబొనర్చి యీ
తామరసాక్షి కోరినవి•ధమ్మునఁ గూర్చితి నెంచవుండఁగా
నామది నాపెయున్ వ్రతము•నర్చి యొనర్చెను నన్ను నిర్ధనున్

దివసద్వయంబేగ ననంతరము నేనా ధర్మహార్మ్యమున కేగ.

చం॥ చిలుక చనంగ మున్నుగల • చెన్ను గతించిన గూడువోలె జెం
గలువలులేక శోభ చెడి • కానగవచ్చు సరస్సు మోడ్కి వె
న్నెలపతి లేమిఁ జీకటిని • నిండినలోకమురీతి మేడ హా!
చెలువము తగ్గియుండెఁ బ్రభు • శేఖర! నాదగు కన్నుదోయికిన్

అంత నా యంతరంగంబెరియ నొక్కపెట్టున నేలఁగూలి ఋణబాధల కోర్వక యర్ధరాత్రిననుఁ భార్యను గొనబుతనయులను జనపదముపాలు చేసి యీ లీలనగుదేర నిప్రతిమ నాకన్నులఁ బడియె. నేనేడ్చితి. ఇంతకు మించి నేనేమియునేర.

మంత్రి—ఇంతకన్న నిఁక నేమి కావలయు!

జగ—సరే నీవటుతొలఁగుము. సేవకా! దొంగవాని బోనెక్కింపుము.

సేవ—జగత్ప్రభువునాజ్ఞ (దొంగతో) ఓరీ బోనులోనికి పొమ్ము

(బల్లిగాఁడు బోనెక్కి వణఁకుచు నిలుచును)

జగ—ఓరీ యసురస్వరూపుఁడవగు నీవా దివ్యసుందర విగ్రహముఁ గని యేడ్వనేల?

బల్లి—(తనలో) అయ్యబాబో! నేనేంయి సెప్పను (ప్రకాశముగా) అదేమోగాని మారాజా! దాన్ని సూస్తే నాకేడ్పొచ్చింద.

జగ—చోరా! నిక్కమువక్కాణింపవేని కఠినదండన మొనరించెదను జుమీ! వేగము నీచరితము వినఁ బరపుము

(బల్లిగాఁడు మాట్లాడ కూఱకుండును)

సేవ—ప్రభువారి ప్రశ్నలకు సమాధానమిమ్ము. లేద చూడు నిన్నేమిచేసెదనో.

బల్లి—(చేతులు పిసికికొనుచుఁ దనలో) అయ్యో నాయెన్న నాకీఁడెక్కడ దాపరించాడారి యెంవులోఁకులాగ (ప్రకాశముగా) మాపరిబో! మనవి సేస్తా నేనొకనాఁడండి ఆ కోంవటోడింటికాదండి ఆ కోంవటింటికండి కన్నానికెల్లానండి ఎత్తే అక్కడండి నాకోనిచ్చి స్తగిలిందండి కాలికి. మరిగత్తే దాన్నె క్కానండి యెక్కితే పైనుంచండి మంచిబాగుందండి ఒకత్తొచ్చి పాడేశా నడందండి. నేనాపలంగా దాన్కొకడివిలోక మాపర్గగిరికి తీస్కెల్లానండి.

జయం—హా! ప్రియసీ! నేనసుకొని వీని వెంబడించి యీపదలపాలైతివా!

బల్లి—(తనలో) అయ్యబాబో! యీఁడేమత్తున్నాఁడెవఁడు యీఁడు దాని మొగుఁడేంటి నన్ను సంపేత్తాడ్డా దేంవుఁడా!

(అని లోలోన నేడ్చును)

జగ—రాజబిడౌజా! శాంతింపుఁడు శాంతింపుఁడు. (తనలో) అకటా! సమీపముననుండియు నాసారసాక్షు విచారమునశింప సపర్య లొనర్పక సహింపవలసివచ్చె మనమా! ముహూర్తకాలము తాళిమి వహింపుము. (ప్రకాశముగా) పిమ్మట ?

బల్లి—అయ్యా! ఆపైనండి

జంజూటిరాగము—ఏకతాళము.

నీ-కాల్లకు మొక్కుతాను♦కల్లుతెచ్చి యిత్తాను♦పల్లుతెచ్చి
మెత్తాను♦పెల్లాడమన్నానండి

(అని వికృతముగాఁబాడ మొదలిడును)

జగ—ఛీ! మూర్ఖా! నీ యాటపాటలు కట్టిపెట్టి సంగతి నెఱిఁగింపుము.

సేవ—ఓరి విధవా! సరిగాఁ జెప్పరా?

బల్లి—లేదండి లేదండి బాబూ! సరీగ్గానే సెప్తానండి సరిగ్గానే సెప్తానండి.

మంత్రి—జాగుసేయక తెల్పుము.

బల్లి--(తనలో) అబ్బబ్బా! నాకీల్లంతా యెక్కడ దొరికాట్ట్రా! (ప్రకాశముగా) బాబూ! యెంతైన సెప్పానండి ల-(అని నోరు నొక్కుకొని) లచ్చ పెట్టందేనండి.

జగ—ఏమిరా? యొప్పుకొననే లేదా?

బల్లి—ఊఁ-హూఁ అబ్బే లేం దేండి మఱింత బిఱ్ఱబిగిసిందండి.

జగ—ఓరీ! కథ వింతగా నున్నది. నీ చెంతను గాంతార మున నేకాంతమునఁ జిక్కిన కాంతను నిపు విడతువా? అసత్యము లాడుచుంటివి.

బల్లి—ఇదిగోనండి మాఁవరబొ! నేనెటువంటోడినైనా సరేనండి సమయంవొచ్చిందంటే అబద్దాలుమాత్రం ఆడనండి. నానత్తెప్ప మానకంగా సెప్తానమ్మండి. అంటే యీలాటి కసేరీలెక్క మంచి పెద్దపెద్దోళ్లే అబద్దాలాడ్తారు యీఁడుసరీగ్గా సెప్తాడా అనుకున్నారేమో అలాగ్గాదండి సెప్పినా మావఁటోళ్లే నిజంసెప్తరండి మీ పాదాలొస చ్చండి.

జగ—ఓరీ! యది యటులుండనిమ్ము నీవా పడతి నేల విడిచి తివి? ఇంతలో విరాగుఁడవైతివా?

బల్లి— ఏంటండి బాబూ!

మంత్రి—ఇంతలోననే నీబుద్ధి మరలెనా యనుచున్నారు.

బల్లి—సిత్తం సిత్తం బుద్ది తిరిగిందా అంటారాండి. అయ్యొ

నాయీన మంచితెల్సినోరు గొప్పోరే యెన్నోసిక్కుల్పడి పాట్లుపడి చాటుచాట్నియ్యన్నీ సేత్తారండి అటువంటిది యీయింటి దున్నపోతు లొక్కత్తే దొర్కితే వూరుకుంటారాండి.

జగ——ఓరీ! నీప్రలాపములు చాలించి పిమ్మట నేమి జరిగెనో తెల్పుము.

జయం——హా! కనకాంగీ! జగన్మోహినీ! యెన్ని యిడుమల పాలైతివే!

బల్లి——ఏలాగైతేనండి సరే నిన్న పెల్లాడ్తాన్మరి-ఆఁ-కాదు కాదండి నీకన్నల్దమ్ముళ్లెందరంటే అయిదుగురన్నానండి. అస్తే నీ యింటికొత్తే అల్లంతా నాకోసం దెబ్బలాడి నిన్ను సంపేత్తారేమో నివింటి కెల్లి పెల్లికొడుకేసం బాగాయేస్కొని నగలెట్టుకొని నీచుట్టల్ని తీస్కురా మనంపిక్కడ పెల్లాడ్దామని తన పేర్సెప్పి నన్ను తోలేసిందండి. తర్వాత నేనూ నాబెల్లూఅంతా యెల్లాంవండి. యెత్తే పెల్లికూతురేదండి అవతలికి నడిసిందండి. అల్లంతా యిక్కడి కొట్టి నేమమ్మలైచ్చావ్ లంజెకొడ్కా అని నన్ను సావఁదన్నారండి ఇప్పటికీ ఆదెబ్బలు గేపకం వత్తే యేడ్పొత్తదండి (యేడ్చును)

జగ——(నవ్వుచు) సరే యనంతరము?

బల్లి——తిర్వాతి నేనెదుక్కుంటొచ్చానండి యిక్కడ కన్పిచ్చిందంటి. నేనేడుత్తున్నానండి అల్లట్టుకొన్నారండి. మీకుదండం బాబూ నన్నొదిలెయ్యండి.

జయం——నన్న తాంగీ! మంచియుక్తిఁ బన్నితివి.

జగ——సరే నీవిఁక నావలికిఁ బొమ్ము. సేవకా రాసూనుల నిటు రమ్మనుము.

సేవ—దేవా! చిత్తము. అయ్యలారా! యీలోని కేగుఁడు.

[రాజపుత్రులు లోనికిఁ గొని కరుగుచు]

మొ—చ॥ కలయిక లేనిచోఁ గలుగు♦కష్టములివ్వియె ముద్దుతమ్ముఁడా!
రెం— కలయిక యున్నచోఁ దొలుత♦ కాంతను వీడుట దుస్సహంపుపెన్
సిలుగులు సంభవించుట వి♦శేషముగా నిటు రచ్చకెక్కుటల్
గలుగునె యగ్రజా! దిగినఁ♦ గాదొకొ లోఁతు నెఱుంగ నౌనిలన్॥

మొ—అనుజా! నీపలుకు నిక్కము సుమ్మొకటి నిక్కము.

రెం—సరే యిప్పుడీ సభాస్థలిని సత్యము వెల్లడింపక తప్పమనువుము.

మొ—పద్మాసనుఁడు ఫాలభాగమున మాఁడుబంతులఁ దీర్చి వ్రాయఁ దప్పింప నెవరితరము! (ఇరువురు లోనికి కరుగుదురు)

జగ—నృపపుత్రులారా? మీరాపత్రికముఁ గని విచారమగ్నులరుగాఁ గతంబేమి? మీచరితమెల్ల విశదీకరింపుఁడు.

మొ—చీ! మాతాపితలనామపౌశీలంబులును జెప్పఁ బుట్టిన పాతకులము. (ప్రకాశముగా) రాజచంద్రమా! ఒక్కనాఁడు

శా॥ సంతోషాతిశయంబు వెల్లివిరియన్♦శౌర్యంబు స్వాంతంబునం
దెంతో యుట్టిపడంగ నాయుధములెం♦తేఁ దాల్చి తేజీలపై
గాంతారంబున కేగి క్రూరమృగవ♦ర్గంబు న్వధింపంగ; నా
చెంతన్ మట్టికిఁ గట్టివేసితిమి తే♦జీలన్ విహారార్థమై॥

రెం—అనంతరము కొంత దవ్వేగి యో ప్రభువరా!

ఉ॥ ముందుగ వేడ్కతోడ వట♦భూజపుదట్టపు నీడయందునన్
గందుక క్రీడలం దగిలి♦కాలము పుచ్చఁగ నూహ సేయఁగా
నందున నేకతంబున సు♦రాంగనలన్ వసియించునట్టి యా
మందగజేంద్రయాన జగి♦మైమెఱపుల్లనయ్యెన త్తఱిన్॥

పడఁపడి యాశ్చర్యాంబుధి నోలలాడు మమ్మానారీరత్నంబు సమీపించి తన ప్రాణనాయకు వార్తలనుగి

చ॥ వనరుహనేత్రి! నీవిభుఁడొ • వండతఁడేమికతంబునన్ నినున్
వనముల వీడి కష్టములఁ • బొల్పడఁ జేసె నెఱుంగఁ బల్కుమ
న్న నతనిరూపశీలపుర • నామము లాదిగఁ దెల్పి యాతఁ డిం
దునఁ గనన్నైన నాదు ఘన • దుఃఖము వాపఁగఁ జూపరేయనన్॥

కోరికలీరికలెత్తు మె మాతని బలుతెఁగగులఁ దూలనాడ సహింపనోపక తనమార్గంబు పట్టి సమకట్టుచుండె.

మొ—ఇఁక నిట్టులైనఁ బ్రయోజనమేమని నాయంతరంగముఁ బయలుపెట్టితి.

జయం—హా! రాకాశశాంకవదనా! ఈరాహుకేతుగ్రహముల పాల్పడితివా!

మొ—అంతనాపె తననాథునామంబు దలంచుచు మూలచ్ఛేదమొందిన లతామతల్లికంబోలి నేల గుభాలునఁ గూలనను బెడ్డియామమని యీ నాసోదరుఁడు పలుకఁ గంటగించి కలహంబునకుఁ గాలు దువ్వితి. ఆతఁడును వెనుదీయక సమరంబునకు సన్నద్ధుండయ్యె. ఇట్లు

చ॥ ఇరువురమొంటిపోరుఁ గదిసి • యీర్ష్యమనంబులనాక్రమింపఁగా
నలుకకొనందలంచునెడ • నాతి ఘనార్తిమునింగి యేడ్చుచున్
సరగున మమ్ముఁ డాసి "నను • జంపుఁడు మీరలుచావనేల" యం
చత్రిముఖిఁ బల్కినఁపి కల • హంబు వితాకునుంటిమంతటన్

"మీకేలనున్న చెండిక్లింము. నేఁడానివిసర నాదినెవ్వరు గొనివచ్చిన

వారిని వరింతు"నన నాకట్టుపుట్టంబులందుఁ బెట్టి మేమిరువురము బంతివెంటఁ బోతిమి.

రెం—ఉ॥ ఏమిమహాత్వమో యెఱుఁగ♦మింతని తెల్పఁగజాలమయ్యెడన్
భూమివరేణ్య! యా యబల♦పుచ్చినకందుక మంతకంతకున్
భూమిని నిల్వకే యెగిరి♦పోయెను దుప్పలు చెట్లు దాఁటుచున్
మేమును వెంబడించితిమి♦మిక్కుటమైన జవంబుతో నతన్

మాదురవస్థలా నలువచిలువలకేనియు వివరింపఁదరము కాదు. కష్టా! ఎట్టకేలకా చెండు చేకొని వచ్చునరికి.

ఉ॥ ఆ వికచాంబుజానన యొ♦యారి మిటారి కనంగనేది హా!
యేవి మదగ్రజాంబరములు
మొ— ♦ఎంతటి మోసము చేసెనౌర యం
చావనినంతయున్ వెదకి♦యాజడి కోర్వఁగలేక మేము వా
పోవుచు నెల్లెడం దిరిగి♦పుత్త్రికం గనుగొంటిమింతనన్

ఆ బొమ్మంగని మమ్మింత దుస్థితికిం గొనివచ్చితివా యని తలపోయుచుంటిమి.

జగ—మంత్రివరా! వీరి పల్కులు విశ్వసనీయులా!

మంత్రి—ధీవరా! సత్యము వెల్లడించిరనియే యనుకొనెద.

జగ—(జయంతునితో) రాజవరా! ఆపదఁతినడనడి విచారణీయమే కదా? ఏలయన వీరు సౌందర్యాభినవమోహన నవవయస్కులు కాని వికృతాకారులు కారు. ఏమి? తిరస్కారాభిప్రాయము వీరియెడఁ జూపునాయని శంకపుట్టెడిని.

జయం—గుణమణీ! ఏకతంబుననో నీసుధారసాంచిత వాగ్ధారాపాతంబునఁ దరంగములవలె తరలి తరలి పొరలి పొరలి యంతరం

గంబు వెలువడు దుఃఖంబింత యుపశమించి యొక్కింత పలుకాడ నవకాశంబు వొడమె. ఆహా!

ఉ॥ నాసుకృతంపు కల్పకము♦ నావరజీవము నానిధానమా
నాసుగుణంపుమొహాలతి♦ నాసతి నాగరువంపులేమయా
వాసియు వన్నెయుందఱుగ♦ వర్తిలుటల్ రవి రాజు సప్తవా
రాసులు క్రిందు మీఁదయిన♦రాష్ట్రములన్నియు నేటమున్గినన్

జగ—(తనలో) అయ్యో! నాపతి యెంతదృఢ చిత్తానురాగుఁడై పరితపించుచుండె. (ప్రకాశముగా) నరనాథా! మీవిచారమునకుఁ గల కారణముఁగరుణాయత్త చిత్తులరై యీసభాస్థలి వెల్లడింతురా? ఆ మగువ మీకేమగు.

జయం—హా! నాదౌర్భాగ్యమా! నేనేమని వినిపింతు (ప్రకాశముగా) శతపత్రనేత్రి! యీ పవిత్రచరిత్రి నాకళత్రమే!

జగ—ఆపె మీవల్లభయా! ఇచ్చమై మీరామెను మగుడ గ్రహింతురా?

జయ—(అతిప్రమున లేచి) ఏమి? వెండి గ్రహింతురా యనియా? ఇంతకన్ననా? ఓ సౌందర్యరాశీ!

ఉ॥ చూపుము వేగ నామగుడ♦ నోయగ మీదుష్కృతంపుదృష్టికిన్
బాపుము నామనోవ్యథను♦ బాలశశాంకుని బోలు ఫాలముం
జూపి కృపానిధీ! కరుణఁ♦జూపుము నాయెడఁ బ్రాణదాతవీ
వే పెఱవారలాపులిఁక♦నెవ్వరు నాకిల నీవె నిచ్చలీ!

ఇంకను జాగేల? యీమాటేల? నీయంతరంగంబేల జాలి వహింపదు? నన్ను నీకరుణాకటాక్షవీక్షణంబులఁ బరమమిత్రుగానేల చూడకుంటివి? నాకాదివ్యసుందర విగ్రహమును గనఁబరపుము.

జగ—భూపవతంసమా! నీవు పడిన మరవస్థల నెఱుఁగ నడిగితిఁ గాక వేరుతలంపునఁ గాదు. నాతప్పుక్షమించి నన్ను మన్నింపఁ బ్రార్థింతు.

జయం—అయ్యయ్యో! జగన్మోహిని! జగన్మోహినీ!

శా॥ బాలా కౌఁగిటఁ దన్పి సత్వరము నాప్రాణంబు రక్షింతువో
ఆలాపంబున మారబాణముల సన్నంతంబు నొందింతువో
ఆలోకింపుము నిదెభారము క్షణంబై సంగిటా నిల్వనే
లోలాక్షి! యువరాజతేజముఖి! కోల్పోదే జగన్మోహినీ!
హా! (యని వివశుఁడగును.)

జగ—(తొందరమై) అయ్యయ్యో! యింకేమని యోర్తును! దుర్భరము! దుర్భరము! మంత్రీ! యేనొక్క నిముసమటు వోదు.
(అని లోనకరిగి స్వరూపమునందత్తరిలుచుఁ బరుగిడివచ్చి పతిపైఁబడి)

శా॥ హా! నామోహనరూప! హా!రమణ!హా!హా!నామనోనాయకా!
హా! నాభాగ్యమ! హా! గుణాకరప్రియా! హా! మానసంరక్షకా!
హా! నానిక్కపుదైవమా! వసుధనాహం! ప్రాలితో యేపైకై
యానాతిక్ గతినాత్మురాలిఁ గనలేమ్మాకంట నొక్కింతె హా!
(సభవారెల్లరు నివ్వెరపోదురు. ధనపాలుఁడు, రాజపుత్రులు "ఆహా! ముఖముఁగనియు మాటధ్వని వినియు గుర్తింపనేరమైతిమి" యందురు)

బల్లి—(తనలో) అమ్మ! అమ్మ! అదే యిదిరో! నాయన్న!

జయం—(లేచి జగన్మోహినిం జూచి) ఇది యేమది యేమినా—

జగ—తే॥ గ॥ జీవితేశ! బహిఃప్రాణమా! వగను మి
గులఁ బంతిపంచి కడగండ్లఁ గుందఁ జేసి
న కలుషమతి జగన్మోహిని కరుణాత్మ!
మ్రొక్కుచున్నది పదపద్మములకుఁ బ్రోవు॥

(చరణముల వ్రాలును.)

జయం—హా! సఖీమణీ! యెన్నాళ్ళకుఁ జూడఁ గల్గితిని.
(అని లేవనెత్తి కౌఁగిలించి ముద్దిడి యానందబాష్పములు విడుచుచు)

ఉ॥ మారపిశాచమావహిల•మంకుతనంబుననింట వైశ్యుఁడున్
క్రూరమృగోరగావళుల•కున్ సదనంబయి యొప్పు కానలో
జోరుఁడు రాజపుత్రిలును•శోకము హెచ్చెడువాక్కులాడఁగా
నారయఁబట్టి ఘోరకలు•పాత్ముఁడు మందుఁడు మందగామినీ!

ఉ॥ నిదరినిల్చి నాఁ విడి•నీదువిచారఘనాళిచేత సం
ఛాదితమై కనుంగొనెను•సజ్జనదృష్టుల కెక్కుడైన యా
హ్లాదమొసగు కాంతిగము•లన్నిడఁ బాసిన మోముసోము శా
తోదరి! చూచువాఁడనెటు•లో యికనెట్టులు పల్కరింతునో॥

జగ—ప్రాణేశ! యిట్లనఁ జెల్లునా! పెక్కుచిక్కుల నొందినను మగుడ మిమ్ముఁ జూడఁ గల్గు భాగ్యమబ్బెనంతయే చాలును పలువలుకులేల? మంత్రివరా! మా గుణవతీదేవి నిటురావ ర్తమానమంపుఁడు.

మంత్రి—సేవకా! ఇట జరిగినవిచిత్రమెల్ల నెఱిఁగించి మన రాకొమరితె నీ సభకుఁ దోడ్తెమ్ము. (సేవకుఁడు "చిత్తము" అని చనును.)

జగ—ప్రాణప్రియా! నామనవి నొక్కటి నంగీకరింపుము. పురుషాకారంబున నేసి యూరి యుద్యానవనంబు జొర నీపట్టణరా జేంద్రుని పుత్రిలలామ నన్ను "పన్ను బరిణయమామను" ని నిర్బంధించె. నేట్టులె నీమనోరథము నాఱునెలల కీడేర్తునని మాఱువల్కి రాజ్యపరిపాలనాధురీణనైతి. కావున నాసత్యము గాపాట నారమణిని మీరు చేరఁ దీయవలయు.

జయ—కోమలాంగీ! నీమాట జవదాఁటు వాని య్యా మెన్నెన్నో నాఁడే నమ్మునరె బెట్టలుఁదునో.

జగ—నాథా! యాతరుణి మనంబెఱుఁగకుండ వర్తింతుమా?

గుణ—(వింత పడుచుఁ బ్రవేశించి)

ఉ॥ మాసములారునిండె ననుఁ మన్నన నేలెడినంచు నెంచు పే
రాసనశింపఁ జేసి జనుఁ లక్కజమొంద వితాకు చెందఁగా
భాసురగాత్రియయ్యెసఁటఁ పల్కులు నమ్మఁగవచ్చునే యెటుల్
భాసురగాత్రియయ్యెడినిఁ బట్టిన మేలెను రాదమాళి హా!

(అని జయంతుని విలోకించి) అయ్యో! నూతనసుందరాకారుఁ డెవ్వఁడో యుండెనే (అని సిగ్గుచేఁ జాటున కేఁగుచున్నది.)

జగ—(గుణవతికడ కేఁగి) చెల్లెలా! నాన మాఁ నేనుమువుదాని నీవీనులఁ బోనిమ్ము. నాసంగతి సంతయు సేవకమూలమున నీవిది వరకె వినియుందువు. నీ నా మనస్తాపములఁ జల్లార్ప సమర్థుఁడగు నా ప్రియుఁడును బ్రాణసఖుఁడును నితఁడే. నాయందనుండ నాత్మఁ దలఁతువేని వీనిఁ బరిణయమాడుము మనమిరువుర మక్కసెల్లెండ్రవలె మెలఁగుచు వీనికుపచారము లొనర్చుచుందము.

గుణ—(తలవంచి బొటనవ్రేలు నేల వ్రాయును.)

జగ—సోదరీ! ప్రత్యుత్తరమిమ్ము నీకనుకూలమా కాదా?

గుణ—(మెల్లన) నేను నీకు స్వాధీనవై తి నీయిచ్చవచ్చిన ట్లొనర్పుము.

జగ—అట్లయిన నాసత్యవచోభంగము కాకుండ నీకోరిన కోరిక నెరవేర్చు నిటురమ్ము. (చేఁ బట్టికొనివచ్చి జయంతుని హస్తమున నామె హస్తమిడి) ప్రాణేశా! నన్నువోలె నాయనుఁగు సోదరియుఁ బాలింపఁబడుగాతమని నాప్రార్థన.

మంత్రి—వహ్వా పురుషోత్తమా! మీవలన నేఁడు మారాజ్య

రమయు రాజపుత్రీలలామయు సనాథలైరి. మాకెంత సంతసము!

జగ——మనోహరా! భవదీయపట్టమహిషికి ద్రోహచింతన మొనఁ గూర్పనెంచినముష్కరులు మీకు శిక్షాపాత్రులు.

జయం——దేవీ! కామపీడితులై నీయెడ హాని చేయనెంచినను గొండొకవిధమున నీపత్న్యాజీవుని బాధనుండి తప్పించిన యీచోరుం డును బరులెఱుఁగకుండఁ బురుషాకారమునఁ దూటువడ వస్త్రసహాయ భూతులైన యీ రాకొమరులును నీకు మేలె యొనర్చిరి. వీరలకు మ నోవేదనలొనఁగూర్చి గృధ్రకాకోలములు జ్ఞారని కీకారణ్యభూములఁ దిరుగాడించిన శాస్తియే చాలు. ఇఁక నీ వస్త్రకునేమి చేయవలయు నో నాకుఁ గోపమిఁ గష్టపమితిఁ బోకార్చిన నీకే విడవయ్యె.

ధం——హా! యీశ్వరా! "వినాశకాలే విపరీతబుద్ధిః" యనునట్లు

మ॥ ధనధాన్యంబులు సేవకావళియు సౌధంబుల్ నశించెంగదా
జనులన్ బంధువులన్ సతీసుతుల లజ్జన్ వీడఁ దయ్యెంగదా
ఘనులౌ సజ్జనులీసడింప సభలోఁ గాన్పింపనయ్యెంగదా
చెనటిన్మూర్ఖుఁడ నాదియొక్క బ్రదుకేఛీ! చచ్చుటే మేలగున్॥

కటకటా! ఇంతింతనరాని వంతలమునుంగఁ జేసి, కీర్తిసమయించి, జనా పవాదంబునకు గోఁబరచి, రౌరవాదినరకకూపంబులం బడఁద్రోసి క్షుద్రజన్మం బొడఁగూర్చు పరసతీసంగమంబునకన్న నెందైన నుఱికి ప్రాణంబులు వోనాడు టుచితము పరసుఖము.

జగ——ప్రియవల్లభా! ధనధాన్యాదులు గోల్పుచ్చి పరభాగ్యో పజీవిగాఁ జేసిన దండనయే వీనికిఁ జాలునని నాతలంపు. మఱియు వానిచెంత నున్నవారినెల్లరం బోవిడిచి వీని నొక్కని దండించుటెల? భగవత్పరముగ వీనిని విడిచి పెట్టుదము. మీయూహ యేమి?

జయం—ఊరకుంటిరేల! ఓ బ్రాహ్మణోత్తములారా!
మామకృపాంతరంగునకు మంగళమే వచియింపుఁడయ్య!

వెం— (తనలో) ఎట్లైటో యీవార్త వీరి చెవినిడవలె. (ప్రకాశముగా) ఓ జయంత మహారాజా ! ఓజగన్మోహినీ ! యేమి తెల్పుదుము.

యీ

భూమిని, నిన్నుఁ, బుత్రికను, భూజనుల్ మము—వీడె—

జగ— హా! పితా! (అని నేలఁగూలి మూర్ఛపోవును)

గుణ—అక్కా! శాంతిల్లుము శాంతిల్లుము.

(అని చేతులఁ బొదవును.)

జయం—(నిర్ఘాతపడి) శ్రీహరీ!మామగారు స్వర్గస్థులైరా! హా! శ్వశురా!

వెం—ధారుణీవరా! మామగారొక్కరేకారు మిము పుట్టిన దాది ప్రేమంబునఁ బెంచిన సుబుద్ధియునాతనితోడఁ జనె.

జయం—అయ్యో! మంత్రిసత్తముండునుఁజనెగా! హా ! గుణరత్నాకరులారా!

ఉ॥ కోపము చూపఁబోరు గుణకోవిదులార్యులు మెచ్చనెవ్వఁడ
బాపముచెంతఁబోరు గరువంబెవనుంచరు కార్యహాని, మా
పోషమి,మాయ,మర్మము, కయుక్తులెఱుంగరు మిమ్మువీడి మే
మేపగిదిఁ జరించి భరియింతుము దుఃఖదవానలంబు హా!

వెం—సారసలోచనా! యీగతి దూరడిల్లుఁడు.

జగ—(మూర్ఛ దేరి)

చ॥ వను విడవాడవెన్నఁడును నాయన నేఁడెటులేగియుంటివో

తనయ యటంచుఁ బిల్చెదవు♦తండ్రి! యిఁకెట్టులు బిల్వకుంటివో
యనయము సౌఖ్యపెట్టితివి♦యయ్య! యదెట్టులు దుఃఖపెట్టెదో
యనుఁగుకొమార్తెనిట్ల జన♦కా! దివిసౌఖ్యములందుచుం గటా!

సీ॥ అమ్మ! రమ్మంచు న♦న్నాదరమ్మునఁ జీఱి
పంచభక్ష్యములిడు♦వార లెవరు?
కూఁతురా! యంచు నన్♦గొమరారఁగా బిల్చి
కోరుకోర్కెలఁ దీర్చు♦వార లెవరు?
కన్నతల్లీ! యంచు♦నన్ను డగ్గరఁ జేర్చి
పరఁగ నీతులు చెప్పు♦వార లెవరు?
చిన్నిబిడ్డా! యంచు♦శిరము మూర్కొని పాట
పాడుమని యడుగు♦వార లెవరు?

తే॥ గీ॥ కష్టములు వేయి పడుచు నన్♦గనులఁ గాంచి
వానినెల్లను మఱచి నా♦ప్రాపు సుఖము
భాగ్యము సమస్తమీవె యన్♦వార లెవరు?
తండ్రి! నీవునన్ వీడిన♦ధరణి నింక॥

సీ॥ నను గటా! తొలిబిడ్డ♦చనిపోవ నించుక
యెంచక ప్రేమించి♦పెంచెనెవరు
సౌఖ్యంబు లొడఁగూర్చు♦సతి చావ నించుక
యెంచక ప్రేమించి♦పెంచెనెవరు
సవతితల్లి యదేమి♦సల్పునో నన్నని
మాఱుపెండ్లి యాడ♦మానెనెవరు
తల్లికొఱఁత రవంత♦యు నాకు లేకుండ
మించు ప్రేమంబునఁ♦బెంచెనెవరు

తే॥ గీ॥ చింతయావంత యా చెంతఁ జేరకుండఁ
గాంచి యత్తులితప్రేమ వర్ధిలించెనెవ్వ
రట్టి నాకూర్మితండ్రి గుణాకరుఁడు మ
రల కనులఁ జూడనెంచ్చైనఁ గలుగు వాఁడె॥

గుణ—అక్కా! జననీజనకులకై మన మిరువుర మొక్క నోము నోఁచితిమి. విచారించినఁ గార్యమేమి! సర్వము నీవె యుంచు నిఁకనీ సారసాక్షుచారుపాదార విందములకు సపర్యలొనర్చుచుందము.

సుబ్బా—ఔనమ్మా జగన్మోహినీ! వారిపురమునకరిగిన జనకునకై నీవహోరాత్రములడలి బడలిన రవంతయుఁ గార్యములేదు.

వెం—భూపతిలకా! మీవంతినంతయు నంతమొందించి మూఁడుమాసములనుండియు ననాథమైయున్న మీపాంచాలమును, మీమామగారిఁ బాఱఁద్రోలి యక్రమముగా నాక్రమించి తమ్ముఁ గష్టమ్ముల ముంపనోర్వక ఘనులెల్లగా జనవిభుని జముని నిలయనమున కనిపి మా రాజును మాకనుగ్రహముననిడరే యనుచు నడుగుచు వచ్చిన సింధుప్రజలఁ గరుణించి సింధుదేశమును, మిమ్మే పట్టమ్ముఁ గట్టుకొమ్మని ప్రార్థించెను నీ నేపాళప్రజలవాక్యానుసారముగ నీ నేపాళమ్మును బ్రజానురంజనముగ నేల మీకనకసింహాసనారూఢులౌటకు మిమ్ము వేగిరింపవలసివచ్చె. లెండు. "శుభస్యశీఘ్రమ్మ" ని వేగిరము కదలి రండు.

మంత్రి—మండలేశ్వరా! ఈమహనీయులతలంపట్లు పట్టాభిషిక్తులరు గండు. మాకనులపండువిండు. మీదుఃఖము మఱవుండు

సీ॥ చంద్రమతీహరిశ్చంద్రులు సిలుగులు
పొందరె [illegible]

భూపుత్రిరాముతో♦మునుగ రే వసటను
కైక పంపగ ఘోర♦కాననముల
నలదమయంతులు♦నలుగులు పడలేదె
కలివన్నగడల చేఁ♦గాననముల
ధర్మరాజాదులు♦ద్రౌపది ధార్తరా
ష్ట్రులు పంపఁబడలేదె♦శోక మడవి
తే॥ గీ॥ మఱియుఁ బగఁగొని చిత్రాంగి♦సురుచి పంప
సంగడలఁ బాలుపడరె సా♦రంగధరుఁడు
ధ్రువుఁడు కానల నీవెకా♦దు నరనాథ!
మున్ను నిను బోలియున్నవా♦రున్నవారు॥

తల్లీ జగన్మోహినీ! అఖిల కల్పవల్లీ! నీవును విచారింపఁ బనిలేదు.

సీ॥ చందనగంధిరో! ♦చందనమరుగఁ దీ
యక తావి నల్గడ♦లలము కొనునె
నారీశిరోరత్నమా! రత్నముల్ సానఁ
బట్టక యున్న పోఁ♦బ్రజ్వరిలునె
కనకగాత్రి! గభీర♦ఖనుల దిగకయె పూ
జితపుసువర్ణము♦జిక్కునొక్కొ
లావణ్యవతి! దుఃఖ♦లవణోదధిమునుంగ
కేకీర్తిముక్తలు♦జేకురునె య
తే॥ గీ॥ నుచుఁ దలంచియే ధాత నీ♦నుదుట వ్రాసె
సిలుగులను బసుమని నిను♦కలువకంటి!
యంతియే కాని యీ కాని♦వంతలిచుట
తుల్యవతనమునఁ గాదని♦దలఁతు మదిని॥

మఱియు నో యువతీరత్నములారా !

మ॥ మునుముల్లోకములందు ధర్మము మదిం బుణ్యమ్మున్నిల్పి పాలించి కీ
ర్తిని జేయుండయినట్టి విష్ణువును వర్ధిష్ణుఁ దగన్బ్రబలుసాం
పున రాజిల్లను వీనిఁ జేరి సతమా భూశ్రీమహాదేవి రీ
తిని నీ భూపతిపాదపద్మములు భక్తిన్ ముక్తికై కొల్వరే॥

మానవాధీశా! మానవతీమణులారా! ఇంక మీకుఁ గావలసిన దెద్ది.

జయం—విశారదా !

సీ॥ భూపాలవరులింక భూమిని వసటను
బడి చింతిలక యుందు వారుగాత!

గుణ— కలకాలముల్లరుఁ దలిదండ్రులను గల్గి
వంతలేకయె యుందు వారుగాత!

జగ— తెరవలుత్కర్ష పాతివ్రత్యమును గల్గి
భూరిసౌఖ్యములొందు వారుగాత !

జయం— క్ష్మాపాలురెల్ల రాష్ట్రములను గల్గి సాం
పారఁగాఁ బ్రజనేలు వారుగాత !

గుణ— తే॥ గీ॥ ఈతిబాధలకెడమయి యింపునింపు
పైరుపంటలతో ధర వరలు గాత!

జగ— సత్యశౌచాది సద్గుణ సమితితోడఁ
బ్రజలు వసుధఁ బ్రవర్ధిల్లు వారుగాత !

మంత్రి, బ్రాహ్మణులు—తథాస్తు. (అని దీవింతురు.)

శ్రీకృష్ణా ప్రెస్, రాజమండ్రి.